సూర్య
19వ వసంతంలోకి ...
visit us @ http://epaper.suryaa.com
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సోమవారం | 8 డిసెంబర్ 2025 | విజయవాడ
సంపుటి 19 | సంచిక 48
| పేజీలు 8+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...



APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో
నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్
www.suryaepaper.com
చూడండి.

అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - హేమంతరుతువు, మార్గశిర మాసం కృష్ణ పక్షం చవితి రా.9.20, పునర్వసు ఉ.9.25, వర్జ్యం సా.5.08 నుంచి 6.40 వరకు
రాహుకాలం ఉ.7.30 నుంచి 9.00 వరకు దుర్ముహూర్తం మ.12.10 నుంచి 12.54 వరకు తిరిగి మ.2.23 నుంచి 3.07 వరకు

### నేడు పార్లమెంట్‌లో వందేమాతరంపై

# సుదీర్ఘ చర్చ

- పార్లమెంట్‌లో 10 గంటలు కేటాయింపు
- చర్చ ప్రారంభించనున్న ప్రధాని నరేంద్ర మోడీ
- చర్చలో ప్రసంగానికి తెలంగాణ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డికి చాన్స్

పార్లమెంటు శీతాకాల సమావేశాల వేళ సోమవారం లోక్‌సభలో జాతీయ గేయం వందేమాతరంపై ప్రత్యేక చర్చ జరగనుంది. వందేమాతరం 150వ వార్షికోత్సవాలను పురస్కరించుకొని ఈ చర్చను మధ్యాహ్నం 12 గంటలకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రారంభించనున్నారు. ఈ అంశంపై సభను ఉద్దేశించి ఆయన సుదీర్ఘ ప్రసంగం చేయనున్నారు. ఈ ప్రత్యేక చర్చను ముగించే ప్రసంగాన్ని రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ చేస్తారు. వందేమాతరంపై లోక్‌సభలో చర్చ కోసం మొత్తం 10 గంటల సమయాన్ని కేటాయించారు. ఇందులో 3 గంటల సమయాన్ని అధికార ఎన్‌డీఏ కూటమికి కేటాయించడం గమనార్హం.



6 లో

### త్వరలోనే విశాఖలో ఆధునిక

# సైక్లింగ్ ట్రాక్‌లు

- విశాఖలో ఫుట్‌పాత్‌లు, పచ్చదనంపై ఓ సంస్థ ప్రశంసలు
- బెంగళూరుతో పోలుస్తూ వైజాగ్‌ను కొనియాడిన సంస్థ
- నగరంలో సైక్లింగ్ లేన్లు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి
- ట్వీట్‌కు సానుకూలంగా స్పందించిన సీఎం చంద్రబాబు



2 లో

## కృష్ణా జిల్లాలో స్క్రబ్ టైఫస్ వ్యాధి కలకలం

- ఒకరు మృతి - అప్రమత్తమైన ప్రభుత్వం
- ఏపీలో మొత్తం 791 మందికి స్క్రబ్ టైఫస్ వ్యాధి




2 లో

ఆంధ్రప్రదేశ్ కృష్ణా జిల్లాలో స్క్రబ్ టైఫస్ వ్యాధి తీవ్ర స్థాయిలో ప్రభావం చూపింది. ఉయ్యూరు మండలం ముదునూరు గ్రామంలో 42 ఏళ్ల బుట్టి శివశంకర్ రాజు స్క్రబ్ టైఫస్ లక్షణాలతో మృతి చెందారు. అతని శరీర నుంచి డిసెంబర్ 2న వైద్యులు సాంపిల్స్ సేకరించగా, డిసెంబర్ 4న ఆయన చనిపోయారు. శనివారం వచ్చిన రిపోర్ట్‌లో స్క్రబ్ టైఫస్ పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యింది. మృతుడికి ముందుగానే కిడ్నీ సమస్యలు ఉన్నాయని వైద్యులు తెలిపారు. ఈ ఘటన స్థానికంగా భయాన్ని కలిగించి, రాష్ట్రవ్యాప్తంగా అలర్ట్‌ను పెంచింది. జిల్లా వైద్య బృందం గ్రామంలో సర్వే నిర్వహించి, ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపట్టింది. బుట్టి శివశంకర్ రాజు సాధారణ కార్మికుడిగా, తన కుటుంబాన్ని పోషించడానికి పొలాల్లో పని చేసేవారు.

## ఎట్టకేలకు మోడీ సర్కార్ మేల్కొంది

- 10 నాటికి అంతా సెట్ అయ్యే ఛాన్స్!
- కేవలం రెండు సంస్థల గుత్తాధిపత్యంలో దేశీయ విమానయాన రంగం
- కాంగ్రెస్ నేత చిదంబరం విమర్శలు



6 లో

## గోవా బెల్లీ డ్యాన్స్‌లో చెలరేగిన మంటలు

- క్లబ్‌ను కూల్చివేయాలని గతంలోనే నోటీసులు ఇచ్చినా పట్టించుకోలేదు!
- గోవా క్లబ్ అగ్నిప్రమాదంలో సంచలన విషయాలు వెలుగులోకి
- ప్రమాద సమయంలో డ్యాన్స్ ఫ్లోర్ పై వంద మందికి పైగా జనం



6 లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

# బాదుడే బాదుడు

- ప్రైవేట్ ట్రావెల్స్ నిర్వాహకులకు మొదలైన సంక్రాంతి
- సొంత ఊరికి ప్రయాణించాలంటే ఓ నెల జీతం సరిపోదేమో
- 2-3 రెట్లు ధర పెంచేసి టికెట్ల విక్రయాలు



2 లో

'సంక్రాంతి' లాంటి పెద్ద పండుగలు వచ్చాయంటే చాలు ప్రైవేట్ ట్రావెల్స్, ప్రైవేట్ బస్సుల నిర్వాహకులకు మొదలవుతుంది అసలు పండుగ. పండక్కి సకుటుంబ సమేతంగా సొంత ఊర్లకు వెళ్లాలంటే ట్రైన్ల తర్వాత బస్సులే దిక్కు. ఉద్యోగాల నిమిత్తం, చదువుల నిమిత్తం, చిన్నో పెద్ద పని చేసుకుంటూ బతుకుతున్న కుటుంబాలు సంక్రాంతికి సొంత ఊరికి ప్రయాణించాలంటే ఓ నెల జీతం సరిపోదేమో. సాధారణ రోజుల కంటే పండగ సమయాల్లో 2-3 రెట్లు ధర పెంచేసి టికెట్లు విక్రయిస్తారు. ఆర్టీసీలో సరిపడా సర్వీసులు ఉండకపోవడంతో.. ప్రయాణికులు ప్రైవేట్ ట్రావెల్స్‌ను ఆశ్రయిస్తుంటారు. ఇదే అదునుగా రిజర్వేషన్లు, బుకింగ్‌ల పేరుతో ప్రైవేట్ ట్రావెల్స్ యాజమాన్యం నిలువ దోపిడీకి పాల్పడుతోంది.

### మా కుటుంబానికి ఎన్నారైలు

# కొండంత బలం

- ప్రతిపక్షంలో ఉన్నపుడు ప్రవాసాంధ్రులు అండగా నిలిచారు
- వారిని మాగుండెల్లో పెట్టుకుని చూసుకుంటాం!
- 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యం
- ఏపీ మంత్రి నారా లోకేశ్

ప్రతిపక్షంలో ఉన్నపుడు కూడా ప్రవాసాంధ్రులు తమకు అండగా నిలిచారని ఏపీ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. తమ కుటుంబానికి ప్రవాసాంధ్రులు కొండంత బలం అని, వారిని గుండెల్లో పెట్టుకుని చూసుకుంటామన్నారు. తెలుగువాళ్లు దశాబ్దాల క్రితమే అమెరికాకు వచ్చారని పేర్కొన్నారు. విదేశాల్లో ఉన్న తెలుగు వారికి ఏ కష్టం వచ్చినా ఏపీ ఎన్‌ఆర్టీ అండగా ఉంటుందని చెప్పారు. 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యం అని నారా లోకేష్ చెప్పుకొచ్చారు.



## అంతా ఇంతే!




మన పార్టీ కార్యకర్తలక్కూడా వర్తిస్తుందా సార్ !

### ఎలాన్ మస్క్‌కు

# ఎదురు దెబ్బ



6 లో

## రూ.12,570 కోట్లు ఫైన్

- డిజిటల్ సర్వీసెస్ యాక్ట్ (డీఎస్ఏ) కింద ఈయు జరిమానా
- టెస్లా అధినేత ఎలాన్ మస్క్‌కు అనూహ్య ఎదురుదెబ్బ

దిగ్గజ పారిశ్రామికవేత్త, టెస్లా అధినేత ఎలాన్ మస్కు భారీ షాక్ తగిలింది. ఆయనకు చెందిన సోషల్ మీడియా సంస్థ ఎక్స్కు యూరోపియన్ యూనియన్ (ఈయూ) భారీ జరిమానా విధించింది. ఈయూ ఆన్ లైన్ కంటెంట్ నియమాలను ఉల్లంఘించినందుకు ఎక్స్కు 120 మిలియన్ యూరోలు (భారత కరెన్సీలో సుమారు రూ.12,570 కోట్లు) ఫైన్ వేసింది.

### పవన్ కల్యాణ్‌కు

# అభినవ కృష్ణ దేవరాయ

- బిరుదు.. ప్రదానం చేసిన ఉడిపి పీఠాధిపతి
- ఏపీ డిప్యూటీ కు అరుదైన గౌరవం



2 లో

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కర్ణాటకలోని ఉడిపి పర్యాయ పుట్టిగే శ్రీకృష్ణ మఠం ఆధ్వర్యంలో నిర్వహించిన బృహత్ గీతోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. గీతోత్సవ్ ముగింపు కార్యక్రమంలో మఠాధిపతి శ్రీ సుగుణేంద్ర తీర్థ స్వామీజీ.. పవన్ కల్యాణ్‌కు 'అభినవ కృష్ణ దేవరాయ' బిరుదును ప్రదానం చేశారు. పవన్ కల్యాణ్ ప్రత్యేక విమానంలో మంగళూరు చేరుకుని రోడ్డు మార్గంలో ఉడుపి చేరుకున్నారు. గీతోత్సవ్ కార్యక్రమం ఒక నెల క్రితం ప్రారంభించారు. కొన్ని రోజుల క్రితం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆదివారం ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ గీతోత్సవ్ ముగింపు కార్యక్రమానికి అతిథిగా హాజరయ్యారు.

### యువత ఆరోగ్య సంరక్షణపై

# దృష్టి సారించాలి

- వ్యాయామం, నడక, మారథాన్ కార్యక్రమాలతో ఆరోగ్యానికి మేలు
- ప్రజారోగ్యం కోసం కూటమి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోంది
- ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్



2 లో

యువత ఆరోగ్య పరిరక్షణపై దృష్టి సారించాలని పశ్చిమ గోదావరి జిల్లా ఇంచార్జ్ మంత్రి, రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పిలుపునిచ్చారు. ప్రతీ రోజు వ్యాయామం, నడవడం వంటి వాటి కారణంగా ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుందని అన్నారు.




# మా కుటుంబానికి ఎన్నారైలు కొండంత బలం

● ప్రతిపక్షంలో ఉన్నపుడు ప్రవాసాంధ్రులు అండగా నిలిచారు ● వారిని మాగుండెల్లో పెట్టుకుని చూసుకుంటాం! ● 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యం ● ఏపీ మంత్రి నారా లోకేశ్



అమరావతి : ప్రతిపక్షంలో ఉన్నపుడు కూడా ప్రవాసాంధ్రులు తమకు అండగా నిలిచారని ఏపీ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. తమ కుటుంబానికి ప్రవాసాంధ్రులు కొండంత బలం అని, వారిని గుండెల్లో పెట్టుకుని చూసుకుంటామన్నారు. తెలుగువాళ్లు దశాబ్దాల క్రితమే అమెరికాకు వచ్చారని పేరొన్నారు. విదేశాల్లో ఉన్న తెలుగు వారికి ఏ కష్టం వచ్చినా ఏపీ ఎన్ఆర్టీ అండగా ఉంటుందని చెప్పారు. 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యం అని నారా లోకేష్ చెప్పుకొచ్చారు. డాలస్‌లో నిర్వహించిన తెలుగు డయాస్పోరా సమావేశంలో నారా లోకేష్ పాల్గొన్నారు. 'ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అండగా నిలిచిన ప్రవాసాంధ్రులను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటాం. మా కుటుంబానికి మీరు కొండంత బలం ఇచ్చారు. స్పీడ్‌కు ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ అంబాసిడర్‌గా మారింది. 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యం. వారు వై నాట్ 175 అంటే.. ప్రజలే వై నాట్ 11 అని అన్నారు. ప్రవాసాంధ్రుల మద్దతుతో కూటమి సూపర్ హిట్ అయ్యింది, వైసీపీ 11కి ఆలౌట్ అయింది. అమెరికాలో తెలుగు వాళ్లు సత్తా చాటారు. కష్ట కాలంలో మీరంతా మా కుటుంబానికి అండగా నిలిచారు. విదేశాల్లో ఉన్న తెలుగువారికి ఏ కష్టం వచ్చినా ఏపీ ఎన్ఆర్టీ అండగా ఉంటుంది' అని మంత్రి నారా లోకేష్ అన్నారు. 'విడాకులు, క్రాస్ ఫైర్‌లు, మిస్ ఫైర్‌లు లేకుండా మరో 15 ఏళ్లు ఎన్డీయే కూటమి రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళ్తుంది. చట్టాన్ని ఉల్లంఘించిన వారిని వదిలిపెట్టం. మేం కక్షసాధింపులకు పాల్పడటం లేదు. సీఎం చంద్రబాబుని 53 రోజులు పాటు జైలులో ఉంచినప్పుడు ప్రవాసాంధ్రులు మాకు అండగా నిలిచారు. 2019-2024 మధ్య ఎంతటి విధ్వంస పాలన జరిగిందో అందరికీ తెలుసు. అందుకే సిద్ధం అంటూ వచ్చిన పార్టీని ప్రజలు భూస్థాపితం చేశారు. రాబోయే రోజుల్లో రికార్డులు తిరగరాస్తాం. దేశంలో పలు రాష్ట్రాల్లో డబుల్ ఇంజన్ సర్కార్‌లు ఉంటే.. ఏపీలోనే డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్ ఉంది' అని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.

# ఉడుపి శ్రీకృష్ణుని సేవలో పవన్ కళ్యాణ్

● ఆలయంలో ప్రత్యేక పూజలు ● శ్రీ సుగుణేంద్ర తీర్థ స్వామీజీ ఆశీర్వచనం



అమరావతి: ఉడుపి క్షేత్రంలో శ్రీ కృష్ణుడిని దర్శించుకున్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిపవన్ కళ్యాణ్ పర్యాయ పుట్టిగే శ్రీకృష్ణ మఠం మఠాధిపతి పరమ పూజ్య శ్రీ సుగుణేంద్ర తీర్థ స్వామీజీ ఆశీర్వచనం తీసుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పవన్ కళ్యాణ్‌ని పత్యరేకపూర్ణ కుంభ స్వాగతం పలికారు. కర్ణాటక రాష్ట్రం మంగళూరులోని ఉడుపి శ్రీకృష్ణ దేవాలయం అత్యంత ప్రసిద్ధ పుణ్యక్షేత్రాల్లో ఒకటి. దేశంలోని నలుమూలల నుండి యాత్రికులు ఇక్కడికి వచ్చి శ్రీ కృష్ణుడిని దర్శించుకుంటారు. ఈ ఆలయంలో రత్నాలతో అలంకరించబడిన శ్రీకృష్ణుడి మనోహరమైన విగ్రహం ఉంది. ఉడిపిలోని శ్రీకృష్ణ దేవాలయంలో నిరంతరం కృష్ణ నామస్మరణంతో మారుమోగుతుంది. ఎక్కడ చూసినా హరేకృష్ణ హరేకృష్ణ నామస్మరణ వినిపిస్తుంది. ఉడిపి దేవాలయంలో ఓ ప్రత్యేక ఉంది. ఇక్కడి బాలకృష్ణుడి విగ్రహం సింహద్వారం వైపు తిరిగి ఉండదు. కిటికీలో నుంచి మాత్రమే స్వామివారిని దర్శనం చేసుకోవాలి. అలా ఎందుకంటే.. కనకదాసు అనే భక్తుడు హరినామ స్మరణ, కృష్ణ నామస్మరణం చేస్తుండేవారు. ఉడిపిలో మడికి చాలా ప్రాముఖ్యత ఇస్తారు. అయితే, కనకదాసుకు ఆలయంలోకి ప్రవేశం ఉండేది కాదు. దీంతో అతను కొద్దిరోజులపాటు వెనుక భాగంలో కిటికీ పక్కన కూర్చొని బాధపడుతూ, ఏడుస్తూ కీర్తనలు పాడుతూ ఉండేవాడు. ఒకరోజు రాత్రి ఉరుములు, మెరుపులతో భీకర వర్షం కురిసింది. ఆ సమయంలో ఆ విగ్రహం సింహ ద్వారం నుంచి కిటికీ వైపు తిరిగింది. ఎదురున ఉండే గోడకూడ పగిలిపోయి ఉంది. దీంతో ఇక్కడ ఆలయంకు వెళ్లిన భక్తులు బాలకృష్ణుడిని కిటికీలో నుంచి చూసి దర్శించుకోవాలి.. నేరుగా సింహద్వారం నుంచి చూసే, దర్శనం చేసుకునే వీలుండదు. ఉడిపిలోని శ్రీకృష్ణ ఆలయంలో కృష్ణుడు వజ్రవైడూర్యాలతో నిండుగా అలంకరణతో ఉంటారు. అక్కడ పూజారులు ఉండరు.. మగవ పీఠాదిపతులు పూజలు చేస్తారు. నిత్యం ఉదయం 4గంటల నుంచి రాత్రి 12గంటలకు స్వామికి నివేదన చేస్తారు. అక్కడ గోశాల ఉంటుంది. యాగశాల ఉంటుంది. నిత్యం అన్నదానం జరుగుతుంది.

# కృష్ణా జిల్లాలో స్క్రబ్ టైఫస్ వ్యాధి కలకలం

● ఒకరు మృతి - అప్రమత్తమైన ప్రభుత్వం ● ఏపీలో మొత్తం 791 మందికి స్క్రబ్ టైఫస్ వ్యాధి




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ కృష్ణా జిల్లాలో స్క్రబ్ టైఫస్ వ్యాధి తీవ్ర స్థాయిలో ప్రభావం చూపింది. ఉయ్యూరు మండలం ముదునూరు గ్రామంలో 42 ఏళ్ల బుట్టి శివశంకర్ రాజు స్క్రబ్ టైఫస్ లక్షణాలతో మృతి చెందారు. అతని శరీర నుంచి డిసెంబర్ 2న వైద్యులు సాంపిల్స్ సేకరించగా, డిసెంబర్ 4న ఆయన చనిపోయారు. శనివారం వచ్చిన రిపోర్ట్‌లో స్క్రబ్ టైఫస్ పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యింది. మృతుడికి ముందుగానే కిడ్నీ సమస్యలు ఉన్నాయని వైద్యులు తెలిపారు. ఈ ఘటన స్థానికంగా భయాన్ని కలిగించి, రాష్ట్రవ్యాప్తంగా అలర్ట్‌ను పెంచింది. జిల్లా వైద్య బృందం గ్రామంలో సర్వే నిర్వహించి, ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపట్టింది. బుట్టి శివశంకర్ రాజు సాధారణ కార్మికుడిగా, తన కుటుంబాన్ని పోషించడానికి పొలాల్లో పని చేసేవారు. కొన్ని రోజులుగా వారానికి ఒకసారి తీవ్ర జ్వరం, వాంతులు, విరేచనాలతో బాధపడటం మొదలైంది. మచిలీపట్నంలోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందినప్పటికీ, కిడ్నీ సమస్యలు మరింత జటిలతను కలిగించాయి. వైద్యులు పేర్కొన్నట్లుగా, స్క్రబ్ టైఫస్ కారణంగా శరీరంలోని రక్తనాళాలు దెబ్బతినడం, అవయవాలపై ప్రభావం పడటం మరణానికి కారణమయ్యింది. ఈ ఘటన గ్రామస్తుల్లో భయాన్ని కలిగించింది. స్క్రబ్ టైఫస్ అనేది ఒక బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్, ఇది చిగ్గర్ (మైట్ లార్వా) కాటు ద్వారా వ్యాప్తి చెందుతుంది. ఆసియా-పసిఫిక్ ప్రాంతాల్లో ఇది ఎక్కువగా కనిపిస్తుంది. లక్షణాలుగా ఎక్కువ జ్వరం, చలి రుద్ది, తీవ్రమైన తలనొప్పి, మసిలిపతింపు, శరీరంలో చర్మంపై మచ్చలు, అవయవాలపై ప్రభావం ఉంటాయి. ప్రభుత్వ ఆరోగ్య శాఖ ఈ పరిస్థితిని కంట్రోల్ చేసేందుకు ప్రజలలో అవగాహన పెంపొందించడం, క్షేమ కార్యక్రమాలు చేపట్టడం మొదలుపెట్టింది. అయితే రాష్ట్రవ్యాప్తంగా 791 మందికి స్క్రబ్ టైఫస్ వ్యాధి గుర్తించబడింది, మరణాలు తక్కువే అయినప్పటికీ ప్రతి ఘటనను భయంకరంగా భావిస్తున్నారు.

# బాదుడే బాదుడు

● ప్రైవేట్ ట్రావెల్స్ నిర్వాహకులకు మొదలైన సంక్రాంతి ● సొంత ఊరికి ప్రయాణించాలంటే ఓ నెల జీతం సరిపోదేమో ● 2-3 రెట్లు ధర పెంచేసి టికెట్ల విక్రయాలు



అమరావతి: 'సంక్రాంతి' లాంటి పెద్ద పండుగలు వచ్చాయంటే చాలు ప్రైవేట్ ట్రావెల్స్, ప్రైవేట్ బస్సుల నిర్వాహకులకు మొదలవుతుంది అసలు పండుగ. పండక్కి సకుటుంబ సమేతంగా సొంత ఊర్లకు వెళ్లాలంటే ట్రైన్ల తర్వాత బస్సులే దిక్కు. ఉద్యోగాల నిమిత్తం, చదువుల నిమిత్తం, చిన్నో పెద్ద పని చేసుకుంటూ బతుకుతున్న కుటుంబాలు సంక్రాంతికి సొంత ఊరికి ప్రయాణించాలంటే ఓ నెల జీతం సరిపోదేమో. సాధారణ రోజుల కంటే పండగ సమయాల్లో 2-3 రెట్లు ధర పెంచేసి టికెట్లు విక్రయిస్తారు. ఆర్టీసీలో సరిపడా సర్వీసులు ఉండకపోవడంతో.. ప్రయాణికులు ప్రైవేట్ ట్రావెల్స్‌ను ఆశ్రయిస్తుంటారు. ఇదే అదునుగా రిజర్వేషన్లు, బుకింగ్‌ల పేరుతో ప్రైవేట్ ట్రావెల్స్ యాజమాన్యం నిలువ దోపిడీకి పాల్పడుతోంది. విశాఖ-హైదరాబాద్, హైదరాబాద్-విశాఖకు వెళ్లాలంటే సాధారణ రోజుల్లో టికెట్ కొనుక్కోవాల్సి ఉంటుంది. అదే పండగ సమయంలో ఆరు వేల నుంచి 8 వేల రూపాయల వరకు వసూలు చేస్తున్నారు. వీటన్నిటికీ భయపడి నెల రోజుల ముందస్తుగా రిజర్వేషన్లు చేసుకుంటున్నారు ప్రయాణికులు. అయినా కూడా ప్రయాణికులపై బాదుడు భారం తప్పడం లేదు. సంక్రాంతి పండగకి ఇంకా నెల రోజులే ఉంది. సెలవులకు సొంత ఊళ్లకు వెళ్ళడానికి ఇప్పటికే ప్లాన్ వేసుకుంటున్నారు ప్రజలు. అయితే ఫ్యామిలీలతో పండక్కి ఊరెళ్ళి తిరిగి రావడం ఆషామాషీ కాదు. సంక్రాంతి పండగ ఏమో కానీ జర్నీ విషయానికొస్తేనే గుండె గుబేలు మనేలా ఉందని ప్రయాణికులు వాపోతున్నారు. రానుపోను ప్రయాణాలు పెద్ద సమస్యగా మారింది. విశాఖ నుంచి సుదూర ప్రాంతాలకు వెళ్లే వాళ్ళు.. ఇతర ప్రాంతాల నుంచి ఉత్తరాంధ్ర వైపు వచ్చే వాళ్ళు రెండు నెలలు ముందుగానే రిజర్వేషన్లు చేసుకుంటున్నారు. ఫస్ట్ ప్రియారిటి ట్రైన్ జర్నీకి ఇచ్చినప్పటికీ రిజర్వేషన్లు టికెట్స్ కొందరికి మాత్రమే దక్కుతున్నాయి. విశాఖ నుంచి విజయవాడ మీదుగా హైదరాబాద్ వెళ్లేందుకు ప్రస్తుతానికి 30 వరకు ట్రైన్లు నడుస్తున్నాయి. రెగ్యులర్ ట్రైన్స్ తో పాటు వీక్లీ ట్రైన్స్ కూడా దాదాపుగా రిజర్వేషన్లు ఫుల్ అయిపోయాయి. ప్రయాణికుల రద్దీ దృష్ట్యా సరిపడా ప్రత్యేక రైళ్లు నడిపితే తప్ప.. సాఫీగా ప్రయాణం చేసేటట్టు కనిపించడం లేదు.

# యువత ఆరోగ్య సంరక్షణపై దృష్టి సారించాలి

● వ్యాయామం, నడక, మారథాన్ కార్యక్రమాలతో ఆరోగ్యానికి మేలు ● ప్రజారోగ్యం కోసం కూటమి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోంది ● ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్



తణుకు: యువత ఆరోగ్య పరిరక్షణపై దృష్టి సారించాలని పశ్చిమ గోదావరి జిల్లా ఇంచార్జ్ మంత్రి, రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పిలుపునిచ్చారు. ప్రతీ రోజు వ్యాయామం, నడవడం వంటి వాటి కారణంగా ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం కోసం అనేక కార్యక్రమాలు చేపడుతోందని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. ఆదివారం నాడు తణుకు పట్టణంలోని చిట్టూరి ఇంద్రయ్య ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద 'తణుకు రన్నర్స్ సొసైటీ' భాగస్వామ్యంతో, స్థానిక శాసనసభ్యులు ఆధ్వర్యంలో నిర్వహించిన 'తణుకు రోడ్డు రన్' 10 కె, 5 కె, 3కె కార్యక్రమానికి మంత్రి గొట్టిపాటి రవికుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ.. దేశ ప్రధాని నరేంద్ర మోదీ సంకల్పించిన ఫిట్ ఇండియా కార్యక్రమంలో భాగంగా తణుకు రన్నర్స్ సొసైటీ భాగస్వామ్యంతో నేడు తణుకులో ఇంత పెద్ద ఎత్తున 'తణుకు రోడ్డు రన్' కార్యక్రమాన్ని నిర్వహించడం చాలా ఆనందంగా ఉందన్నారు. యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా వైజాగ్ లో దేశంలో ఎక్కడా జరగని విధంగా ఐదు లక్షల మందితో యోగా కార్యక్రమాన్ని నిర్వహించిన కూటమి ప్రభుత్వం గిన్నిస్ రికార్డు నెలకొల్పిన విషయాన్ని గుర్తు చేశారు. మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంకల్పించిన ఆరోగ్యాంధ్రప్రదేశ్ లక్ష్య సాధనకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. ప్రతి ఇల్లు, గ్రామం, పట్టణం పరిశుభ్రంగా ఉండాలన్నదే ముఖ్యమంత్రి ఆశయం తెలిపారు. రోజులో ప్రతి ఒక్కరూ కొంత సమయాన్ని శారీరక దృఢత్వం, ఆరోగ్యం కోసం కేటాయించాలని పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ... తణుకు రోడ్డు రన్ కార్యక్రమంలో యువత పెద్ద ఎత్తున పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యం పై దృష్టి పెట్టాలన్నారు. యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా జిల్లాలో ఒక నెలరోజుల పాటు గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ప్రతిరోజు యోగా కార్యక్రమాలు నిర్వహించుకోవడం జరిగిందన్నారు. ఫిట్ ఇండియా కార్యక్రమంలో భాగంగా నేడు తణుకు రోడ్ రన్ స్ఫూర్తితో ప్రతిరోజు యువత ఫిట్నెస్ కోసం కొంత సమయాన్ని కేటాయించాలన్నారు. తణుకు శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ మాట్లాడుతూ... తణుకు రన్నర్స్ సొసైటీ ఆధ్వర్యంలో 3కె, 5కె, 10కె విభాగాల్లో ఈ రోడ్ రన్ నిర్వహించుకోవడం జరిగిందన్నారు. తణుకు పట్టణం క్లీనర్, గ్రీనర్, హెల్దీయర్ గా ఉండటంతోపాటు ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం రెండవసారి నిర్వహించుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో 2,500 మంది యువత ఉత్సాహంగా పాల్గొన్నారన్నారు. ఆరోగ్య ఆంధ్ర ప్రదేశ్ సాధనకు ఇటువంటి కార్యక్రమాలు దోహద పడతాయన్నారు. తణుకు రోడ్డు రన్ కార్యక్రమంలో 3కె రన్ విభాగం రన్నింగ్ లో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మీ, తణుకు శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు, ఆర్డిఓ ఖతీబ్ కౌసర్ భానో పాల్గొన్నారు. తణుకు రోడ్డు రన్ కార్యక్రమంలో వివిధ పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజలు, రోడ్ రన్ నిర్వాహకులు విశ్వతేజ, సాయిదీప్తి, కృష్ణ కిరణ్, వినయ్ పవన్ తదితరులు పాల్గొన్నారు.

# త్వరలోనే విశాఖలో ఆధునిక సైక్లింగ్ ట్రాక్‌లు

● విశాఖలో ఫుట్‌పాత్‌లు, పచ్చదనంపై ఓ సంస్థ ప్రశంసలు ● బెంగళూరుతో పోలుస్తూ వైజాగ్‌ను కొనియాడిన సంస్థ ● నగరంలో సైక్లింగ్ లేన్లు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి ● ట్వీట్‌కు సానుకూలంగా స్పందించిన సీఎం చంద్రబాబు



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు విశాఖపట్నం నగర అభివృద్ధిపై కీలక ప్రకటన చేశారు. నగరంలో త్వరలోనే ఆధునిక సైక్లింగ్ ట్రాక్‌లను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. 'సివిక్ అపోజిషన్ ఆఫ్ ఇండియా' అనే సంస్థ ఎక్స్ వేదికగా చేసిన ఓ పోస్టుకు బదులిస్తూ సీఎం ఈ హామీ ఇచ్చారు. విశాఖ నగరంలో పాదచారులకు అనువుగా ఉన్న ఫుట్‌పాత్‌లు, ఆహ్లాదాన్ని పంచే పచ్చదనాన్ని ఆ సంస్థ ప్రశంసించింది. ఈ విషయంలో బెంగళూరు కంటే విశాఖ ఎంతో మెరుగ్గా ఉందని పేర్కొంది. సరైన వసతులు కల్పిస్తే దేశంలో తదుపరి ఐటీ హబ్‌గా ఎదిగే సత్తా విశాఖకు ఉందని అభిప్రాయపడింది. ఇదే స్ఫూర్తితో నగరంలో సైక్లింగ్ లేన్లను కూడా ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్‌లను ట్యాగ్ చేస్తూ కోరింది. ఈ ట్వీట్‌పై సీఎం చంద్రబాబు సానుకూలంగా స్పందించారు. "విశాఖలో నడకకు అనువైన ఫుట్‌పాత్‌లు, పెరిగిన పచ్చదనం నగరవాసులకు, పర్యాటకులకు మంచి అనుభూతిని పంచుతున్నందుకు సంతోషంగా ఉంది. నగరాన్ని మరింత సుందరంగా తీర్చిదిద్దేందుకు, ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు కట్టుబడి ఉన్నాం. ఈ దిశగా త్వరలోనే సైక్లింగ్ ట్రాక్‌లను కూడా ప్రారంభిస్తాం" అని ఆయన తన సమాధానంలో పేర్కొన్నారు.

# రాష్ట్రంలో భూదందాలు

● గతంలో కేటీఆర్ చేసినట్లుగా.. ఇప్పుడు నేరుగా మంత్రులు ● మంత్రివర్గ సమావేశాల్లో పంపకాలపై చర్చ జరుగుతోంది ● ఇచ్చిన హామీల్లో ఏం అమలు చేశారని విజయోత్సవాలు చేస్తున్నారు? ● కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి ఆదివారం నల్గొండ జిల్లా కార్యలయంలో నిర్వహించిన ప్రెస్ కాన్ఫరెన్స్ లో మాట్లాడారు. "తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై రెండేండ్లు పూర్తవుతున్న సందర్భంగా విజయోత్సవాల పేరిట సీఎం రేవంత్ రెడ్డి అనేక ప్రాంతాల్లో పర్యటిస్తున్నారు. ప్రభుత్వం తరపున కూడా అనేక కార్యక్రమాలు చేయడానికి ప్లాన్ చేస్తున్నారు. నిర్దిష్టంగా గత రెండేండ్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం సాధించిన విజయం ఏదీ లేదు. మార్పు తీసుకొస్తామని, ప్రజాపాలన తీసుకొస్తామని అనేక రకాల హామీలు ఇచ్చారు. కానీ ఈరోజు ఏదీ కూడా మన కండ్ల ముందు కనిపించడం లేదు. బీఆర్ఎస్ పార్టీ పదేండ్లు ఎలా పాలన చేసిందో.. ఒక శాతం అటు ఇటు కాంగ్రెస్ సర్కారు కూడా అదే పాలన చేస్తోంది. అదే రకమైన అవినీతి, అదే రకమైన అక్రమాలు ఉన్నాయి. గత ప్రభుత్వంలో కేసీఆర్ తనకు తాను మేధావిగా చెప్పుకునేవారు. ఇప్పుడు నేనేం తక్కువ అన్నట్లు రేవంత్ రెడ్డి కూడా గొప్ప మేధావి అని చెప్పుకుంటున్నారు. నేను రేవంత్ రెడ్డికి ఒక్కటే సవాల్ చేస్తున్నాను. మీరు ఎన్నికల ముందు ప్రతి ఊరికి వెళ్లి దేవుళ్లపై ఒట్లు వేస్తూ.. అధికారంలోకి వస్తే.. వారిని అరెస్ట్ చేస్తం, వాళ్ల అవినీతి కక్కిస్తం అని హామీ ఇచ్చారు కదా? మరి రెండేండ్లలో ఏం చేశారని నేను ప్రశ్నిస్తున్న. ఏమన్నంటే.. ఉచిత బస్సు, సన్నబియ్యం పేరు చెప్తున్నారు. సన్నబియ్యంలో కేంద్ర ప్రభుత్వమే రూ.43 ఇస్తుంటే, రాష్ట్ర ప్రభుత్వం రూ.15 మాత్రమే సర్దుతున్నది. ఇందిరమ్మ ఇండ్లకు కేంద్ర ప్రభుత్వం లక్షా యాభైవేలు ఇస్తున్నది. కౌలు రైతులకు, రైతు కూలీలకు ఇస్తానన్న సాయం ఇవ్వలేదు. మహిళలకు ఇస్తానన్న రూ.2500 మరిచిపోయారు. పేదింటి ఆడబిడ్డ పెండ్లికి ఇస్తానన్న తులం బంగారం ఇవ్వడం లేదు. ఏ ఒక్క ఆడబిడ్డకు స్కూటీ రాలేదు. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 2లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామన్నారు. చేయలేదు. నిరుద్యోగులకు 4 వేల భృతి ఇస్తామన్నారు. ఇప్పటి వరకు ఒక్కరికి కూడా ఇవ్వలేదు. ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు రూ.12 లక్షల ఆర్థిక సాయం అన్నారు. బీసీలకు లక్ష కోట్లు ఖర్చు చేస్తామని కామారెడ్డి డిక్లరేషన్ లో చెప్పారు. విద్యార్థులకు 5 లక్షల విద్యా భరోసా కార్డు ఇస్తామన్నారు. ఇవ్వలేదు. ఇలా కాంగ్రెస్ ఇచ్చిన హామీలో ఏ ఒక్కటి అమలు కావడం లేదు. పంట బోనస్ ఇస్తామని మోసం చేశారు. ఇచ్చిన హామీలు ఎప్పుడు అమలు చేస్తారని ఈ రెండేండ్ల పాలన పూర్తవుతున్న సందర్భంగా నేను కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాను. రెండు మాత్రం అమలు చేస్తున్నారు. అందులో ఒకటి భూదందాలు. సింగరేణి భూముల నుంచి మొదలు హైటెక్ సిటీ భూముల వరకు విపరీతమైన అక్రమ భూదందా నడుస్తున్నది. గతంలో కేటీఆర్ ఎలాగైతే కేంద్రీకృతమైన వసూళ్లకు పాల్పడ్డాడో.. ల్యాండ్ బిజినెస్ గానీ, రియలెస్టేట్ లో గానీ.. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలోని పెద్దలు అలాగే దందాలు చేస్తున్నారు. దందాల కోసం మంత్రులు పోటీలు పడి ఏం కావాలో చెప్పాలంటూ ఒక్కరి దగ్గరికి ముగ్గురు ముగ్గురు పోతున్నారు. ఇండ్ల పర్మిషన్ కోసం నోవోసీ ఇవ్వడం కోసం ఇబ్బందులు ఉన్నయి. హైదరాబాద్ లో రియలెస్టేట్ కుప్పకూలిపోయింది. కృత్రిమ వేలంలు పెట్టి రియలెస్టేట్ వ్యాపారం పెరిగిందని చూపించే ప్రయత్నం చేస్తున్నారు. పెద్ద ఎత్తున బీఆర్ఎస్ పార్టీ భూములు అమ్మింది.. ఇప్పుడు కాంగ్రెస్ అదే పనిచేస్తోంది. భూములు, బీరు, బ్రాంది అమ్మకుండా ఈ ప్రభుత్వం ఒక్క రోజు కూడా పని చేసే పరిస్థితి లేదు. మద్యం ద్వారా లక్ష కోట్లు రాబట్టాలని టార్గెట్ పెట్టుకున్నరట.. ఎవరి సంక్షేమం కోసం మద్యం విక్రయాలను పెంచి పోషిస్తున్నరో చెప్పాలి. ఎవరి కొంపలు కూలుస్తారో కాంగ్రెస్ నాయకులు చెప్పాలి. బెల్ట్ షాపులు రద్దు చేస్తామని మేనిఫెస్టోలో పెట్టారు. రాష్ట్రంలో ఒక్కటంటే ఒక్క బెల్టు షాపు కూడా రద్దు చేయలేదు. ఇండిగో విమానాలు రద్దు విషయంపై కేంద్రం ఇప్పటికే స్పందించింది. ఆ కంపెనీ తీరుపై దర్యాప్తు చేసి కఠిన చర్యలు తీసుకుంటాం. బీసీ రిజర్వేషన్లకు సంబంధించి బీజేపీ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీలో పెట్టిన బిల్లుకు మద్దతు తెలిపింది. దీనిపై దేశవ్యాప్తంగా రాజకీయ పార్టీల మధ్య ఏకాభిప్రాయం కుదరాల్సిన అవసరం ఉన్నది. పత్తి కొనుగోళ్ల విషయంలో ఎలాంటి పరిమితి లేదు. వ్యవసాయ అధికారి సర్టిఫై చేస్తే.. రైతుకు ఎంత పండినా సీసీఐ కొనుగోలు చేస్తుంది. తేమ శాతం ఇబ్బందులు కూడా ఎక్కడా లేవు.

# పవన్ కల్యాణ్‌కు అభినవ కృష్ణ దేవరాయ

● బిరుదు.. ప్రదానం చేసిన ఉడిపి పీఠాధిపతి ● ఏపీ డిప్యూటీ కు అరుదైన గౌరవం

ఉడుపిః ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కర్ణాటకలోని ఉడిపి పర్యాయ పుట్టిగే శ్రీకృష్ణ మఠం ఆధ్వర్యంలో నిర్వహించిన బృహత్ గీతోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. గీతోత్సవ్ ముగింపు కార్యక్రమంలో మఠాధిపతి శ్రీ సుగుణేంద్ర తీర్థ స్వామీజీ.. పవన్ కల్యాణ్‌కు 'అభినవ కృష్ణ దేవరాయ' బిరుదును ప్రదానం చేశారు. పవన్ కల్యాణ్ ప్రత్యేక విమానంలో మంగళూరు చేరుకుని రోడ్డు మార్గంలో ఉడుపి చేరుకున్నారు. గీతోత్సవ్ కార్యక్రమం ఒక నెల క్రితం ప్రారంభించారు. కొన్ని రోజుల క్రితం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆదివారం ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ గీతోత్సవ్ ముగింపు కార్యక్రమానికి అతిథిగా హాజరయ్యారు. భోజనం తర్వాత, ఆయన శ్రీ కృష్ణ మఠానికి వెళ్లి దర్శనం చేసుకుని, స్వామీజీని కలిసి మాట్లాడారు. తరువాత జరిగిన గీతోత్సవ్ ముగింపు కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడారు. ఈ కార్యక్రమానికి తాను డిప్యూటీ సీఎం గానో, ప్రజా సేవకుడిగానో రాలేదన్నారు. ధర్మాన్ని అన్వేషించే ఒక వినయపూర్వక సాధకుడిగా మాత్రమే వచ్చానన్నారు. సరైన పాలన, సేవ, బాధ్యతలతో కూడిన ప్రతి చర్య నిజమైన నాయకత్వానికి నిదర్శనమని పేర్కొన్నారు. ఏపీకి ఎన్నికలు ముందుగా తాను కూడా అర్జునుడిలాంటి సందిగ్ధతను ఎదుర్కొన్నానని చెప్పారు. వ్యక్తిగత ప్రయోజనాల కంటే రాష్ట్ర సమగ్ర శ్రేయస్సు ముఖ్యమన్నారు. ధర్మాన్ని అనుసరించే.. కేవలం 21 స్థానాలకే పరిమితమైనట్టుగా వెల్లడించారు. 'భగవద్గీత అనేది కేవలం ఒకసారి చదివి, ఎర్ర వస్త్రంలో చుట్టి పూజా గదిలో పెట్టే గ్రంథం కాదు. జీవితంలో ఎదురయ్యే.. ప్రతీ నిర్ణయంలో, ప్రతీ గందరగోళంలో, ప్రతీ అంతర్గత పోరాటంలో గీత మనతోనే నడుస్తుంది. మన కురుక్షేత్రాల్లో స్థిరమైన తోడుగా నిలుస్తుంది. ప్రస్తుతం యువతరం నిరంతరం సమాచార వెల్లువ, కెరీర్ ఒత్తిడి, గుర్తింపు సంక్షోభం, వైఫల్య భయాలు వంటి ఆధునిక కురుక్షేత్రాలు ఎదుర్కొంటోంది. వారికి అత్యంత అవసరమైన మానసిక బలం, భావోద్వేగ నిలకడను గీత అందిస్తుంది.' అని పవన్ చెప్పారు. మన కర్మభూమి ఎన్నో దండయాత్రలను తట్టుకుని నిలబడిందని పవన్ అన్నారు. ఇది ఆయుధాలు లేదా సంపదతో కాదని స్పష్టం చేశారు. కేవలం ధర్మాన్ని సజీవంగా ఉంచిన గ్రంథాలు, సంప్రదాయాలు, సాధువులు, పవిత్ర సంస్థల వల్లేనని పేర్కొన్నారు. ఐన్‌స్టీన్ నుంచి ఓపెన్ హైమర్ దాకా ఎంతోమంది ప్రపంచ మేధావుల ఆలోచనలు గీత శతాబ్దాలుగా ప్రభావితం చేస్తుందన్నారు. 'ఉడిపి వంటి పుణ్యక్షేత్రాల్లో ప్రపంచవ్యాప్తంగా ఉన్న భక్తులు సమావేశమైనప్పుడు వసుధైక కుటుంబ అనే ప్రాచీన భారతీయ దార్శనికతకు జీవం పోస్తారు. ఇదే నేడు ప్రపంచానికి భారత్ అందిస్తున్న సందేశం. జగద్గురు మధ్వాచార్యుల శాశ్వత వారసత్వం ద్వారా మన ఆధ్యాత్మిక సంపదను కాపాడిన వారిని స్మరించుకోవాలి.' అని పవన్ చెప్పుకొచ్చారు.

# ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యసాధనలో భాగస్వామ్యులు కావాలి

● శారీరక ధృడత్వం,మంచి ఆరోగ్యం కోసం ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

● జిల్లా ఇన్చారి, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్




ఏలూరు,ఉమ్మడి ప.గో.జిల్లా సూర్య బ్యూరో : తణుకు చిట్టూరి ఇంద్రయ్య ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద ఆదివారం తణుకు రన్నర్స్ సొసైటీ భాగస్వామ్యంతో స్థానిక శాసనసభ్యులు ఆధ్వర్యంలో నిర్వహించిన తణుకు రోడ్డు రన్ 10 కె, 5కె,3కె కార్యక్రమానికి ఇన్చార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పశ్చిమ గోదావరి జిల్లా తణుకులో 'తణుకు రోడ్డు రన్ ' కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి,జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మీ,శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ, ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు,ఆర్డిఓ ఖతీబ్ కౌసర్ భానో, మున్సిపల్ కమిషనర్ టి.రామ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ దేశప్రధాని నరేంద్రమోదీ సంకల్పించిన ఫిట్ ఇండియా కార్యక్రమంలో భాగంగా తణుకు రన్నర్స్ సొసైటీ భాగస్వామ్యంతో ఇంత పెద్ద పెద్ద ఎత్తున తణుకు రోడ్డు రన్ కార్యక్రమాన్ని నిర్వహించడం చాలా ఆనందంగా ఉందన్నారు. యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా వైజాగ్ లో దేశంలో ఎక్కడా జరగని విధంగా 5 లక్షల మందితో యోగా కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి సంకల్పించిన ఆరోగ్యాంధ్రప్రదేశ్ లక్షసాధనకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. ప్రతి ఇల్లు, గ్రామం, పట్టణం పరిశుభ్రంగా ఉండాలన్నదే ముఖ్యమంత్రి ఆశయం అన్నారు. ప్రతి ఒక్కరూ కొంత సమయాన్ని శారీరక ధృఢత్వం, ఆరోగ్యం కోసం కేటాయించాలన్నారు. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ తణుకు రోడ్డు రన్ కార్యక్రమంలో యువత పెద్ద ఎత్తున పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యం పై దృష్టి పెట్టాలన్నారు. యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా జిల్లాలో ఒక నెలరోజుల పాటు గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ప్రతిరోజు యోగా కార్యక్రమాలు నిర్వహించుకోవడం జరిగిందన్నారు. శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ మాట్లాడుతూ తణుకు రన్నెర్స్ సొసైటీ ఆధ్వర్యంలో 3కె, 5కె, 10కె విభాగాల్లో ఈ రోడ్ రన్ నిర్వహించుకోవడం జరిగిందన్నారు.



తణుకు పట్టణం క్లీనర్, గ్రీనర్, హెల్దీయర్ గా ఉండటంతోపాటు ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం రెండవసారి నిర్వహించుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో 2,500 మంది యువత ఉత్సాహంగా పాల్గొన్నారన్నారు. ఆరోగ్య ఆంధ్ర ప్రదేశ్ సాధనకు ఇటువంటి కార్యక్రమాలు దోహద పడతాయన్నారు.

# కాకానిపై కేసు

● సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిపై పరుష పదజాలం

● వెంకటాచలం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : మాజీ మంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కీలక నేత కాకని గోవర్ధన్ రెడ్డికి మరో షాక్ తగిలింది. వెంకటాచలం పోలీస్ స్టేషన్‌లో ఆదివారం ఆయనపై కొత్త కేసు నమోదు అయింది. చవటపాలెం సొసైటీ చైర్మన్ రావూరు రాధాకృష్ణ నాయుడు ఫిర్యాదు చేశారు. కాకని గోవర్ధన్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిపై పరుష పదజాలంతో అనుచిత వ్యాఖ్యలు చేశారని పేర్కొన్నారు. దీనితో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఇప్పటివరకు కాకని గోవర్ధన్ రెడ్డిపై నకిలీ మద్యం కేసులోని ఫైళ్ల మాయమైంది. 2014 ఎన్నికల సమయంలో గోవా ప్రాంతంలో నకిలీ మద్యం లేబుళ్లు వేసి ఓటర్లకు పంపిణీ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ మద్యం తాగినవారిలో కొందరు మృతి చెందడంతో వందలాది మంది తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు. 2018లో విజయవాడ ప్రత్యేక కోర్టు కొన్ని కీలక ఫైళ్లు మిస్ అయ్యాయని ధృవీకరించింది. ఆ కేసును సీఐడీకి అప్పగించగా, 2019లో వైసీపీ అధికారంలోకి రావడంతో దర్యాప్తు నిలిపివేయబడింది. ఈ మధ్యనే కేసు మళ్లీ తెరపైకి వచ్చింది. ఈ కేసును నీరుగార్చడానికి కొన్ని కీలక ఫైళ్లు మాయం చేసినట్టయితే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

# కొత్త విమానాశ్రయాలు, రోప్వేలకు మార్గం సుగమం

● వచ్చే ఏడాది అందుబాటులోకి రానున్న విమాన కార్గో సేవలు ● హ్యామ్ పద్ధతిలో రూ.11,399 కోట్లతో 419 రోడ్ల అభివృద్ధి

● నివేదికలో రెండేళ్ల ప్రగతిని వెల్లడించిన రహదారులు, భవనాల శాఖ



అమరావతి : రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రభుత్వం అడుగులు వేస్తోంది. దీనికోసం నూతన ప్రాజెక్టులను ప్రారంభించేందుకు కసరత్తులు చేస్తోంది. రహదారులు–భవనాల శాఖ పరిధిలో రెండేళ్ల పురోగతిపై ఓ నివేదికను విడుదల చేసింది. దీనిలో తెలంగాణలో కొత్త విమానాశ్రయాలు, రోప్వేలకు మార్గం సుగమమైందని వరంగల్, రామగుండం, ఆదిలాబాద్లలో కొత్త విమానాశ్రయాలను ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకురావడానికి అవసరమైన ప్రక్రియ ప్రారంభమైందని ప్రభుత్వం పేర్కొంది. వచ్చే ఏడాది వరంగల్ విమానాశ్రయం నుంచి కార్గో సేవలు అందుబాటులోకి రానున్నాయని వెల్లడించింది.తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్ – 2047 నేపథ్యంలో రహదారులు – భవనాల శాఖ పరిధిలో రెండేళ్ల పురోగతిపై విడుదల చేసిన నివేదికలో ప్రభుత్వం పలు అంశాలను వివరించింది. 'యాదగిరిగుట్ట, నల్గొండలోని హనుమాన్ కొండ, నాగార్జునసాగర్, మంథని రామగిరి కోటకు రోప్వేలు ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు సిద్ధమవుతున్నాయి. వీటితో పాటు కొత్త ఎక్స్ప్రెస్ వేలు, ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణంతో సరకు రవాణాలో వేగం పెరిగి, లాజిస్టిక్ ఖర్చులు తగ్గుతాయ'ని ప్రభుత్వం పేర్కొంది.

**నివేదికలోని ముఖ్యాంశాలిలా :** తెలంగాణ రైజింగ్ – 2047 ప్రణాళికకు అనుగుణంగా రాష్ట్రంలో మౌలిక సదుపాయాల కల్పనకు రూ.60,799 కోట్లతో ప్రకటించిన భారీ ప్రాజెక్టులు అభివృద్ధికి ఊతమిస్తాయని భావిస్తున్నాం.'మిర్రర్ స్మూత్' రోడ్ల నిర్మాణంపై దృష్టి సారించాం. హ్యామ్ పద్ధతిలో 419 రోడ్లను రూ.11,399 కోట్లతో 32 ప్యాకేజీలుగా అభివృద్ధి చేయనున్నాం.హైదరాబాద్ – విజయవాడ జాతీయ రహదారిపై ప్రమాదాల నివారణకు బ్లాక్ స్పాట్లను సరిదిద్దేందుకు రూ.288 కోట్లతో చేపట్టనున్న పనులు ఆమోదం పొందాయి. సుమారు రూ.10,400 కోట్లతో ఆరు వరుసల రహదారి నిర్మాణానికి డీపీఆర్ సిద్ధమవుతోంది.ఆర్ఆర్ఆర్ ప్రాజెక్టుకు రూ.36 వేల కోట్ల వ్యయమవుతుందని అంచనా వేస్తున్నాం.హైదరాబాద్ – అమరావతి – మచిలీపట్నం రహదారి ఎలైన్మెంట్ నిర్ధారణకు డీపీఆర్ తయారు చేసేందుకు కన్సల్టెంట్ సంస్థ ఎంపికకు టెండర్లు పిలిచాం.హైదరాబాద్ – శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్లో భాగంగా మన్ననూర్ నుంచి శ్రీశైలం వరకు రూ.8 వేల కోట్లతో కొత్త కారిడార్ నిర్మాణం చేపట్టనున్నాం.రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.6,617.86 కోట్ల విలువైన 239 పనులకు అనుమతులు ఇచ్చాం. వీటిలో 1,659 కిలోమీటర్ల రహదారులు, 62 వంతెనలు ఉన్నాయి.వచ్చే ఏడాది రాష్ట్రంలో జరిగే ఇండియన్ రోడ్ కాంగ్రెస్ సదస్సు ద్వారా కీలక రంగాల్లో పెట్టుబడులు సమకూరడంతో పాటు అభివృద్ధికి బాటలు పడతాయని అంచనా వేస్తున్నాం.రహదారులు – భవనాల శాఖలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు గత రెండేళ్లలో పెద్దఎత్తున పదోన్నతులు కల్పించాం. ఒకే రోజు 118 మంది ఏఈలకు డీఈలుగా, 64 మంది డీఈలకు ఈఈలుగా ప్రమోషన్లు కల్పించాం.గత పదేళ్లలో ఎన్నడూ లేని విధంగా రెండేళ్లలో సుమారు రూ.7 వేల కోట్ల వ్యయంతో కోటి చదరపు అడుగులకు పైగా విస్తీర్ణంలో నిర్మాణాలు చేపట్టాం. హైకోర్టు భవన సముదాయం, ఆసుపత్రులు, వైద్య కళాశాలల నిర్మాణాలను కొత్త ఏడాదిలో అందుబాటులోకి తీసుకొస్తున్నాం.

# విశాఖలో రైల్వేజోన్ ప్రధాన కార్యాలయం

● " 959 మంది నాన్ గెజిటెడ్ సిబ్బందిని విశాఖకి బదిలీ చేయండి..." ● దక్షణ మధ్య రైల్వేను ఆదేశించిన రైల్వేబోర్డు...




గుంతకల్లు : దక్షిణ మధ్య రైల్వే జోనల్ ప్రధాన కేంద్రంలో వివిధ విభాగాలలో, కేటగిరీలలో పనిచేస్తున్న 959 మంది నాన్ గెజిటెడ్ క్యాడర్ సిబ్బందిని దక్షిణకోస్తా రైల్వేజోన్ ప్రధాన కార్యాలయానికి బదిలీ చేయవలసిందిగా రైల్వేబోర్డు ఆదేశించింది.రాష్ట్ర విభజనంతరం, పునర్వ్యవస్థీకరణ చర్యల అమలులో భాగంగా రాష్ట్రంలోని విశాఖపట్నం కేంద్రంగా ఏర్పాటుకానున్న దక్షిణకోస్తారైల్వేతోలి జనరల్ మేనేజర్ గా సంజయ్ మాథూర్ నియమితులు కాగా, కీలక విభాగాలకు సంబంధించి ప్రధానాధికారులను కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే నియమించింది. అయితే పాలన నిర్వహణలో ముఖ్య భూమిక పోషించేందుకు అవసరమైన నాన్–గెజిటెడ్ క్యాడర్ కు చెందిన సిబ్బంది లేకపోవడంతో దక్షిణ కోస్తా రైల్వే జోన్ అసలు పట్టాలకెక్కుతుందా? లేదా అనే సందేహాలు వ్యక్తమవుతున్న తరుణంలో గురువారం (04-12-2025) రైల్వేబోర్డు, మ్యాన్ పవర్ ప్లానింగ్ సంచాలకులు ఏ.ఎస్.మెహ్రా జారీచేసిన ఆదేశాలతో అనుమానితుల సందేహాలకు తెరపడింది. ఇప్పటికే దక్షిణ కోస్తా రైల్వే జనరల్ మేనేజర్ తాత్కాలిక కార్యాలయంగా డెక్ భవన్ ను రైల్వే శాఖ అద్దెకు తీసుకున్న విషయం విధితమే.ప్రస్తుతం దక్షిణ మధ్య రైల్వే జోన్ ప్రధాన కార్యాలయం నుంచి అత్యధికంగా 959 మంది, విశాఖ రైల్వే డివిజన్ నుంచి 129 మంది, తూర్పు తీర జోనల్ ప్రధాన కార్యాలయం నుంచి 12 మంది చొప్పున మొత్తంగా 1100 మంది నాన్ గెజిటెడ్ సిబ్బంది విశాఖ రైల్వే జోనల్ ప్రధాన కార్యాలయం నిర్వహణకు కేటాయించారు.దక్షిణ మధ్య రైల్వే జోనల్ ప్రధాన కేంద్రం నుంచి విశాఖ రైల్వేజోన్ కు వెళ్ళే ఆయా విభాగాలసిబ్బంది వివరాలు ఇలా ఉన్నాయి.

అకౌంట్స్ విభాగం నుంచి 260 మంది, జనరల్ అడ్మినిస్ట్రేషన్ -72, సివిల్ ఇంజనీరింగ్–89, కమర్షియల్–88, కామన్ వెహికల్ డ్రైవర్–06, విద్యుత్–42, మెకానికల్ (పవర్), ఎలక్ట్రికల్ ఆపరేషన్స్–12, మెకానికల్–50,మెడికల్–10, ఆపరేటింగ్–50, పర్సనల్–85, సెక్యూరిటీ–55, సిగ్నల్,టెలికాం–38, స్టాటిస్టికల్ బ్రాంచ్–14, స్పోర్ట్స్–88 మంది తో కలిపి మొత్తం 959తోపాటు, ఈ విభాగాలకు చెందిన నాన్ గెజిటెడ్ సిబ్బంది విశాఖ రైల్వే డివిజనల్ కేంద్రం నుంచి 129 మంది, తూర్పుతీర రైల్వే జోన్ ప్రధాన కార్యాలయం నుంచి మరో 12 మందితో కలిపి మొత్తంగా 1100 మందిని దక్షిణ కోస్తా రైల్వే జోన్ ప్రధాన కార్యాలయానికి బదిలీ చేయవలసిందిగా రైల్వేబోర్డు ఈమేరకు తన ఉత్తర్వుల్లో ఆదేశించింది.

# మోకాళ్ల మీద కూర్చుని ప్రజలకు జగన్ క్షమాపణ చెప్పాలి

● పరకామణి చోరీ కేసు విషయంలో జగన్ వ్యాఖ్యలపై మండిపాటు ● మాజీ ఎమ్మెల్సీ, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుద్ధా వెంకన్న

విజయవాడ : పరకామణి చోరీ కేసులో భగవంతుడి సొమ్ము దోచుకున్న వారిని వెనకేసుకొస్తున్న పులివెందుల ఎమ్మెల్యే వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి పై మాజీ ఎమ్మెల్సీ, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుద్దా వెంకన్న తీవ్రస్థాయి లో మండి పడ్డారు. పరకామణి చోరీ కేసులో నిందితుడు రవికుమార్ ఇచ్చిన వాంగూల్మం పై ఆదివారం గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం, ఎన్టీఆర్ భవన్ లో మాజీ ఎమ్మెల్సీ, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుద్దా వెంకన్న మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరకామణి చోరీ కేసులో నిందితుడు రవికుమార్ తాను మహాపాపం చేశాను. అతి పెద్ద తప్పు చేశానంటుంటే, పులివెందుల ఎమ్మెల్యే వై.ఎస్.జగన్ మాత్రం పరకామణీ చోరీ కేసు చాలా చిన్నదని వ్యాఖ్యలు చేయటం చూస్తేంటే భగవంతుడి పై ఎంత నమ్మకం వుందో అర్ధమవుతుందన్నారు. పరకామణీ చోరీ కేసు చాలా చిన్నదని భక్తుల మనోభావాలు పట్టించుకోకుండా వ్యాఖ్యలు చేయటం సిగ్గులేని తననానికి నిదర్శనమన్నారు. వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి పరకామణి కేసు చాలా చిన్నది అని చెప్పడం లో ఆశ్చర్యపోవటం లేదన్నారు. ఎందుకంటే లక్షల కోట్ల రూపాయలు దోచుకున్న జగన్ కి పరకామణి చోరీ కేసు చిన్నగానే కనిపిస్తుందన్నారు. జగన్ మోహన్ రెడ్డి పరకామణి కేసులో ఎందుకు అంతగా భుజాలు తడుముకుంటున్నాడంటూ ప్రశ్నించారు. తాను దొంగతనం చేశానని ...పశ్చాత్తాపంతో వ్యాపారం ద్వారా సంపాదించిన ఆస్తుల్లో 90 శాతం శ్రీవారికి రాసి ఇచ్చినట్లు రవి కుమార్ చెప్పటం చూస్తే... తాడేపల్లి నుంచి వచ్చిన స్క్రిప్ట్ చదివాడన్న విషయం క్లియర్ గా అర్ధమవుతుందన్నారు. వ్యాపారం ద్వారా అన్ని కోట్ల రూపాయలు సంపాదించిన రవికుమార్ కు పరకామణి లో చోరీ చేయాల్సిన అవసరం ఎందుకు వుంటుంది... దొంగతనం చేయాలనే ఆలోచన ఎందుకు వస్తుందని ప్రశ్నించారు. పరకామణి చోరీ కేసు అప్పుడు తాడేపల్లి ఆదేశాలు ప్రకారం రాజీ కుదిరిందన్నారు. నిందితుడు రవికుమార్ వీడియో రిలీజ్ చేయటం వెనక కూడా తాడేపల్లి పెద్ద వున్నాడన్నారు. రవికుమార్ తో మరో సారి డ్రామాలు ఆడిస్తున్నారని మండిపడ్డారు. ఎమ్మెల్యే జగన్ సీఎంగా వున్న సమయంలో తిరుమలకు భక్తితో వెళ్లలేదని, రవి కుమార్ వివాదాన్ని అడ్డుపెట్టుకుని దోచుకోవటానికి వెళ్లాడన్నారు. ఇప్పుడు తన విషయం బయటకి వస్తుందని రవికుమార్ ను హత్య చేస్తారనే అనుమానాలు వ్యక్తం చేశారు. నిందితుడు రవి కుమార్ చిన్న తప్పు చేస్తే...కోట్ల రూపాయల ఆస్తులు ఎందుకు రాయించుకున్నారో త్వరలో వాస్తవాలు బయటపడతాయన్నారు. రవికుమార్ నుంచి మొత్తం ఎవరు ఎంత ఆస్తులు రాయించుకున్నారో తేలాలన్నారు. రవికుమార్ తాను ఎవరికీ ఆస్తులు ఇవ్వలేదని వీడియో రిలీజ్ చేయటం వెనక తాడేపల్లి పెద్ద వున్నాడన్నారు. రవికుమార్ వీడియోలో తనకి బెదిరింపు కాల్స్ వస్తున్నాయని చెప్పాడు, హత్య గావింపబడిన సతీష్ కుమార్ కి కూడా ముందు బెదిరింపు కాల్స్ వచ్చాయని ఆయన కుటుంబ సభ్యులు చెప్పారు. అంటే పరకామణి చోరీ కేసు వెనక వున్న పెద్ద మనుషులకు రవికుమార్ టార్గెట్ అయినట్లుగా అర్ధమవుతుందన్నారు. ఒక తప్పును కప్పి పుచ్చుకోవటానికి వరుస పెట్టి తప్పులు చేసుకుంటూ వెళుతున్నారని, అన్ని విషయాలు ప్రజలకు అర్ధమవుతున్నాయన్నారు. సీఎం చంద్రబాబు కుటుంబం పై , ఆయన సతీమణి నారా భువనేశ్వరి పై నీచంగా మాట్లాడటం వై.ఎస్.జగన్ మానుకోవాలని సూచించారు. వై.ఎస్.భారతి లాగా నారా భువనేశ్వరి రాజకీయాల్లో లేరన్నారు. ఆస్తులు సంపాదించుకోవటానికి కంపెనీలు పెట్టలేదన్నారు. రైతులకు అండగా నిలబడేందుకు హెరిటేజ్ సంస్థ ను స్థాపించిందన్నారు. నారా కుటుంబం ఎప్పుడు ప్రజలకు అండగా వుంటుంది...అందర్నీ కలుపుకుని అప్యాయత పంచుతుంది ఆ కుటుంబం. ఆస్తుల కోసం కన్నతల్లి, చెల్లిని వెళ్లకొట్టిన చరిత్ర జగన్ సొంతం అంటూ ఎద్దేవా చేశారు. సొంత బాబాయిని చంపిన వారిని పక్కన పెట్టుకుని కాపాడిన ఘన చరిత్ర జగన్ సొంతమన్నారు. ఆపదలో వున్న వారిని నారా భువనేశ్వరి ఆదుకుంటుందని



తెలిపారు. జగన్ కు సిగ్గు శరంలేదు కాబట్టే అడ్డగోలుగా మాట్లాడుతున్నాడని మండిపడ్డారు. నిందితుడు రవికుమార్ విషయంలో పూర్తి విచారణ జరుగుతుందన్నారు. పరకామణి కేసులో తాడేపల్లి ప్యాలెస్ కు వున్న లింకులు త్వరలోనే బయటపడతాయన్నారు. భక్తుల మనోభావాలను దెబ్బతినేలా వ్యాఖ్యలు చేసిన జగన్, మెకాళ్లపై కూర్చొని బహిరంగంగా ప్రజలకు క్షమాపణ చెప్పాలంటూ డిమాండ్ చేశారు. ఇలాంటి వ్యాఖ్యలు ఇంకోసారి చేస్తే భక్తులతో పాటు ప్రజలు జగన్ కి బుద్ధి చెప్పటానికి సిద్దంగా వున్నారని తెలిపారు. లిపేర్ని నాని కు బుద్ధా వెంకన్న కౌంటర్‌లి పేదల బియ్యం బొక్కేసిన దొంగ పేర్ని నాని మీడియా ముందు సచ్చీలుడు లాగా మాట్లాడటానికి సిగ్గుండాలన్నారు. అమాయకురాలైన భార్యను అక్రమ బియ్యం కేసులో ఇరికించిన ఘనుడు పేర్ని నాని అంటూ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. భార్యను పోలీస్ స్టేషన్ చుట్టూ తిప్పుతూ దర్జాగా పేర్ని నాని తిరుగుతున్నాడన్నారు. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పై వెటకారంగా, వ్యంగ్యంగా మాట్లాడుతున్నాడని మండిడపడ్డారు. పేర్ని నాని జీవితమే ఒక వ్యంగ్య చిత్రం....ఆ విషయం పేర్ని నాని తెలుసుకోవాలన్నారు. ఇంకోసారి పిచ్చి వాగుడు వాగితే ఊరుకునేది లేదంటూ హెచ్చరించారు. పేర్ని నాని నోరు అదుపులో పెట్టుకోవటం తో పాటు సూక్తులు మానుకోవాలన్నారు.

# ఎర్రన్న విద్యా సంకల్పంతో నవోదయ నమూనా పరీక్ష

● ఓఎంఆర్ విధానంపై తల్లితండ్రుల హర్షం

● ప్రధాన పరీక్షకు తీసిపోని స్థాయిలో ప్రశ్నాపత్ర సరళి, నిర్వహణ తీరు



శ్రీకాకుళం : ఎర్రన్న విద్యా సంకల్పం పేరుతో శ్రీకాకుళం జిల్లాలో కేంద్ర పౌర విమానయాన శాఖామంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు నిర్వహిస్తున్న కార్యక్రమాలు ప్రసంశలు అందుకుంటున్నాయి. ఇప్పటికే ఉపాధి, నైపుణ్యాభివృద్ధి విషయంలో కీలక కార్యక్రమాలను ఎర్రన్న విద్యా సంకల్పంలో భాగంగా నిర్వహించగా.. జిల్లాలోని నిరుద్యోగులకు అవి ఎంతగానో ఉపయోగపడ్డాయి. తాజాగా ఎర్రన్న విద్యా సంకల్పంలో భాగంగా నవోదయ పాఠశాల నమూనా పరీక్ష జిల్లా వ్యాప్తంగా జరుగగా.. మంచి స్పందన విద్యార్థులు, వారి తల్లితండ్రుల నుండి లభించింది. మరి కొద్ది రోజుల్లో జవహర్ నవోదయ పాఠశాలల ప్రవేశ పరీక్ష జరగనుంది. ప్రతిష్టాత్మక ఈ పాఠశాలలో ప్రవేశానికి వేలాదిమంది అయిదవ తరగతి విద్యార్థులు తర్ఫీదును తీసుకుంటూనే ఉన్నారు. అయితే ఇలాంటి పోటీ పరీక్షను మొదటి సారి ఎదుర్కొంటున్న విద్యార్థులలో ఆ భయాన్ని పోగొట్టాలని, ముందుగానే వారిని పరీక్షకు సిద్ధం చేసే దిశగా స్థైర్యాన్ని అందివ్వాలనే ఉద్దేశ్యంతో ఎర్రన్న విద్యా సంకల్పంలో భాగంగా నమూనా పరీక్షను ఆదివారం నాడు శ్రీకాకుళం జిల్లా వ్యాప్తంగా నిర్వహించారు. ఇందుకోసం ముందుగానే విద్యార్థుల నుండి రిజిస్ట్రేషన్లు ఆహ్వానించింది. రిజిస్టర్ అయి వెబ్ సైట్ నుండి హాల్ టికెట్లు పొందిన విద్యార్థులు 1129 మందికి పైగా విద్యార్థులలో 917మంది విద్యార్థులు ఆదివారం నాటి నమూనా పరీక్షకు హాజరయ్యారు. ప్రధాన పరీక్ష తరహాలోనే ఉదయం 11:00 ప్రారంభమైన పరీక్ష మధ్యాహ్నం 01:30కు ముగిసింది. ఇందుకోసం జిల్లాలోని సోంపేట, పలాస, టెక్కలి, శ్రీకాకుళం, పాతపట్నం ప్రాంతాలలో పరిక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇందులో శ్రీకాకుళం నుండి 233, పలాస నుండి 189, పాతపట్నం నుండి 92, టెక్కలి నుండి 145, సోంపేట నుండి 258 మంది విద్యార్థులు పాల్గొన్నారు. తొలిసారి ఓ.ఎం.ఆర్ విధానం ను ఎదుర్కొంటున్న విద్యార్థులు కొన్ని పొరపాట్లు చెయ్యగా.. వాటిని విద్యార్థులకు తెలియజేసి సరి చేశారు. ప్రధాన పరీక్షకు తీసిపోని స్థాయిలో నమూనా పరీక్షను జిల్లా వ్యాప్తంగా నిర్వహించగా.. ప్రశాంతంగా పరీక్ష కొనసాగింది. ఇందుకు సంబంధించిన ఫలితాలను కూడా త్వరలోనే విడుదల చేస్తామని, ఫలితాలను వెబ్ సైట్ లో అందుబాటులో ఉంచడంతో పాటు విద్యార్థుల రిజిస్టర్ మొబైల్ నంబర్ కు మెసేజ్ ను పంపడం జరుగుతుందని స్పష్టం చేశారు. నమూనా పరీక్షలో పాల్గొన్న విద్యార్థులు.. ఇదే స్ఫూర్తితో ప్రధాన పరీక్షలో ఎలాంటి తప్పిదాలకు చోటు లేకుండా మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. తొలిసారి పోటీ పరీక్షను ఎదుర్కొంటున్న విద్యార్థులలో ఆ భయాన్ని పోగెట్టే దిశగా అధ్భుతమైన కార్యక్రమాన్ని రూపొందించిన కేంద్ర పౌర విమానయాన శాఖామంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుకు, నిర్వాహకులకు ఈ సందర్భంగా, విద్యార్థులు వారి తల్లితండ్రులు ధన్యవాదాలు తెలుపుతున్నారు.

# విశాఖ పర్యాటలకు మరో ఆకర్షణ

● అద్దాల వంతెనపై నడక ● దేశంలోనే అతిపొడవైన స్కై గ్లాస్ బ్రిడ్జ్'



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : పర్యాటకులకు విశాఖపట్నంలో మరో ఆకర్షణ తోడయ్యింది. ఇప్పటి దాకా విదేశాల్లో మాత్రమే చూసిన అద్దాల వంతెనపై నడక అనుభవాన్ని ఇక నుంచి మనమూ పొందొచ్చు. దేశంలోనే అతి పొడవైన 'స్కై గ్లాస్ బ్రిడ్జ్'ని విశాఖ మహా నగర ప్రాంత అభివృద్ధి సంస్థ (వీఎంఆర్‌డీఏ) నిర్మించింది. విశాఖలోని కైలాసగిరిపై 'టైటానిక్ పాయింట్' పర్యాటకులకు సుపరిచితమే. అక్కడి నుంచి కొండ ఏటవాలు ప్రాంతంలో... సముద్రం వైపు 55 మీటర్ల పొడవున గ్లాస్ బ్రిడ్జ్‌ని నిర్మించారు. ఇది భూమి నుంచి 862 అడుగుల ఎత్తులో, సముద్ర మట్టం నుంచి వేయి అడుగుల ఎత్తులో ఉంటుంది. గ్లాస్ బ్రిడ్జ్ దృఢంగా నిలబడేందుకు కింద క్యాంటీలీవర్ ఏటవాలుగా నిర్మించారు. దీనికి సముద్రపు గాలులకు తుప్పు పట్టని స్టీల్‌ను 40 టన్నులు ఉపయోగించారు. ఇప్పటివరకూ కేరళలోని వాగమన్‌లో నిర్మించిన 38 మీటర్ల గ్లాస్ బ్రిడ్జే దేశంలో అతి పొడవైనది. దానికి మించి విశాఖపట్నంలో 55 మీటర్ల పొడవున నిర్మించారు. చదరపు మీటరుకు 500 కిలోల బరువును తట్టుకునే అద్దాలను దీనికోసం వినియోగించారు. ఈ గ్యాస్ ప్యానెళ్లను జర్మనీ నుంచి ప్రత్యేకంగా తెప్పించారు.ఒత్తిడి తట్టుకునేందుకు మూడు లేయర్లలో 40 ఎంఎం టాంపర్డ్ గ్లాస్‌ను లామినేట్ చేసి ఉపయోగించారు. వంద మంది ఒకేసారి ఎక్కినా చెక్కు చెదరనంత బలంగా నిర్మించారు. అయితే పర్యాటకుల భద్రతను దృష్టిలో ఉంచుకొని విడతకు 40 మందిని మాత్రమే అనుమతించాలని నిర్ణయించారు. ఈ గ్లాస్ బ్రిడ్జ్‌పైకి ఎక్కితే ఎదురుగా గంభీరమైన సముద్రం, తీరాన్ని తాకేందుకు ఎగిసి పడే అలలు కనిపి స్తాయి. చుట్టూ ప్రకృతి రమణీయతతో ఆకట్టుకుంటుంది. బ్రిడ్జ్ మీద నుంచి కిందికి చూస్తే... అంతా లోయ. పైగా గాజుపై ఉండటంతో భయంతో కూడిన థ్రిల్ ఉంటుంది.బంగాళాఖాతంలో తుఫాన్లు వస్తే... విశాఖపట్నంపై తప్పనిసరిగా వాటి ప్రభావం ఉంటుంది. హుద్‌హుద్ తుఫాన్ కైలాసగిరి వద్దనే తీరాన్ని దాటింది. ఆ ప్రభావానికి కైలాసగిరి చాలావరకు దెబ్బతింది. తిరిగి పూర్వపు రూపం తీసుకురావడానికి చాలాకాలం పట్టింది. ఈ నేపథ్యంలో గంటకు 250 కి.మీ. వేగంతో వీచే తుఫాన్ గాలులను కూడా తట్టుకుని నిలిచే విధంగా ఈ గ్లాస్ బ్రిడ్జ్‌ని నిర్మించారు. ఈ ప్రాజెక్టుకు ఏడు కోట్ల రూపాయలు వెచ్చించారు. 'ఎస్ఎస్ఎం షిప్పింగ్ అండ్ లాజిస్టిక్స్ సంస్థ' వీఎంఆర్‌డీఏతో కలిసి జాయింట్ వెంచర్‌గా ఈ ప్రాజెక్టును అందుబాటులోకి తీసుకువచ్చింది.

# సంస్కృత వర్సిటీలో...... విష సంస్కృతా...!

● కీచక అధ్యాపకులను అరెస్ట్ చేయాలి విద్యార్థినుల జీవితాలతో ఆటలా....! ● విద్యార్థినులకు రక్షణ కల్పించలేని వీసీ రాజీనామా చేయాలి ● మార్కుల కోసం విద్యార్థినులను లోబరుచుకుని శారీరకంగా వేధించడం దారుణం

● కేంద్ర ప్రభుత్వం తక్షణం స్పందించి విచారణ చేపట్టాలి ● ఎన్ఎస్ఈయూ ఎదుట విద్యార్థి సంఘాల ఆందోళన

తిరుమల : జాతీయ సంస్కృత విశ్వ విద్యాలయంలో విద్యార్థినిపై లైంగిక వేదింపులకు పాల్పడిన అసిస్టెంట్ ప్రొఫెసర్ లక్షణ్ కుమార్ పై క్రిమినల్ కేసు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేయాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం అర్ధరాత్రి, ఆదివారం ఉదయం వర్సిటీ ఎదుట పెద్ద ఎత్తున నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రాక్టికల్స్ మార్కుల కోసం అధ్యాపకులు తమ కుమార్తెలతో సమానమైన విద్యార్థినులను లోబరచుకుని శారీకంగా వేధించడంతో పాటు అసభ్యకరంగా వ్యవహరించిన ఫోటోలను సెల్ఫోన్లో చిత్రీకరించి బ్లాక్మెయిల్ చేయడం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు. సంస్కృత వర్సిటీలో విష సంస్కృతి చెలామణి అవుతున్నా వీసీ జీఎస్ఆర్ కృష్ణమూర్తి, అధికారులు పట్టీపట్టనట్లు వ్యవహరించడం దారుణమని మండిపడ్డారు. తక్షణం వీసీ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తక్షణం వర్సిటీపై దృష్టి సారించి జరిగిన ఘటనపై సీబీఐ విచారణ జరిపించాలని, ఇలాంటి కీచక అధ్యాపకులు ఎంతమంది ఉన్నారో తేల్చాలన్నారు. గురువు స్థానంలో ఉంటూ శిశు ్యరాలిని మాయమాటలు చెప్పి బలవంతంగా లోబరుచుకుని వీడియోలు తీసి బెదిరింపులకు దిగి పైశాచికానందం పొందిన అధ్యాపకులను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. కీచక అధ్యాపకలను వెంటనే వర్సిటీ నుంచి తరిమి కొట్టాలని లేని పక్షంలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. తక్షణం వర్సిటీలో మహిళా విద్యార్థులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. విద్యార్థినుల జీవితాలతో ఆటలాడుకుంటున్న వర్సిటీ అధికారులపైనా చర్యలు తీసుకోవాలని, బాధిత విద్యార్థినికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. యూనివర్సిటీలో ఇంత దారుణం జరుగుతున్నా కేంద్ర ప్రభుత్వం ఇప్పటి వరకు ఆరా తీయకపోవడంలో ఆంతర్యమేమిటో అర్థం కాలేదని ఆవేధన వ్యక్తం చేశారు.

**అధికారులు స్పందించకుంటే...పోరాటమే....!**

కీచక అధ్యాపకులను సస్పెండ్ కాకుండా పూర్తిగా వర్సిటీ నుంచి తరిమివేయాలని, మహిళలకు పూర్తి స్థాయి భద్రత కల్పించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో విద్యార్థి సంఘాల ఐక్యవేధక ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని హెచ్చరించారు. వీసీ, రిజిస్ట్రార్ తక్షణం రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. వర్సిటీలో ఇంత




దారుణం జరుగుతుదన్నా వీసీ ఇప్పటి వరకు స్పందించలేదని, రాజీ ప్రయత్నాల కోసం చర్చలు జరుపుతున్న తెలుస్తోందన్నారు. అలా జరిగితే విద్యార్థి సంఘాల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. వర్సిటీలోని విద్యార్థి సంఘాలను, మీడియాకు అనుమతి లేకుండా సెక్యూరిటీతో అడ్డుకోవడం ప్రజాస్వామ్యానికి విరుద్దమని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో వైఎస్సాఆర్సీపీ విద్యార్థి విభాగం ఎస్వీయూ అధ్యక్షులు ఎం ప్రేమ్ కుమార్. ఏఐఎస్ఎఫ్ఏ రాష్ట్ర సహక కార్యదర్శి బండి చలపతి, ఎన్ఎస్యూఐ జిల్లా కార్యదర్శి శివ బాలాజీ, ఎన్ఎల్ఎస్ఏ రాష్ట్ర అధ్యక్షులు సుందరరాజ్, ఎస్ఎఫ్ఏ నాయకులు అశోక్, అక్బర్, రవి, పవిత్ర, ఐద్వా సాయి లక్ష్మీ, బీసీ సంఘాల నేతలు, విద్యార్థి సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

'సూర్య' సాహిత్య సాంస్కృతిక వేదిక

# అక్షరం

4 సోమవారం 8 డిసెంబర్ 2025

suryaeditpage@gmail.com

## కలవరం



ఇది కాకతాళీయమో
లేక దేశ కాల పరిస్థితులో
నిద్రలోను నిస్సహాయతే
కుదురుకోలేనంత 'కలవరం'
కాళ్లు చేతులు కట్టేసి
కొట్టినచోట కొట్టకుండా
కొరడా దెబ్బలు కొట్టినట్టు
పేయ్యంత పచ్చిపుండైనంత 'కలవరం'
పచ్చిగడ్డి పట్టుకుంటే
వెచ్చని నెత్తురంటినట్టు
చెవులలో ఫిరంగులు పేలినట్టు
ఊపిరి సల్పనంత 'కలవరం'
చెట్లు కూలిపోతున్నట్టు
గుట్టలు పేలిపోతున్నట్టు
అడవి కాలిపోతున్నట్టు
నరాలు తెగిపోతున్నట్టు 'కలవరం'
దర్పం వెలగబెడుతున్న డాలర్ ముందు
ద్రవ్యోల్బన దయ్యం పట్టినట్టు
జీతం చాలక జీవితం కుడితిల పడినట్టు
దయనియస్థితికి చేరుకున్నంత 'కలవరం'
మౌనంగానే మదన పడుతున్నట్టు
మూకలను చూస్తూ మూగనైనట్టు
సలిపి సలిపి చలిజ్వరంతో వణుకుతున్నట్టు
కలతనిద్ర కలలో కూడా ఒకటే 'కలవరం'

డా.ఎడ్ల కల్లేశ్
9866765126

## తెలుగు తల్లి



అయోధ్య కు రాజు దశరథుడు
అతనికి కౌసల్య సుమిత్ర కైకేయి
అను ముగ్గురు భార్యలు
రామ లక్ష్మణ భరత శత్రుఘ్నులు
అను నలుగురు కుమారులు!
శివ ధనుస్సు విరిచి
జనక పుత్రి జానకిని పెండ్లియాడే
తండ్రిమాట నిలుప రాముడు
సీత, లక్ష్మణులతో వనవాస మేగే!
అడవిలో అందాల బంగారు జింక
కొటారి కొమ్మల కొమ్ముల జింక
చూడ చక్కని చూపుల జింక
అది మారీచ మాయల జింక!
ఆశ పడిన సీతమ్మ
పట్టడానికి పరుగెత్తిన లక్ష్మణ్ణ
ఒంటరిగా భీతిల్లిన సీతమ్మ
అపుడు అపహరించె రావణుడు!
శ్రీ రాముడు హనుమాది
వానరమూకలతో లంకకువారధి కట్టే
ఒక్క బాణం తో రావణాసురుని
పది తలలు తెగకొట్టే
సీతమ్మను పుష్పక విమానం లో
అయోధ్య కు తెచ్చే !
కట్టే కొట్టే తెచ్చే
ఇది సంక్షిప్త రామాయణం!

-పట్లొళ్ళ బక్కారెడ్డి
9705315250

## జీవితం ఒక ప్రణయ గీతం



ఈ పాట ప్రతి ఒక్కరు పాడాలి
జీవితం ఒక దుఃఖసాగరం
చిరునవ్వు తో ఆవలి ఒడ్డుకు చేరాలి
జీవితం ఒక అందమైన భావన
విరిగి ముక్కలైన మనసుకు
ఆలంబన
జీవితం ఒక అరణ్యవాసం
సహనంతో పూర్తి చెయ్యాలి
వనవాసం
జీవితం ఒక దరహాసం
భాధతప్తమైన మనసు పరిచయం
జీవితం ఒక అతిధి లాంటిది
ప్రపంచం వదిలి వెళ్లాల్సిందే మనం
జీవితం ఒక్కోసారి నమ్మదగినదికాదు
అయినవారు ఒక్కోసారి విడిచిపెట్టిపోతారు
వారు మనని వదిలిపెట్టినా కానీ
వారి జ్ఞాపకాలను మోసుకుంటూ బ్రతకాలి
జీవితం ఒక ప్రణయ గీతం
ఈ పాట ప్రతి ఒక్కరు పాడాలి

అరుణ డేనియల్
9000606889

## రాజకీయ రాట్నం



పచ్చ నోటు పరుగులు పెట్టి
పోటీలో ఉన్న
పెయ్యిలకు కునుకు లేకుండ
జేత్తాంది
ఇప్పుడు పల్లెలు సుక్క ముక్క తోటి
సుతారంగా ఊరేగుతున్నయ్
ఆశావాహులు అరెకరం అమ్ముకొని
ఓటర్ల పై బలంగా భరోసా
పెట్టుకుంటాన్రు
ఫలితం రాకపోతే వారు పాడెక్కుడే
ఆలి పుస్తెలమ్ముకొని హర్రాజు పద్దాంద్రు
ఫలితం రాకపోతే ఫ్యానుకు ఏలాడుడే
ఉన్నోడికి ఎంతపోయిన ఏమికాదు
సోలెడు గింజల కోసం తండ్లాట పడే
తనువులకు ఎదురు దెబ్బలు తగిలితే
తరం మొత్తం పగటి చుక్కలు చూడాల్సిందే
బతుకంతా కన్నీళ్ల ఆర్ద్రత
కావాల్సిందే
ఆలోచించి అడుగు వేయండీ
అంధకారంలోకి జారకండి
ఇప్పుడు పల్లెలన్నీ
రాజకీయ రాట్నం పై
రంజుగా తిరుగుతున్నయ్
తల్లి పై పిల్ల సమరం
తట్టుకోలేక తల్లి అమరం
అన్న పై తమ్ముడి పదవి పోరాటం
ఎక్కడికి పోయిందో పేగు ఆరాటం
కుటుంబాల మధ్య మొదలైంది గలాటం
పొద్దుగాల మనపొంటి తిరిగినోడు
పొద్దుగూకాక పగోని పంచన చేర్తాండు
మనోడెవరో మందోడెవరో గుర్తు
పట్టడానికి
బుర్ర కుక్కర్ విజిల్ లా అయితాంది

తాటిపాముల రమేశ్
7981566031

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# కంసుడిని వధించి దేవకీవసుదేవులను చెరనుండి విడిపించిన శ్రీకృష్ణుడు

## శ్రీ మహాభాగవత కథ-64





వనం జ్వాలా నరసింహారావు
80081 37012

**కంll చదివెడిది భాగవతమిది,చదివించును కృష్ణు, డమృతఝరి పోతనయున్ చదివినను ముక్తి కలుగును, చదివెద నిర్విఘ్నరీతి 'జ్వాలా' మతినై**

తనతో మథురా పట్టణానికి చేరుకున్న శ్రీకృష్ణుడిని తన ఇంటికి రమ్మని, వచ్చి ఆయన పాద ధూళితో తన ఇంటిని పావనం చెయ్యమని అక్రూరుడు వేడుకున్నాడు. ఇద్దరూ కలిసి ఎక్కి వచ్చిన రథాన్ని తీసుకుని పట్టణానికి వెళ్లమని అక్రూరుడికి చెప్పిన కృష్ణుడు, యాదవ వంశానికి శత్రువైన కంసుడిని వధించిన తరువాత ఆయన కోరినట్లు ఇంటికి వస్తానని అన్నాడు. అక్రూరుడు పట్టణానికి వెళ్లి కంసుడిని కలిసి, బలరామకృష్ణులు వచ్చారని చెప్పి మథురా పట్టణంలో ప్రవేశించాడు. ఆయన పుర ప్రవేశం చేస్తుంటే శ్రీకృష్ణుడిని సందర్శించేందుకు పురస్త్రీలంతా ఎక్కడి పని అక్కడే వదిలి బయల్దేరారు. శ్రీకృష్ణుడిని మక్కువతో చూశారు. ఆయన పసివాడుగా చేసిన లీలలను మననం చేసుకున్నారు. కృష్ణుడి రూపాన్ని కన్నులారా చూస్తూ, హృదయ కమలాలలో నిలుపుకుని పూలజల్లులు చల్లారు.

పట్టణంలోని బ్రాహ్మణులు పచ్చటి శుభాక్షతలు కానుకలుగా ఇచ్చి రామకృష్ణులను పూజించారు. పట్టణ ద్వారం నుండి తనకు ఎదురుగా వస్తున్న ఒక ధూర్తుడైన రజకుడిని చూసి శ్రీకృష్ణుడు, తాము రాజు అతిథులమని, తమకు ఆయన మూటలో వున్న చలువ వస్త్రాలను ఇవ్వమని అడిగాడు. ఆ వస్త్రాలు కట్టుకోవడానికి గోపాలురు తగరని, కంసుడి ఇంట్లో కృష్ణుడు రాజసం చూపడం ఏమిటని, హేళనగా జవాబిచ్చాడు రజకుడు. దీనికికోపం తెచ్చుకున్న కృష్ణుడు వాడిని వధించాడు. వస్త్రాలను తీసుకుని అంతా కట్టుకుని బయల్దేరారు. కాసేపటికి ఒక సాలెవాడు ఎదురుగా వచ్చి రామకృష్ణులను చూసి, కంటికి ఇంపుగా వున్నవస్త్రాభరణాలను సంతోషంగా ఇచ్చాడు. ప్రతిగా మాధవుడు, తన సారూప్యాన్ని, సంపదని, ఐశ్వర్యాన్ని అనుగ్రహించాడు. ఆ తరువాత రామకృష్ణులు సుదాముడు అనే మాలాకారుడిఇంటికి వెళ్లారు. వచ్చిన వారిద్దరికీ సుదాముడు అర్ఘ్యపాద్యాదులు, పరిమళమైన పూల దండలు ఇచ్చాడు భక్తితో. కృష్ణుడు అతడికి బలం, ఆయువు, కీర్తి-సంపదలు సమృద్ధిగా కలిగేట్లు వరం ఇచ్చాడు.

అక్కడి నుండి కృష్ణుడు, బలరాముడు బయల్దేరి రాజవీథిలో సాగిపోయారు. తనకు ఎదురుగా వస్తున్న ఒక కుబ్జను చూశాడు. ఆమెది వంకర కలిగిన మరుగుజ్జు ఆకారం. ఆమె ఎవరిని అడిగాడు కృష్ణుడు. తాను కంసుడి పరిచారికనని, పేరు త్రివిక్ర అని, పరిశుద్ధమైన లేపనాలను కూర్చే విద్య తనకు వచ్చని, తనని మహారాజు చాలా మెచ్చుకుంటూడని, కావాలంటే వారు కూడా లేపనాలను పూసుకోవచ్చని జవాబిచ్చింది. ఇలా అని వాటిని ఇచ్చింది. అవి పూసుకుని ఆమెను కరుణించాడు తన స్పర్శతో. అప్పుడామె కుబ్జ రూపాన్ని వదిలి కోమలమైన దేహంతో చక్కటి రూపాన్ని దాల్చింది. తన ఇంటికి రమ్మని కృష్ణుడి ఉత్తరీయాన్ని పట్టి లాగింది. తను అనుకున్న పని పూర్తైన తరువాత వస్తానని మాటిచ్చాడు. అక్కడి నుండి కృష్ణుడు ధనుశ్శాలకు వెళ్లాడు బలరాముడితో. అక్కడ అసాధ్యమైన వింటిని చూసి, దానిని తాకవద్దని కావలివారు వారిస్తున్నప్పటికీ, కృష్ణుడు దాన్ని అవలీలగా ఎత్తి, అల్లెతాడు ఎక్కించి, అలక్ష్యంగా విరిచేశాడు. ఇలా మథురా పట్టణంలో విహరించి తమ విడిదికి పోయారంతా.

ఆ రాత్రి బలరామకృష్ణులు గొల్లవారితో కలిసి భోజనం చేసి, కంసుడి సంగతి తెలిసినవారు కాబట్టి అప్రమత్తంగా గడిపారు. వీరి విషయమంతా కంసుడు ఎప్పటికప్పుడు తెలుసుకుంటూనే వున్నాడు. కంటికి కునుకు లేక కలవరపాటుతో వున్నాడు. దుశ్శకునాలు కనపడసాగాయి. విషం తిన్నట్లుగా, శవాన్ని కౌగలించుకున్నట్లుగా, దిగంబరుడైనట్లుగా, గాడిద మీద ఎక్కినట్లుగా కలగన్నాడు. నిద్ర సరిగ్గా పట్టక ఎప్పుడు తెల్లవారుతుందా అని గడియలు లెక్కపెట్టాడు.

ఇంతలో సూర్యోదయం అయ్యేసరికి చల్లటి గాలి వీచింది. మల్లయుద్ధానికి కంసుడు చెప్పిన విధంగా రంగం సిద్ధమైంది. దాని సమీపంలో ఉన్నతాసనం మీద కంసుడు కూర్చుని, శ్రీకృష్ణుడు ఎప్పుడు వస్తాడోనని, ఎప్పుడు చంపుతాడోనని భయంతో తపించిపోయాడు.

అప్పుడు అక్కడికి వచ్చిన నందుడు మొదలైన గొల్లలు తాము తెచ్చిన కానుకలను రాజైన కంసుడి దగ్గరికి తీసుకునిపోయి, ఇచ్చి, తమకు కేటాయించిన ఆసనాలమీద కూచున్నారు. కాసేపటికి బలరామకృష్ణులు మల్లరంగ స్థల ద్వారం దగ్గరికి ప్రవేశించారు. అక్కడే కువలయాపీడము అనే ఏనుగును చూశారు. దాన్ని వెనక్కు తిప్పి తీసుకుపొమ్మని, లేకపోతే దాన్ని వదిస్తానని మావటి వాడికి చెప్పాడు. వాడు వినకుండా కృష్ణుడి మీదికి పురికొల్పాడు. దాని మీదికి లంఘించిన కృష్ణుడు కాసేపట్లోనే దాని మదాన్ని అణిచాడు. అది అలిసిపోయేట్లు బాధించాడు. అది స్మృతి తప్పి కదలలేక మెదలలేక పడిపోయింది. చివరకు కృష్ణుడు దాని ప్రాణాలను తీసేశాడు. కువలయాపీడాన్ని కృష్ణుడు చంపడంతో కంసుడు చాలా భయపడ్డాడు. పురజనులంతా బలరామకృష్ణులను పొగడసాగారు. అప్పుడు చాణూరుడు కాసేపు మల్ల యుద్ధం చేద్దామా? అని అడిగాడు కృష్ణుడిని. తాను అతడితో పోరాడుతానని, తన అన్న బలరాముడు ముష్టికుడితో పోరాడుతాడని చెప్పాడు. చాణూరుడు, కృష్ణుడు మధ్య మల్ల యుద్ధం మొదలైంది. మరోవైపు బలరాముడు, ముష్టికుడు మధ్య యుద్ధం మొదలైంది. ఏనుగు ఏనుగును, సింహం సింహాన్ని తలపడ్డట్లు పోరాడారు. చాణూరుడు చివరకు శ్రీకృష్ణుడికి లోబడ్డాడు. నేలమీద పడి ప్రాణాలు విడిచాడు. కంసుడి మనస్సు మరింత కలత చెందింది. అటు బలరాముడు ముష్టికుడిని వధించాడు. చాణూర, ముష్టికుల బంధువులందరినీ సంహరించారు ఇద్దరు.

ఇదంతా గమనిస్తున్న కంసుడు పిచ్చెత్తిన వాడిలాగా అరుస్తూ,గోపబాలురను నగరం నుండి వెళ్లగొట్టమని, వసుదేవుడిని చంపమని, అరవసాగాడు. కంసుడిని చంపాలనుకున్న కృష్ణుడు అతడున్న మంచె మీదికి ఎగిరాడు. అది చూసి కంసుడు ఖడ్గాన్ని చేతపట్టాడు. శ్రీకృష్ణుడు కంసుడి జుట్టు పట్టుకుని కింద పడదోశాడు. అతడు ఎలాంటి ప్రతిఘటన లేకుండా మరణించాడు. విరోధంతోనైనా ఎల్లప్పుడూ భగవన్నామ స్మరణ చేస్తుండే కంసుడు తేజోరూపంలో కృష్ణుడిలో ప్రవేశించాడు. ఆ తరువాత ఎదురు తిరిగిన కంసుడి సోదరులను సంహరించాడు కృష్ణుడు. ఏడుస్తున్న కంసుడి భార్యలను ఓదార్చి, చనిపోయినవారికి ఉత్తరక్రియలు చేయించాడు కృష్ణుడు. తల్లిదండ్రులైన దేవకీవసుదేవులను చెర నుండి విడిపించాడు. అన్నతో కలిసి వారికి నమస్కరించాడు.

# కొండమెట్లు ఇదీ (ఒక విజేత) ఆత్మకథ

(గత వారం తరువాయి)



ఉద్యోగపర్వంలో పోలీసు శిక్షణ, అది పూర్తయ్యాక గుంటూరు రూరల్ డిఎస్పీగా జాయిన్ అయినప్పుడు, అది వారి పెళ్లయి ఏడవ రోజు.వివిధ పోలీస్ విభాగాల్లో పనిచేస్తున్న సందర్భంలో టైగర్ నాగేశ్వరరావు ఎన్కౌంటర్, తొలినాళ్ల తెలుగుదేశం, చంద్రబాబు తిరుగుబాటు మొదలైన ముఖ్య ఘట్టాలతో పాటు నాయుడు గారి పెట్ ప్రాజెక్ట్స్ పోలీస్ కళ్యాణమండపం, పోలిస్ ఆసుపత్రి నిర్మాణం పనులు, 1990లో ఐపీఎస్ కు ప్రమోషన్, కోబాన్(%ఖూదీూచీ%) అనే పోలీసు విధానం, %జూూా% (చైల్డ్ అండ్ పోలీస్ ప్రాజెక్టు) %ూూూా% (పోలీస్ అండ్ పబ్లిక్ అసోసియేషన్) హెూమ్స్, ఇండియన్ పోలీస్ మెడల్ అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ద్వారా అందుకోవడం, %ూజూ% (స్టూడెంట్ ట్రాఫిక్ ఎడ్యుకేషన్ ప్రోగ్రాం), జిల్లా స్థాయిలో ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్స్, డి- అడిక్షన్ సెంటర్స్ నడపడం, ఐజీగా ఉన్నప్పుడు అఖిలభారత పోలీస్ బ్యాండ్ పోటీలను మొదటిసారిగా రాష్ట్రంలో నిర్వహించడం, ప్రివెంటివ్ డిటెన్షన్ మీద పుస్తకం రాస్తే అది ఏ.పీ పోలీస్ అకాడమీ ప్రచురించడం మొదలైనవి సర్వీస్ ముఖ్య ఘట్టాలు ఈ అధ్యాయంలో ఉన్నాయి. చివరిగా జాయింట్ డైరెక్టర్ జనరల్ గా చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థకు బదిలీ కావడం, ఆ తర్వాత 2007లో 27 నెలల సర్వీస్ ఉండగానే వీఆర్ఎస్ తీసుకోవడంతో ముగుస్తుంది .

లిపరిశ్రమలి అన్న అధ్యాయంలో తాను ఆర్థికంగా ఎదగడం.. "రిచ్ డాడ్- పూర్ డాడ్" పుస్తకం చదివాకే ఉద్యోగం వదిలి వ్యాపార రంగంలోకి వచ్చి త్రికరణశుద్ధిగా తాను అధ్యయనం చేసిన పుస్తకాల సారాన్ని ప్రాక్టికల్ గా ఆచరణలో పెట్టడం ద్వారా లక్ష రూపాయలు జీతం వచ్చే ఉద్యోగాన్ని వదులుకొని ఐదు లక్షల జీతం పొందే ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ స్థాయికి ఎదిగిన క్రమం ఉంది. పరిశ్రమలు రియల్ ఎస్టేట్ రంగంలో కన్సల్టెన్సీ సర్వీసులు మ్యాన్ పవర్ మేనేజ్మెంట్ మొదలైన రంగాలలో ఆయన ఆరితేరిన విధానం.. చదువుతూ మధ్యలో పక్కన పెట్టగలిగే సాహసం పాఠకులెవరూ చేయలేరు. ఇలాంటి 'గోల్డెన్ రూల్స్' రహస్యాలు- రిపోర్టుల అధ్యయనం సంబంధిత ప్రమ-ఖమైన పుస్తకాలను చదవడం, వ్యాపారంగంలో "నలుగురితో నారాయణ" అనేలా ఉండడం వెనుక రహస్యాలు ఆయనకూ, మనకు అర్థం అవుతాయి.

లికుటుంబంలి అనే అధ్యాయంలో తమ ఇద్దరు కుమారులు విదేశీ ఉన్నత విద్యను అభ్యసించి తిరిగి ఇండియాకు వచ్చి స్వరాష్ట్రం అంటే అప్పటి హైదరాబాదులోనే వ్యాపార, స్టాక్ మార్కెట్ రంగంలో అనుభవజ్ఞులుగా రూపాంతరం చెందినవిధం, ఇద్దరు కోడళ్ళు కూడా ఉద్యోగాల్లో కాకుండా వ్యాపార రంగంలోనే తమ నైపుణ్యాలను సాధించిన వారు కావడం.. అలా కుటుంబం మొత్తం ఒక 'బంగారు కుటుంబం' అని మనకు అనిపిస్తుంది.అటుతర్వాత శ్రీమతి అండ్ శ్రీ నాయుడు గార్లది స్టాక్ మార్కెట్ పై అందె వేసిన చేయి కావడం మొదలైన విషయాలు ఉన్నాయి. స్టాక్ మార్కెట్లో నిలదొక్కుకొని లాభాలు కళ్ల చూడాలంటే ఏ విదేశీ పుస్తకాలనో కాకుండా తెలుగు వాళ్ళు, ఈ అధ్యాయాన్ని చదివితే చాలు, అందులో కీలకమైన వజ్రాలలాంటి అనుభవ పూర్వకమైన మాటలు.. ముఖ్యంగా మన దేశ కాలమాన పరిస్థితులకు అనువైనవి- ఏ బిజినెస్ స్కూల్ కు వెళ్లకుండా.్యాపార మనస్తత్వం కలవాళ్లకు పెద్దబాలశిక్ష లాంటి అధ్యాయం ఇది.

కుటుంబ సభ్యులందరూ కూడా జీవితానికి, వ్యాపార సామర్థ్యాలను పెంచుకునే పుస్తకాలు చదివిన వాళ్లే,. ఇచ్చుపుచ్చుకొని మరీ. అలాంటి వాటిలో-ఇంటలిజెంట్ ఇన్వెస్టర్, థింకింగ్ ఫాస్ట్ అండ్ స్లో, బెస్ట్ వర్డ్స్ ఇన్ బెస్ట్ ఆర్డర్ మొదలైనవి ఉన్నాయి.

లిస్టాక్ మార్కెట్లి అనే అధ్యాయంలో కూడా ఆ రంగంలోని ఎగుడు దిగుళ్లు ఎందులో ఎప్పుడు ఎంత ఇన్వెస్ట్ చేయాలో అర్థం అయ్యేలా తమ అనుభవం ద్వారా రచయిత చెప్పారు. ఇందులో కూడా కొన్ని మంచి పుస్తకాలు గురించి వన్ అప్ న్ వాల్ స్ట్రీట్ లాంటివి ఉన్నాయి.అలాగే ట్రిబుల్ సి-

%జ జ జ, ూచీజ్ ఖీూజూ ఐ×ూమీూచీణ వీఖణ ూజుూూచీ జ=ూఔచీ% అనే సంక్షిప్త నామాల పూర్తి వివరణ చదివి స్టాక్ మార్కెట్ పై అవగాహన ఈ ఆత్మ కథ పుస్తకం ద్వారా పొందడం మనకు ఊహించని బహుమతి.

చివరగా లివిశ్రాంతిలి అన్న అధ్యాయంలో తను వీఆర్ఎస్ తీసుకున్నది ఇంట్లో ఖాళీగా కూర్చోవడానికి కాదు, వచ్చిన పనిని నచ్చిన వారితో చేయడం' ప్రపంచంలోని వింతలు వినోదాలు చూడటం, కుటుంబానికి సమాజానికి వీలైనంత మేలు చేయడానికి, దర్జాగా బతకడానికని కుండబద్దలు కొట్టి చెబుతూ 'నిత్యం ఖాళీగా ఉంటూనే అనునిత్యం బిజీగా ఉండదల్చుకొన్నానని చెప్పారు. నిత్య విద్యార్థికి నిత్యము గెలుపే! అని చెప్పడానికి ఉదాహరణ 'గోల్ఫ్ మై వే 'అన్న పుస్తకాన్ని ఆ ఆటలో తాను పరిణతి సాధించడానికి ఉపయోగపడిందని చెబుతూ తన దిన చర్య 'పక్షుల ఆహ్లాదకర సంగీతాలాపనలతో మొదలై, నిద్రపోయే ముందు ఒక పుస్తకం చదవడం లేక హరిప్రసాద్ చౌరసియ ఫ్లూట్ సంగీతాన్ని వింటూ నిద్రలోకి జారిపోవడం' తన అలవాటుగా చెబుతారు. డబ్బుకి నిద్రకూ పొంతన కుదరదని మనం వింటుంటాం. కానీ అది అబద్ధమని, అదెలాగో ఒక్కొక్క మెట్టు ఎక్కి శిఖరారోహణము శిఖర దర్శనము, స్వామి దర్శనము చేసుకున్న వారిని విజయము, విజయలక్ష్మి ఎలా వరిస్తుందో, అలాగే తృప్తితో కూడిన జీవితాన్ని అనుభవించే వారికి నిద్ర దేవత కూడా ఇలా పిలిస్తే అలా కళ్ళపై వచ్చి వాలుతుందని మనకు అర్థమవుతుంది.

మల్లేశ్వరరావు ఆకుల
79818 72655

# మంచిని పెంచే 'చేదు మాత్రలు'

బాలలు చదువులో చురుగ్గా ఉండాలంటే, ఆటపాటల్లో ముందుండాలి. సాహిత్యం, కళల పట్ల అభిరుచి కలిగి ఉండాలి. అప్పుడే సృజనాత్మకత వెల్లివిరుస్తుంది. బాలలు ఆత్మవిశ్వాసంతో, వ్యక్తిత్వ వికాసంతో భవిష్యత్తుకు వాళ్లే బాటలు వేసుకోగలుగుతారు. సాహిత్య పఠనం ద్వారా పిల్లలు మానవీయ విలువల గురించి తెలుసుకోగలుగుతారు. పిల్లల మానసిక వికాసానికి దోహదపడేలా, పిల్లల సంపూర్ణ మూర్తిమత్వానికి మద్దతు పలికేలా ఉన్న మంచి పుస్తకం కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత దాసరి వెంకటరమణ గారి కలం నుండి జాలువారిన "చేదు మాత్రలు".అమరావతి పబ్లికేషన్ వారు ప్రచురించిన పుస్తకం చిన్నదే అయినా విలువైనది. ఉన్నది పది కథలే అయినా బుద్ధికి పదును పెడతాయి. పిల్లల మనసులను చెడు దారి నుండి సక్రమమైన మార్గానికి మళ్ళిస్తాయి. సమాజ పోకడలను వివరిస్తాయి. 'చేదు మాత్రలు' అనే కథలో భవానిభట్టు తన శిష్యుడితో వస్తుండగా ఒక స్త్రీ తన ఆరేళ్ల కొడుక్కు పాము కరిచిందని, కాపాడమని వేడుకుంటుంది. భవానిభట్టు అప్పటికప్పుడు మంత్రం వేసి మందుల కోసం ఇంటికి రమ్మంటాడు. శిష్యుడు 'మత్రం వేశారు కదా' అనగా 'మంత్రం మనస్సుకు, మందు శరీరానికి' అంటాడు గురువు. 'ఈ మంత్రం మనసులోని భయాన్ని మాత్రమే పోగొడుతుంది. మందు విషానికి విరుగుడుగా పనిచేస్తుందని' చెబుతాడు గురువుగారు. ఈ విషయం అందరికీ తెలియ చేయాలంటే అందరూ చదువుకోవడమే పరిష్కార మార్గం అంటాడు గురువు. పాములన్నీ విషం కాదని కొన్ని పాములు మాత్రమే ప్రమాదకరమైనవని పిల్లలు తెలుసుకుంటారు.'అసంతృప్తి' అనే కథ సున్నితమైన విషయంతో, జమీందారు విశాల హృదయానికి కేశవుడి మనసు పడిన సంఘర్షణతో కథను మలచడం చాలా బాగుంది. కేశవుడు పని కోసం జమీందారు దగ్గరకు వెళితే, ఎంత జీతం కావాలో అడగమనడం, 200 రూపాయలు కేశవుడు అడగడం, ఆయన ఒప్పుకోవడం జరుగుతుంది. ఇంటికి వచ్చి కేశవుడు ఎంత అడిగినా అంత ఇచ్చేవాడు కదా! చాలా తక్కువ అడిగానేమోనని చాలా మదనపడడం, మరుసటి రోజు పనిలోకి వెళితే జమిందారు వద్దనడం, కేశవుడు చాలా సంతోషపడడం, జమీందారుకు కేశవుడు 'ఇకపై ఉద్యోగంలో చేరే వారికి పనిని బట్టి మీరే జీతం నిర్ణయించండి'. అని సలహా ఇవ్వడం, ఇలాంటి సున్నిత మనస్కులు పని దొంగలు కారని గ్రహించి 500 జీతంతో జమీందారు పనిలో పెట్టుకోవడం ఇలా 'అసంతృప్తి' కథను చదివితే సంతృప్తి కలుగుతుంది. 'మారిన మనసు' కథలో శంకరం, భార్యకు తెలియకుండా దొంగతనాలు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తుంటాడు. మార్గ మధ్యలో గుడి ముందు భార్యాభర్తలు కూర్చుని ఉండగా జమీందారు భార్య నగను దొంగ ఎత్తుకెళుతూ కనిపిస్తాడు. శంకరం ఆ నగను చూసి వాడి దగ్గర నుండి లాక్కోవాలని వెంబడించి వాన్ని దొరకబుచ్చుకుంటాడు. అంతలో



అక్కడికి భటులు వచ్చి దొంగను పట్టుకుంటారు. శంకరాన్ని అభినందిస్తాడు జమీందారు. దొరికిన దొంగ స్థానంలో తను ఉంటే భార్య ముందు దొంగగా ముద్రపడే వాడిని కదా! అనుకొని మనసు మార్చుకుంటాడు. జమీందారు మెచ్చుకొని హారాన్ని ఇవ్వబోగా, వద్దని వారించి పని కల్పించమని కోరుతాడు. జమీందారు ఒప్పుకుంటాడు. బలమైన కారణం మనిషిని క్షణాల్లో మార్చివేస్తుందని తెలియజేస్తుందీ కథ.సునిశిత హాస్యం కలగలిసిన కథ 'నిజమే చెప్పాడు'. వరదయ్య బీదా,బిక్కికి అవసరానికి అప్పులు ఇచ్చి అధిక వడ్డీ వసూలు చేసి బాగా సంపాదించాడు. భార్య కోరిక మేరకు ఆవును కొనడానికి సంతకు వెళతాడు. అక్కడ ఒక ఆవును అధిక ధర చెబుతాడు వ్యాపారి. అధిక ధర ఎందుకనగా 'దాన్ని ఎవరికి అమ్మినా తిరిగి తన దగ్గరికే వస్తుందని. దీనిపై ఇలా చాలా సంపాదించాను.సంపాదించింది చాలు. నేను దూర ప్రాంతానికి వెళుతున్నాను. ఈ ఆవును అమ్ముకుంటూ ధనం సంపాదించుకోవచ్చు. అందుకే అధిక ధర అన్నాడు. వరదయ్యకు ఆశ పుట్టింది. కొని ఇంటికి తెచ్చాడు. భార్యాభర్త దండిగా సంపాదించుకోవచ్చు అని రాత్రంతా లెక్కలు వేసుకున్నారు. తెల్లవారి చూస్తే ఆవు కనిపించలేదు. ఇరుగుపొరుగు 'ఇంకెందుకు బాధపడడం వాడు నిజమే చెప్పి అమ్మాడు కదా' అన్నారు. దురాశపడిన వరదయ్యకు తర్వాత ఎక్కడ వెతికినా ఆవు కనిపించలేదు.

## పుస్తకాల తోటలో (68)

డా: అమ్మిన @ 77298 83223

బాల సాహిత్యం రాసేది అధికం "బడిపంతుళ్ళే" అన్న నానుడిని సవరిస్తూ దృష్టిపెడితే ఏదైనా ఎవరికైనా సాధ్యమే అని నిరూపించారు హైదరాబాదుకు చెందిన దంత వైద్యురాలు డాక్టర్ చెరుకుపల్లి హారిక,

తన ఇద్దరు పాపల మనోవికాసానికి అవసరమైన బాలసాహిత్యం చదివిన ప్రేరణతో తన సృజన తన పిల్లలకే పరిమితం చేసుకోకుండా యావత్తు తెలుగు ప్రాంతాల పిల్లలకు పనికి వచ్చేట్టు కథలు రాసిన ఆమె తన ఆలోచన పరిధిని విస్తరించి "వీటో" అనే నవల సైతం రాశారు,

నేటితరం పిల్లలకు అవసరమైన ఆధునిక వైజ్ఞానిక రీతిలో చెప్పిన ఈ "వీటో" నవల పిల్లలందరినీ ఆసక్తిగా చదివించడమే కాదు ఆలోచింపచేస్తుంది కూడా...

15 అధ్యాయాలుగా విభజించిన ఈ బుల్లి నవల ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న చంటి, రవి, నాని, హేమ, అనే ఆత్మీయ మిత్రులతో ఆసక్తికరంగా సాగుతుంది సాంప్రదాయ పునాదులపై సైన్స్ ఫిక్షన్ గా నడుస్తుంది ఈ నవల.

ఈ నవలలో బడి వద్ద తినుబండారాలు అమ్మే "మీనత్త" పాత్ర కీలకం, ఒకరకంగా నవలా రచయిత్రి హారికనే మీనత్త పాత్రగా రూపాంతరం



చెందిందా!? అనిపిస్తుంది నవల ఆశాంతం చదివితే!!

తనకు తెలిసిన సాంకేతిక పరికరాల పరిజ్ఞానంతో తన ఇంటినే గేమింగ్ జోన్ గా తీర్చిదిద్దిన మీనత్త ఆ నలుగురు పిల్లల ఆలోచన రీతిలో ఎలా మార్పు తీసుకురాగలిగింది... అన్నదే ఈ నవలలో సారాంశం.

మీనత్త రూపకల్పన చేసిన సాంకేతిక సాధనం ద్వారా ఈ నలుగురు స్నేహితులు విజ్ఞానంతో కూడిన వినోదయాత్ర చేస్తారు వారికి తెలియని అనేక విషయాలు తెలుసుకోగలుగుతారు,

నలుగురు పిల్లలు ప్రతిభాపరంగా విద్యాపరంగా చాలా తెలివైనవారే..

కానీ అనుసరించే సంస్కారం రీత్యా చాలా వెనకబడి ఉంటారు, వారిలో మార్పు రావాలంటే కేవలం నీతులు చెప్పటం ద్వారా కాక చేతల ద్వారా తీసుకురావాలన్నదే మీనత్త లక్ష్యం,

ఈ నలుగురు స్నేహితులు చాలా తెలివైన వారే కానీ ఆహారం విలువ తెలియని దూబరాగాళ్లు ఎవరికైనా దేనినైనా పొదుపుగా వాడుకోకపోతే తద్వారా ఎన్ని ఇబ్బందులు నష్టాలు వస్తాయో తెలియాలి అంటే ఊరికే మాటల ద్వారా చెప్పడం వల్ల ప్రయోజనం ఉండదు, స్వానుభవం ద్వారానే విషయం పూర్తిగా అర్థమై పరివర్తన కలుగుతుంది అనే సత్యాన్ని ఈ "వీటో" నవల కళ్ళకు కట్టినట్టు చూపిస్తూ... చెబుతుంది,

ఒకరోజు నలుగురు మిత్రులు మీనత్త ఇంటికి చాక్లెట్ల కోసం వెళ్లి ఆమె తయారు చేసిన వినూత్న సాంకేతిక గదిలోకి వెళతారు, అందులో వారు గతంలో ఎప్పుడూ చూడని వింత ప్రాంతాల్లో ఉన్న అనుభూతి పొంది అనంతరం నలుగురు వేరువేరు ప్రాంతాలకు వెళ్లి అక్కడ అనేక ఇబ్బందులు ఎదుర్కొంటారు, అన్నింటిని ధైర్యంతో సమయస్ఫూర్తితో ఎదుర్కొని విహారయాత్రను కాస్త సాహస యాత్ర చేస్తారు. ఇవన్నీ గతంలో ఉన్న జానపద కథల్లోని అంశాలుగా అనిపించిన, అన్ని అత్యాధునిక సాంకేతిక వస్తువులే తప్ప ఎక్కడ ఒంటికొమ్ము రాక్షసుడు, గుహలు, దెయ్యాలు, రాజకుమారులు, రెక్కల గుర్రాలు, ఉండవు, కథ కథనాలు అన్ని నేటి తరం పిల్లలకు బాగా పరిచయం గల వైజ్ఞానిక వస్తువుల ద్వారానే నవల కొనసాగించిన రచయిత్రి హారిక నూతన కాల్పనిక రచనకు దారులు వేశారు అనిపిస్తుంది,

ఎన్నో ఇబ్బందులు పడి తాము నిర్లక్ష్యం చేసి వృధాగా పాడు చేస్తున్న ఆహార పదార్థాలు లేకపోతే ఏ విధంగా ఆకలి బాధలు పడాలో స్వానుభవంతో అర్థం చేసుకున్న నలుగురు దోస్తులు చివరికి "వీటో" అనే అద్దాల గది సాయంగా కలుసుకొని తమ తప్పులు తెలుసుకోవడం ఈ నవల ఇతివృత్తం.

ప్రతిభాగానికి ఆకర్షణీయమైన శీర్షికలతో విసుగు రాకుండా చదివించే చక్కని శైలితో సాగిన ఈ బాలల నవల రచయిత్రి డాక్టర్ హారిక కు ఇది తొలి నవల అయిన నడకలో ఎక్కడ తొట్రుపాటు కనిపించదు, నేటితరం ఆబాల గోపాలాన్ని ఆకర్షించే చక్కని నవల ఇది అందరూ దాచు' కొని' చదవాల్సిందే మరి..!!

వీటో (బాలల నవల), రచన: డాక్టర్ హారిక, పేజీలు:64,ధర:60/-రూ, ప్రతులకు: సెల్:90005 59913.

# బిజినెస్

## 'జన్ ధన్ ఖాతాల్లో రూ.2.75 లక్షల కోట్లు'




హైదరాబాద్: దేశవ్యాప్తంగా జన్ ధన్ ఖాతాల్లో రూ.2.75 లక్షల కోట్లు ఉన్నాయని ఆర్థిక సేవల విభాగం కార్యదర్శి ఎం.నాగరాజు తెలిపారు. ఈ లెక్కన ఒక్కో ఖాతాలో సగటున రూ.4,815లు ఉన్నట్లు అవుతుందన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు రూ.3.67 లక్షల కోట్లు ప్రత్యక్ష నగదు బదిలీ పథకం ద్వారా లబ్ధిదారులకు బదిలీ చేసినట్లు చెప్పారు. అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియాలో శనివారం జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ ఆయన ఈ విషయాలు వెల్లడించారు.

భారతదేశ ఆర్థిక సమ్మిళితత్వ ప్రయాణాన్ని నాగరాజు ఒక 'అద్భుతం'గా అభివర్ణించారు. 2014లో ప్రారంభించిన ప్రధానమంత్రి జన్ ధన్ యోజన పథకం ఈ ప్రయాణంలో కీలక పాత్ర పోషించిందన్నారు. దీనివల్ల దాదాపు 57 కోట్ల మంది బ్యాంకింగ్ వ్యవస్థలోకి వచ్చారన్నారు. 78.2 శాతం జన్ ధన్ ఖాతాలు గ్రామీణ, సెమీ-అర్బన్ ప్రాంతాల్లో ఉన్నాయన్నారు. అలాగే మొత్తం ఖాతాల్లో 50 శాతం మహిళలకు చెందినవని వెల్లడించారు.

## స్విట్జర్లాండ్ యూబీఎస్ లో 10,000 ఉద్యోగాల కోత

UBS

స్విట్జర్లాండ్‌లో అతిపెద్ద బ్యాంకు అయిన యూబీఎస్ రాబోయే మూడేళ్లలో సుమారు 10,000 ఉద్యోగాలను తొలగించే ప్రణాళికను పరిశీలిస్తోందని స్విస్ వార్తాపత్రిక 'సోన్‌టాగ్స్ బ్లిక్' తెలిపింది. 2023లో క్రెడిట్ సూయిస్ విలీనం తర్వాత ఈ భారీ పునర్వ్యవస్థీకరణ ప్రక్రియ జరుగుతోందని పేర్కొంది.

బ్యాంకు వ్యవస్థలో పునరావృత కార్యకలాపాలను తగ్గించడానికి ఈ ఉద్యోగ కోతలు, విలీన ప్రక్రియ ఎంతో తోడ్పడుతాయని అధికారులు భావిస్తున్నారు. అయితే యూబీఎస్ ప్రతినిధులు ఈ 10,000 సంఖ్యను మాత్రం కచ్చితంగా ధ్రువీకరించలేదని గమనించాలి.

క్రెడిట్ సూయిస్ కొనుగోలు (మార్చి 2023) తర్వాత యూబీఎస్ తన కార్యకలాపాలను క్రమబద్ధీకరించడం, సామర్థ్యాన్ని మెరుగుపరచడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ప్రక్రియలో భాగంగా విలీనంకు తక్కువగా ఉద్యోగ కోతలు ఉండేలా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు యూబీఎస్ ప్రతినిధులు చెప్పారు. అయితే ఏదైనా తగ్గింపులు ఉంటే దానికి చాలా కాలం పడుతుందని తెలిపారు. ఈ క్రమంలో తక్షణ తొలగింపుల (లేఆఫ్) సంఖ్యను తగ్గించడానికి బ్యాంకు ప్రాధాన్యత ఇస్తోందన్నారు.

**ఉద్యోగుల సంఖ్యపై ప్రభావం**

2024 చివరి నాటికి యూబీఎస్‌లో సుమారు 1,10,000 మంది ఉద్యోగులు ఉండగా 10,000 కోతలు దాదాపు 9 శాతం తగ్గుదలకు సమానం. ఇప్పటికే బ్యాంక్ 2025 సెప్టెంబర్ చివరి నాటికి ఉద్యోగుల సంఖ్యను 1,04,427కి తగ్గించింది. అంటే, ఈ విలీనం ప్రభావంతో ఇదివరకే సుమారు 15,000 ఉద్యోగాలు తొలగించినట్లు తెలుస్తుంది.

## 12 నుంచి ఐసీఐసీఐ ప్రు ఏఎంసీ ఐపీఓ

ICICI PRUDENTIAL

న్యూఢిల్లీ: ఐసీఐసీఐ అనుబంధ సంస్థ ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ ఏఎంసీ పబ్లిక్ ఇష్యూ (ఐపీఓ) ఈ నెల 12న ప్రారంభమై 16న ముగియనుంది. ఇష్యూ పరిమాణం రూ.10,000 కోట్ల వరకు ఉండొచ్చని అంచనా. ఈ ఇష్యూ పూర్తిగా ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫ్ఎస్) రూపంలో ఉండనుంది. ఓఎఫ్ఎస్‌లో భాగంగా సంస్థ ప్రమోటర్ యూకేకు చెందిన ప్రుడెన్షియల్ కార్పొరేషన్ హోల్డింగ్స్ 10 శాతం వాటాకు సమానమైన 4.89 కోట్ల ఈక్విటీ షేర్లను విక్రయించనుంది. కంపెనీ మార్కెట్ విలువను రూ.1.07 లక్షల కోట్లుగా లెక్కకట్టారు. కాగా ఇష్యూలో భాగంగా ఒక్కో షేరు ధరను రూ.2,061-2,165గా కంపెనీ ఖరారు చేసింది. ఐసీఐసీఐ గ్రూప్ నుంచి మార్కెట్లోకి అడుగుపెడుతున్న ఐదో సంస్థ ఇది. కొత్తగా ఈక్విటీ షేర్లు జారీ లేకపోవటంతో సంస్థకు ఎలాంటి మూలధనం సమకూరే అవకాశం లేదు. ప్రస్తుతం ఐసీఐసీఐ ప్రు ఏఎంసీలో ఐసీఐసీఐ బ్యాంక్‌కు 51 శాతం వాటా ఉండగా ప్రుడెన్షియల్ కార్పొరేషన్‌కు 49 శాతం వాటా ఉంది. ఈ ఐపీఓతో ఐసీఐసీఐ ప్రు.. భారత స్టాక్ మార్కెట్లో లిస్టయిన హెచ్‌డీఎఫ్‌సీ ఏఎంసీ, యూటీఐ ఏఎంసీ, ఆదిత్య బిర్లా సన్‌లైఫ్ ఏఎంసీ, శ్రీరామ్ ఏఎంసీ, నిప్పాన్ ఇండియా ఏఎంసీ సరసన చేరనుంది.

## కస్టమ్స్ సుంకాలనూ సరళీకరిస్తాం



ఢిల్లీ: జీఎస్టీ రేట్ల హేతుబద్ధీకరణ, ఆదాయపు పన్ను రేట్ల కోత అనంతరం మరో కీలక సంస్కరణ దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. కస్టమ్స్ సుంకాలను సరళీకరించనుంది. తమ ప్రభుత్వ తదుపరి అజెండా అదేనని ఇక్కడ జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. 'కస్టమ్స్‌లో విస్తృత మార్పులు అవసరం. కస్టమ్స్ నిబంధనలను పాటించడాన్ని ఒక భారంగా ప్రజలు భావించకూడదంటే.. దాన్ని సరళీకరించాలి. మరింత పారదర్శకతను తీసుకురావాలని ఆమె అభిప్రాయపడ్డారు. కాగా.. రాబోయే బడ్జెట్‌లో కస్టమ్స్ సరళీకరణపై ఒక ప్రకటన వెలువడొచ్చు. ఫిబ్రవరి 1న కేంద్ర ప్రభుత్వం వార్షిక బడ్జెట్‌ను ప్రకటించే అవకాశం ఉంది. ప్రజల చేతిలో మరింత నగదు ఉండేలా చూడటం ద్వారా వినియోగాన్ని పెంచాలనే ఉద్దేశంతో ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో జీఎస్టీ, ఆదాయపు పన్ను రేట్లను ప్రభుత్వం తగ్గించిన సంగతి తెలిసిందే. 'గత రెండేళ్లుగా కస్టమ్స్ సుంకాలను తగ్గించుకుంటూ వస్తున్నాం. అయితే కొన్ని వస్తువుల విషయంలో సుంకాలు కాస్త ఎక్కువగా ఉన్నాయని మేం అనుకుంటున్నాం. వాటిని కూడా తగ్గిస్తాం. ఇప్పుడు నా ముందున్న అతిపెద్ద పని ఇదే' అని మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో దేశ జీడీపీ వృద్ధి 7 శాతం లేదా అంతకుమించి నమోదు కావొచ్చనే ఆశాభావాన్ని ఆమె వ్యక్తం చేశారు.

## ఈపీసీ రంగంలో 2.5 కోట్ల ఉద్యోగాలు 2030 కల్లా



ముంబయి: దేశీయ ఇంజినీరింగ్, ప్రొక్యూర్‌మెంట్, కన్‌స్ట్రక్షన్ (ఈపీసీ) రంగంలో 2030 నాటికి 2.5 కోట్లకు పైగా ఉద్యోగాలు లభించే అవకాశం ఉందని సీఐఈఎల్ హెచ్‌ఆర్ రూపొందించిన 'ఈపీసీ సెక్టార్ టాలెంట్ స్టడీ 2025' నివేదిక వెల్లడించింది. దేశంలో మౌలిక సదుపాయాల వృద్ధి విస్తరిస్తుండటం ఇందుకు మద్దతు ఇస్తుందని పేర్కొంది. దేశంలో ఉద్యోగాల సృష్టిలో అత్యంత కీలకమైన రంగాల్లో ఈపీసీ కూడా ఒకటిగా నిలుస్తుందని తెలిపింది. నివేదిక ప్రకారం.. 2020 నుంచి ఈ రంగంలో నియామక గిరాకీ బలంగా ఉంటుండటంతో 51 శాతం వృద్ధి నమోదైంది. దేశ ఈపీసీ రంగంలోని సంఘటిత, అసంఘటిత రంగాల్లో 8.5 కోట్ల మందికి పైగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పొందారు. ఇందులో అగ్రశ్రేణి సంస్థలు నియమించే ఈపీసీ శ్రామిక శక్తిలో సుమారు 70-80 లక్షల మంది నిపుణులు ఉన్నారు.

## ఏఐతో లేఆఫ్స్ భయాలు..

### ఐబీఎమ్ సీఈఓ కీలక కామెంట్స్

టెక్ రంగంలో కొనసాగుతున్న లేఆఫ్స్ ఐటీ ఉద్యోగులకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయి. ఏఐ వినియోగం పెరగడం ఈ పరిస్థితికి ఓ ప్రధాన కారణమన్న కథనాలు మీడియాలో కనిపిస్తున్నాయి. ఈ అంశంపై ఐబీఎమ్ సంస్థ సీఈఓ అరవింద్ కృష్ణ తాజా ఇంటర్వ్యూలో స్పందించారు

టెక్ రంగంలో లేఆఫ్స్‌కు ప్రధాన కారణం కృత్రిమ మేధ అన్న భావన పొరపాటని ఐబీఎమ్ సీఈఓ అరవింద్ కృష్ణ (Aravind Kr-ishna) స్పష్టం చేశారు. 2020-23 మధ్య కాలంలో కంపెనీలు భారీ స్థాయిలో ఉద్యోగులను నియమించుకున్నాయని అన్నారు. నాటి పరిణామాల ఫలితంగా నేడు దిద్దుబాట్లు చూస్తున్నామని చెప్పారు. ఏఐ ప్రభావం కూడా కొంత ఉందని అంగీకరించారు. అయితే, ఇవి కొత్త సాంకేతికతకు అనుగుణంగా మార్కెట్‌లో జరుగుతున్న మార్పులుగా అభివర్ణించారు. ఈ పరిణామం ఏమీ విపత్తు కాదని తేల్చి చెప్పారు.

'మీరు నాటి లెక్కలను చూస్తే అప్పట్లో భారీగా ఉద్యోగ నియామకాలు జరిగాయి. కరోనా సమయంలో, ఆ మరుసటి ఏడాది నియామకాలు భారీగా పెరిగాయి. కొన్ని కంపెనీల్లో ఉద్యోగుల సంఖ్య 30 శాతం, 40 శాతం, మరికొన్నింటిలో ఏకంగా 100 శాతం మేర పెరిగింది. ఆ తరువాతి కాలంలో డిమాండ్ తగ్గింది. కంపెనీల ప్రాధాన్యతలు మారాయి. ఈ పరిస్థితుల్లో దిద్దుబాట్లు సహజమే. ఏ వ్యాపారమూ పూర్తి సమగ్రమంగా ఉండదు. విస్తరణ పరిమితి దాటినప్పుడు దిద్దుబాట్లు కూడా తప్పవు. మళ్లీ డిమాండ్‌కు, అభివృద్ధికి మధ్య సమతౌల్యం వస్తుంది' అని అన్నారు.



ఏఐ ప్రభావం కూడా కొంత ఉందని ఆయన వివరించారు. రాబోయే రెండు మూడేళ్లల్లో ఏఐ వల్ల అమెరికాలో 10 శాతం వరకూ జాబ్స్ ప్రభావితమవుతాయని అన్నారు. మీడియా వార్తల్లో కనిపిస్తున్నట్టు ప్రళయం ఏమీ రాదని తేల్చి చెప్పారు. ఏఐ ప్రభావం కొన్ని రంగాలపై ఎక్కువగా ఉంటుందని వివరించారు. కృత్రిమ మేధ వల్ల ఉత్పాదకత పెరుగుతుందని, ఉద్యోగ సృష్టి జరుగుతుందని అన్నారు. ఏఐ వినియోగం పెరిగే కొద్దీ ఓవర్‌సైట్, స్ట్రాటజీ, ప్రాడక్ట్ డిజైన్, తదితర విభాగాల్లో అవకాశాలు అందుబాటులోకి వస్తాయన్నారు.

## ఇండిగో సీఈఓ పీటర్ ఎల్బర్స్‌కు షోకాజ్ నోటీసులు..




ఇండిగో విమానయాన సంస్థ ఇటీవల ఎదుర్కొన్న పైలట్ల సంక్షోభం, విమానాల రద్దు వ్యవహారం తీవ్ర సంచలనం సృష్టించడమే కాకుండా, పలు ప్రశ్నలకు దారితీసింది. సాధారణ నిర్లక్ష్యమా లేక దీని వెనుక ఏదైనా కుట్ర కోణం దాగి ఉందా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా, పద్దెనిమిది నెలల క్రితం డీజీసీఏ అదనపు పైలట్ల నియామకాలపై ఆదేశాలు జారీ చేసినా, ఇండిగో ఇప్పటికీ ఆ ఆదేశాలను ఎందుకు పట్టించుకోలేదు?

ఎయిరిండియా, విస్తారా, అకాసా ఎయిర్, స్పైస్‌జెట్ వంటి ఇతర ప్రధాన విమానయాన సంస్థలు పైలట్ల నియామకాలను చేపట్టినప్పటికీ, కేవలం ఇండిగో మాత్రమే ఇంతటి తీవ్రమైన నిర్లక్ష్యం వహించడానికి గల కారణాలపై స్పష్టత రావాల్సి ఉంది. ఈ వ్యవహారం మొత్తం రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భారత పర్యటనలో ఉన్న సమయంలో జరగడం వెనుక ఏదైనా అంతర్జాతీయ రాజకీయ కోణం ఉందా అనే చర్చ కూడా నడుస్తోంది. అంతర్జాతీయంగా భారతదేశ ప్రతిష్ఠను దెబ్బతీయడంలో భాగంగానే ఇదంతా జరిగిందా అన్న అనుమానం తలెత్తుతోంది. ఈ నేపథ్యంలో, పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకున్న పౌర విమానయాన డైరెక్టరేట్ జనరల్ (డీజీసీఏ), ఇండిగో సీఈఓ పీటర్ ఎల్బర్స్‌కు షోకాజ్ నోటీసులు జారీ చేసింది.

ఈ సంక్షోభంపై ఇండిగో సంస్థ అధికారికంగా స్పందిస్తూ, నెట్‌వర్క్‌లో తలెత్తిన అంతరాయాలను పరిష్కరిస్తున్నట్లు ప్రకటించింది. నిన్నటి రోజున నెట్‌వర్క్ అంతరాయాలను అదుపు చేస్తూ 113 గమ్యస్థానాలకు 700 కంటే ఎక్కువ విమానాలను నడిపినట్లు సంస్థ పేర్కొంది. ప్రయాణికులకు జరిగిన అసౌకర్యానికి ఇండిగో మరోమారు క్షమాపణలు కోరింది. తాజా పరిస్థితిని వివరిస్తూ, ప్రస్తుతం తమ నెట్‌వర్క్‌ను 'రీబూట్' చేయడమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తున్నట్లు ఇండిగో స్పష్టం చేసింది. ఈరోజు 1500 కంటే ఎక్కువ విమానాలను నడపనున్నట్లు ప్రకటించింది. దాదాపు 95 శాతంపైగా నెట్‌వర్క్‌ను రీసెట్ చేసినట్లు విమానయాన సంస్థ తెలిపింది. ఈ లెక్కల ప్రకారం చూస్తే, ఇండిగో తన మొత్తం 138 గమ్యస్థానాలకు గానూ 135 ఆపరేట్ చేయగలమని తేల్చి చెప్పింది. ఈ సంక్షోభం నుంచి బయటపడేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నట్లు తెలిపింది.

ఇండిగో తమ కస్టమర్ల నమ్మకాన్ని తిరిగి నిర్మించడానికి కట్టుబడి ఉన్నామని తెలియజేసింది. ఈ కష్టకాలంలో తమకు సహాయం అందిస్తున్న ప్రభుత్వ సంస్థల నుంచి, ఇతర భాగస్వాముల నుంచి నిరంతర మద్దతు కోరుకుంటున్నట్లు సంస్థ ప్రకటించింది. సంక్షోభ సమయంలో తమ కస్టమర్లు, సిబ్బంది చూపిన సహనానికి ఇండిగో హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసింది. విమానాల రద్దు లేదా ఆలస్యం కారణంగా ఇబ్బంది పడిన ప్రయాణికులకు తగిన విధంగా నష్టపరిహారం అందించే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు కూడా సమాచారం.

## చౌకగా గృహ, వాహన రుణాలు..

### తగ్గనున్న ఈఎంఐ భారం

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రెపో రేటును 25 బేసిస్ పాయింట్లు తగ్గించింది. దీంతో రెపో రేటు 5.25% శాతానికి చేరుకుంది. రెపో రేటు తగ్గడంతో గృహ, వాహన రుణాల వడ్డీలు తగ్గనున్నాయి. ఈ ఏడాది ఐదోసారి ఆర్బీఐ రెపో రేటును సవరించింది. అలాగే బ్యాంకులు రుణాల వడ్డీలను మరింత తగ్గించేలా చర్యలు తీసుకోవాలని సూచించింది. గృహ, ఆటో, వ్యక్తిగత రుణగ్రహీతలకు ఆర్బీఐ ఉపశమనం కలిగించిందని నిపుణులు చెబుతున్నారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ద్రవ్య విధాన కమిటీ రెపో రేటు 25 బేసిస్ పాయింట్లు తగ్గించడంతో 5.25 శాతానికి చేరింది. దీంతో హోమ్ లోన్ వడ్డీ రేట్లు కోవిడ్-19 సమయంలో ఉన్న స్థాయికి తగ్గే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. యూనియన్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ ఇండియా, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్రతో సహా అనేక ప్రభుత్వ రంగ బ్యాంకులు ప్రస్తుతం 7.35 శాతం నుంచి హోమ్ లోన్స్ జారీ చేస్తున్నాయి. రెపో రేటు తగ్గింపుతో గృహ రుణాల వడ్డీ రేట్లు 25 బేసిస్ పాయింట్లు తగ్గి 7.1 శాతానికి చేరుకుంటుందని కస్టమర్లు ఆశిస్తున్నారు.

తగ్గనున్న ఈఎంఐ భారం

15 ఏళ్లకు రూ.1 కోటి గృహ రుణం తీసుకుంటే.. 0.25 శాతం బేసిస్ పాయింట్లు తగ్గింపుతో నెలకు దాదాపు రూ.1,440 ఈఎంఐ తగ్గుతుందని విశ్లేషకులు తెలిపారు. బ్యాంకర్ల అంచనాల ప్రకారం.. నూతన హోమ్ లోన్లకు వడ్డీ రేటు 7.1 శాతంగా నిర్ణయిస్తే బెంచ్‌మార్క్‌పై స్ప్రెడ్‌లను సవరించాల్సి ఉంటుందని అంటున్నారు. దీంతో కొత్తగా లోన్ తీసుకునేవారికి ఇప్పటికే లోన్ కలిగిన ఫ్లోటింగ్ రేటు కస్టమర్ల కంటే ఎక్కువ ఈఎంఐ చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు.

ఆర్బీఐ తటస్థ వైఖరిని కొనసాగిస్తూ.. ఓపెన్ మార్కెట్ లో తగినంత డబ్బు ఉంచుతాయని పేర్కొంది. రెపో రేట్ తగ్గింపు చివరి స్థాయి వ్యక్తుల వరకు చేరాలని ఆర్బీఐ ఆదేశించిందన్నారు.



ఆర్బీఐ రూ. 1 ట్రిలియన్ ఓపెన్ మార్కెట్ కొనుగోళ్లు, మూడేళ్ల యూఎస్ డాలర్లు/రూపాయి బై-సెల్ స్వాప్ ప్రణాళికలను ఆవిష్కరించింది. ఇది దాదాపు రూ. 1.45 ట్రిలియన్ లిక్విడిటీ ఉంటుందని నిపుణులు భావిస్తున్నారు. ఆర్థిక వ్యవస్థలో వృద్ధిని ప్రోత్సహించడానికి ఆర్బీఐ రెపో రేటును 25 బేసిస్ పాయింట్లు తగ్గించి 5.25 శాతానికి తగ్గించాలని ఏకగ్రీవంగా నిర్ణయించింది.

## భారీగా తగ్గిన బంగారం ధరలు..



బంగారం ప్రియులకు అదిరే శుభవార్త.. భారీగా తగ్గిన బంగారం ధరలు.. నిన్న పెరిగిన బంగారం ధర నేడు మళ్లీ కాస్త తగ్గింది.. కానీ ఎంత తగ్గినా బంగారు ప్రియులకు మాత్రం కాస్త ఆయోమయంలోనే ఉన్నారు.. బంగారం ధరలు తగ్గింది అనే సంతోషం కన్న మళ్లీ ఎంత పెరుగుతుందో అనే భయమే ఎక్కువగా ఉంది.

బంగారం ధరలు ఇలా..

బంగారం ధరలు స్వల్పంగా తగ్గాయి. శుక్రవారం 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,30,690 కాగా.. శనివారం 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,30,150 వద్ద ఉంది. అలాగే శుక్రవారం 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,19,800 ఉండగా.. నేడు శనివారం 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,19,300 వద్ద పలుకుతోంది. అంటే నేడు 10 గ్రాముల బంగారం పై రూ. 540 తగ్గింది.

హైదరాబాద్‌లో బంగారు ధరలు

హైదరాబాద్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం రూ. 1,30,150 ఉండగా.. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,19,300 వద్ద పలుకుతోంది.

విశాఖపట్నంలో బంగారం ధరలు ఇలా..

వైజాగ్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1,30,150 కాగా.. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1,19,300 వద్ద కొనసాగుతోంది.

విజయవాడలో బంగారం ధరలు..

విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1,30,150 కాగా.. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1,19,300 వద్ద ఉంది.

ఢిల్లీలో బంగారం

ఢిల్లీలో నేడు 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1,30,300 ఉండగా.. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం రూ. 1,19,450 వద్ద పలుకుతోంది.

నేటి సిల్వర్ ధరలు ఇలా..

అబ్బా.. చరిత్రలో కనీ వినీ ఎరుగని అంతా తగ్గింది నేడు సిల్వర్ ధరలు.. ఇంతలా అసలు ఎప్పుడైన తగ్గిందో లేదో.. నేడు సిల్వర్ ధరలు కేజీపై రూ. 100 తగ్గింది. శుక్రవారం కేజీ సిల్వర్ ధర రూ. 1,96,000 కాగా.. నేడు శనివారం వారం కేజీ సిల్వర్ ధర రూ. 1,95,900 వద్ద పలుకుతోంది. కానీ ముంబై, కలకత్తా, ఢిల్లీలో సిల్వర్ ధరలు భారీగా పెరిగాయి.. నేడు ఒక్కరోజు కేజీపై రూ. 3,000 పెరిగింది.. దీంతో నేడు కేజీ సిల్వర్ ధర రూ. 1,90,000 వద్ద పలుకుతోంది.

## భారత ఏఐ మిషన్‌కు అమెజాన్ బలమైన మద్దతు ప్రకటించింది

అమెజాన్, భారత ప్రభుత్వ ఏఐ మిషన్‌కు మద్దతుగా 2030 నాటికి దేశంలో క్లౌడ్ & ఏఐ మౌలిక సదుపాయాలపై మొత్తం $12.7 బిలియన్ పెట్టుబడి పెట్టేందుకు సిద్ధమైందని ప్రకటించింది. ఎడబ్ల్యూఎస్ ఇప్పటికే ఆరోగ్య, విమానయాన, ఫిన్‌టెక్ వంటి రంగాల్లో ఏజెంటిక్ ఏఐ సామర్థ్యాలను అందిస్తోంది. అలాగే ఎడబ్ల్యూఎస్ నైపుణ్య నిర్మాణ, విద్య, పునఃప్రారంభం వంటి కార్యక్రమాల ద్వారా 6.2 మిలియన్ మంది భారతీయులకు శిక్షణ ఇవ్వడం జరిగింది. ఏఐ భారతదేశాన్ని ప్రపంచ సాంకేతిక నాయకత్వ దిశగా తీసుకువెళ్తుందనే విశ్వాసంతో, భాష, అక్షరాస్యత, ప్రాప్యత పరమైన అడ్డంకులను తొలగించే లక్ష్యంతో కంపెనీ ముందుకు సాగుతుంది.

**చిన్న వ్యాపారాలు & విక్రేతల కోసం కొత్త ఏఐ సాధనాలు**

దేశవ్యాప్తంగా ఉన్న 15 మిలియన్ చిన్న వ్యాపారాలను శక్తివంతం చేయడానికి అమెజాన్ విస్తృతమైన ఏఐ సాధనాలను ప్రవేశపెట్టింది. ఏజెంటిక్ ఏఐ ఆధారిత విక్రేత సహాయకుడు విక్రేతల దుకాణ సమాచారాన్ని అర్థం చేసుకుని 24/7 సహాయం చేస్తుంది. నెక్స్-జెన్ సెల్లర్ సెంట్రల్ విక్రేతల అవసరాలను ముందుగానే అంచనా వేసి నిర్ణయాలు తీసుకునేలా చేస్తుంది. జాబితా కోసం కేవలం ఒక ఫోటో లేదా చిన్న వివరణతో నాణ్యమైన ఉత్పత్తి లిస్టింగ్స్ సృష్టించగలదు. క్రియేటివ్ స్టూడియో మరియు వీడియో జనరేటర్ ప్రకటనల తయారీని సులభతరం చేసి చిన్న వ్యాపారాలకు పెద్ద బ్రాండ్ స్థాయి సృష్టి అవకాశాలను అందిస్తున్నాయి.



**విద్యార్థులు & వినియోగదారుల కోసం ఏఐ అనుభవాలు**

అమెజాన్ 2030 నాటికి 4 మిలియన్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఏఐ లిటరసీ, కెరీర్ అవగాహన కార్యక్రమాలు అందించనుంది, ఇది ఎన్ఈపీ 2020 లక్ష్యాలను బలోపేతం చేస్తుంది. వినియోగదారుల కోసం, ఏఐ ఆధారిత షాపింగ్ అనుభవాలు మరింత సులభంగా, తెలివైన రూపంలో అభివృద్ధి చెందుతున్నాయి. రూఫస్ ద్వారా ఉత్పత్తి పోలికలు, ధర చరిత్ర, విజువల్ వివరాలు లభిస్తాయి. లెన్స్ ఏఐ చిత్రాల ద్వారా షాపింగ్‌ను సాధ్యమవ చేస్తుండటీ ఎఆర్ వ్యూ ఇంట్లోనే ఉత్పత్తులను చూడే అవకాశం ఇస్తుంది. ఈ ఏఐ సామర్థ్యాలు భాషా & డిజిటల్ అవరోధాలను తొలగించి కోట్లాది భారతీయుల రోజువారీ షాపింగ్‌ను మరింత సులభతరం చేస్తున్నాయి.

## ఐటీసీ సంగీత్ సమ్మేళనం 2025 గ్రాండ్ విజయంతో ముగిసింది




కోల్‌కతాలో డిసెంబర్ 5 నుంచి 7 వరకు నిర్వహించిన 54వ ఐటీసీ సంగీత్ సమ్మేళనం 2025 అద్భుత విజయంతో ముగిసింది. దేశం నలుమూలల నుంచి సంగీత ప్రియులు, శ్రోతలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని మూడు రోజుల పాటు సాగిన భారతీయ శాస్త్రీయ సంగీత మహోత్సవాన్ని ఆస్వాదించారు. సుందరమైన ఐటీసీ-ఎస్‌ఆర్‌ఏ ప్రాంగణంలో నిర్వహించిన ఈ సమ్మేళనం భారతీయ శాస్త్రీయ సంగీతంలోని ఆత్మస్పర్శకమైన లోతు, భిన్నత్వం మరియు ఆధ్యాత్మికతను ప్రతిబింబిస్తూ మళ్లీ ఒకసారి తన ప్రత్యేకతను చాటుకుంది.

ఈ ఏడాది సమ్మేళనంలో దేశంలోని అగ్రశ్రేణి శాస్త్రీయ సంగీత విద్వాంసులైన పర్వీన్ సుల్తానా, అజోయ్ చక్రవర్తి, ఉల్హాస్ కశల్కర్, అశ్విని భిడే దేశ్‌పాండే, ఉధయగాన శిల్పులు రంజనీ-%గాయత్రి లాంటి ప్రముఖులు ప్రత్యేకమైన ప్రదర్శనలు అందించారు. వాద్య సంగీతంలో కల్యాణ మజుందార్ (సితార్), ప్రొంజల్ భెడే (ఫ్లూట్) మరియు సురేష్ తల్వాల్కర్ ఆధ్వర్యంలో జరిగిన మృదంగ సంకీర్తన ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. అలాగే నయన్ ఘోష్, %ఇషాన్ ఘోష్ వారి శక్తివంతమైన వర్షన్ సెగ్మెంట్, డిసెంబర్ 6న జరిగిన రాత్రంతా సంగీత ప్రవాహం ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. విశిష్ట సంగీతసేవకు గుర్తింపుగా ప్రసిద్ధ గాయని రబీన్ సుల్తానాకు జీవిత సాఫల్య పురస్కారం ప్రకటించడం ఈ సమ్మేళనానికి మరింత ప్రత్యేకతను తీసుకొచ్చింది.

1977లో స్థాపితమైన ఐటీసీ సంగీత్ రీసెర్చ్ అకాడమీ (ఐటీసీ-ఎస్‌ఆర్‌ఏ) హిందుస్థానీ శాస్త్రీయ సంగీత పరిరక్షణ, ప్రచారం కోసం దాదాపు ఐదు దశాబ్దాలుగా అగ్రగామిగా నిలుస్తోంది. గురుకుల పద్ధతిలో విద్య ప్రతిభావంతులైన శిష్యులకు పూర్తి స్కాలర్‌షిప్‌లు, విశిష్ట గురువుల మార్గదర్శకత్వం ఇవ్వనున్న ఈ సంస్థను దేశంలో అత్యంత గౌరవనీయ సంగీత పీఠంగా నిలబెట్టాయి. 2027లో జరగనున్న 50 ఏళ్ల మైలురాయిని దృష్టిలో ఉంచుకుని, ఐటీసీ-ఎస్‌ఆర్‌ఏ సంగీత పరిశోధన, విద్య, ప్రదర్శనలు, దేశవ్యాప్త ఔట్‌రీచ్ కార్యక్రమాల ద్వారా భారతీయ శాస్త్రీయ సంగీత వారసత్వాన్ని మరింత బలోపేతం చేయాలని సంకల్పంతో ముందుకు సాగుతోంది.

## షాప్సీ పండుగ వృద్ధికి చిన్న పట్టణాలే శక్తిగా నిలిచాయి

shopsy by Flipkart

ఈ పండుగ సీజన్‌లో షాప్సీ అత్యధిక వృద్ధిని సాధించగా, టియర్ 2/3/4 పట్టణాలు ప్రధాన డ్రైవింగ్ ఫోర్సుగా నిలిచాయి. వెల్లోర్, ఈస్ట్ గోదావరి, మిద్నాపూర్, చిత్తూరు, భదలపూర్, అగర్తల వంటి నగరాల నుండి భారీ ఆర్డర్లు వచ్చాయి. 18-34 ఏళ్ల వయస్సు గల %+వబ్బ% మరియు మిలీనియల్స్ మొత్తం ఆర్డర్లలో 80% షేర్ అందించడం, డిజిటల్-ఫస్ట్, విలువ-ఆధారిత షాపర్ల ప్రభావాన్ని స్పష్టంగా చూపించింది. 25-34 ఏళ్ల వర్గం 46% తో ముందుండగా, 18-24 వయస్సు వర్గం 34% తో అనుసరించింది.

వినియోగదారుల నమ్మకం, విక్రేతల వృద్ధి %ఆ% పండుగ ట్రెండ్స్

బ్రాండ్‌పై నమ్మకం గణనీయంగా పెరిగి, పండుగ సమయంలో రీపీట్ కస్టమర్ రేటు సాధారణ 86% నుండి 90% కు పెరిగింది. షాప్సీ వైస్ ప్రెసిడెంట్ కపిల్ తిరాని, దేశం నలుమూలల నుండి వచ్చిన ఈ భారీ స్పందనను ప్లాట్‌ఫామ్ యొక్క విలువ-కేంద్రీకృత ఆఫర్ల, స్థానిక విక్రేతలు అందిస్తున్న శక్తివంతమైన మద్దతుతో అనుసంధానించారు. జీరో-కమీషన్ విధానం విక్రేతల విజయాన్ని పెంచి, వినియోగదారులకు మరింత విలువను అందించడానికి సహాయపడిందని తెలిపారు. ఈ పండుగ సీజన్‌లో ఎలక్ట్రానిక్స్ అత్యధిక వృద్ధి సాధించగా, బ్యూటీ, గ్రూమింగ్, మేకప్ కూడా బలమైన డిమాండును నమోదు చేశాయి. గిఫ్టింగ్‌లో డ్రై ఫ్రూట్స్, స్వీట్స్ ఉత్పత్తులు, వింటర్ అవసరాలపై ప్రత్యేక ఆసక్తి కనిపించింది.

ఫ్యాషన్ అధిక్యం %ఆ% భారత్‌లో వేగంగా పెరుగుతున్న హైపర్‌వ్యాల్యూ కామర్స్

మహిళల కోసం సల్వార్ సూట్లు, కుర్తాలు, డ్రెస్సులు, లగేజ్ వంటి ఉత్పత్తులు టాప్-సెల్లర్స్ కాగా, పురుషుల విభాగంలో శాండల్స్, జీన్స్, ఎత్నిక్ వేర్ ప్రధానంగా అధిగించి. అలాగే సాక్స్, టోపీలు, వింటర్ యాక్సెసరీల కొనుగోళ్లు కూడా వేగంగా పెరిగాయి. పండుగ సీజన్ ముగిసే సమయానికి, చిన్న పట్టణాల వినియోగదారుల డిజిటల్ కామర్స్‌ను వేగంగా స్వీకరిస్తూ షాప్సీని భారత్‌లో అత్యంత ప్రభావం పొందిన హైపర్‌వ్యాల్యూ గమ్యస్థానాల్లో ఒకటిగా నిలబెట్టారు. అధిక నమ్మకం, రికార్డు రీపీట్ కొనుగోళ్లు, విభిన్న కేటగిరీలలో బలమైన వృద్ధి ఇవన్నీ షాప్సీ తన చేరికను మరింత విస్తరించి, స్థానిక విక్రేతలను శక్తివంతం చేస్తూ, దేశవ్యాప్తంగా కుటుంబాలకు అందుబాటు ధరల్లో నమ్మదగిన ఎంపికలను అందించడానికి కట్టుబడి ఉన్నదని చూపిస్తున్నాయి.

## ఇంట్లో ఉన్న వెండి అమ్మేస్తున్నారు



బంగారంతో పోటీపడుతూ వెండి ధరలు పెరుగుతున్నాయి. పేదవాని బంగారంగా పేర్గాంచే వెండి ధర కిలోకు రూ.1,83,000 పలుకుతోంది. అందువల్ల ధర తక్కువగా ఉన్నప్పుడు వెండిని కిలోల లెక్కన కొని పెట్టుకున్న వారు, వినియోగించని వెండి రూపాలు-ఆభరణాలు ఉన్నవారు విక్రయిస్తున్నారు.భారీగా పెరిగినందునే వెండి ధర మూడేళ్లలోపే మూడింతలకు పైగా పెరిగింది. 2010కి ముందు కిలో వెండి రూ.30,000 లోపే ఉండేది. తదుపరి 2020లో ధరలు దూసుకెళ్లి, కిలో రూ.70,000 వరకు పెరిగింది. అప్పుడు కూడా కిలో రూ.లక్షకు చేరుతుందనే అంచనాల నేపథ్యంలో, భారీ ఎత్తున వెలువడు కొనుగోళ్లు చేశారు. అయితే ధరలో భారీ దిద్దుబాటు వచ్చి కిలో రూ.40,000 లోపునకు వచ్చింది. 2020 కొవిడ్ పరిణామాల ముందు వరకు ఇదే ధరలున్నాయి. 2020 ఆగస్టు సమయంలో మళ్లీ కిలో వెండి రూ.70,000 సమీపానికి వెళ్లినా, స్వల్ప వ్యవధిలోనే తగ్గింది. 2022 వరకు రూ.55,000 సమీపంలోనే ఉంది. 2023 నుంచి వెండి ధర పెరుగుతూ వచ్చి రూ.80,000 సమీపానికి, 2024లో రూ.95,000కు చేరింది. ఈ ఏడాది ఇప్పటికే కిలో వెండి ధర రూ.లక్షను మించింది. ఉదయం పెరుగుతూ వచ్చి ఇప్పుడు రూ.1.80 లక్షలను మించింది. దీపావళి సమయంలోనూ వెండి ధర ఈ స్థాయిలకు చేరినా, నిలబడలేదు. గత నెలలో రూ.1.50 లక్షల సమీపానికి తగ్గింది. మళ్లీ ఇప్పుడు ధర పెరిగినందునే, గతంలో తక్కువ ధరలో కొనుగోలు చేసిన వారు, విక్రయిస్తున్నారు. గతవారంలోనే 100 టన్నుల వెండి అమ్మకానికి వచ్చిందని ది ఇండియా బులియన్ అండ్ జువెలర్స్ అసోసియేషన్ (ఐబీజేఏ) తెలిపింది. ఇంత భారీ మొత్తంలో వెండి అమ్మకానికి రావడంపై బులియన్ దుకాణదారులు ఆశ్చర్యపోతున్నారు.

సాధారణంగా 10-15 టన్నులు మాత్రమే

ధరలు పెరిగాక పాత బంగారం, వెండి ఆభరణాలు మార్చుకుని, కొత్తవి తీసుకోవడం పెరిగింది. తమ దగ్గర నగదు ఉన్నప్పుడు కొనుగోళ్లు చేసిన మేలిమి వెండి దిమ్మెలను, వినియోగించని వెండి వస్తువులను, ఆభరణాలను తయారీదార్లకు పలువురు విక్రయిస్తుంటారు. ఇలా ప్రతినెలలో సగటున 10-15 టన్నుల పాత వెండి విపణిలోకి వస్తుంటుంది. ఈసారి మాత్రం సాధారణ నెలవారీ సగటుకు 10 రెట్లు అధిక వెండి వారంలోనే అమ్మకానికి వచ్చిందని ఐబీజేఏ జాతీయ కార్యదర్శి సురేంద్ర మెహతా తెలిపారు. లాభాల స్వీకరణకు ఎక్కువమంది ప్రయత్నించడమే ఇందుకు కారణమని వివరించారు. పెళ్లిళ్ల సీజన్, శీతాకాలం విహార యాత్రలకు వెళ్లేందుకు నగదు కోసం.. ఇంట్లో నిల్వ ఉన్న వెండిని, పాత ఆభరణాలను అమ్ముతున్నారని పేర్కొన్నారు. కిలో వెండి రూ.2 లక్షలకు చేరుతుందనే అంచనాలతో కొనుగోలు చేసేవారూ ఉండగా, ఐటీఐఎల్ ధరల దిద్దుబాటును చూస్తూ.. 'వచ్చిన మేరకు లాభాలు పొందుదాం. ధర తగ్గితే కొన్నాళ్ల పాటు వేచి చూడొచ్చు వస్తుంది' అనే భావనతోనే విక్రయిస్తున్నారు.

వెండి ధరలపై ప్రభావం చూపే అంశాలు

వెండి ఉత్పత్తి నేరుగా జరగడం తక్కువ. పసిడి తవ్వకాల్లో భాగంగా వెండినీ ఉత్పత్తి చేస్తుంటారు. ఇవీవేదాంత సీసం, జింక్ తవ్వకాల సమయంలోనూ వెండి లభిస్తుంటుంది. 2025లో చూస్తే గనుల నుంచి వెలికితీసిన వెండి మొత్తం 813 మిలియన్ ఔన్సులు వచ్చింది (ఔన్సు 31.10 గ్రాములు) మాత్రమే. మెక్సికో, రష్యా నుంచి అధికంగా అందుబాటులోకి వచ్చింది. పెరూ, ఇండోనేసియాల్లో ఈ ఉత్పత్తి తగ్గింది. పాత వెండితో కలిపి అంతర్జాతీయంగా 1.022 బిలియన్ ఔన్సుల వెండి అందుబాటులో ఉంటుందని, గిరాకీ 1.117 బిలియన్ ఔన్సులు ఉండొచ్చన్నది మార్కెట్ వర్గాల అంచనా.

## ఓలాలో 1,000 ఉద్యోగాలు

OLA

ఢిల్లీ: ఓలా ఎలక్ట్రిక్ సుమారు 1000 మంది సీనియర్ సర్వీస్ టెక్నీషియన్లు, ప్రత్యేక వృత్తి నిపుణులను నియమించుకునే యత్నాల్లో ఉన్నట్లు తెలుస్తోంది. మల్టీపిటెక్ హైపర్‌సర్వీస్ కార్యక్రమంలో భాగంగా అడుగుపెట్టనున్న నేపథ్యంలో ఈ నియామకాలు చేపట్టనుందని విశ్వసనీయ వర్గాలు చెబుతున్నాయి. విక్రయానంతర సిబ్బందిని గణనీయంగా పెంచుకునేందుకు, సత్వర సేవలను అందించేందుకు ఈ నియామకాలు కంపెనీకి ఉపయోగపడనున్నాయి. ఉద్యోగుల సంఖ్యను పెంచుకోవాలన్న ఉద్దేశంతో కాకుండా.. సత్వర, సమగ్ర వాహన మరమ్మతు సేవలను అందించే లక్ష్యంతో అనుభవజ్ఞులకు, ప్రత్యేక నిపుణులకు ఈ నియామకాల్లో ఓలా ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు ఆ వర్గాలు వెల్లడించాయి. ముఖ్యంగా ఈవీ డయాగ్నోస్టిక్ నిపుణుల దగ్గర నుంచి సర్వీస్ సెంటర్ మేనేజర్లు, వినియోగదార్ల అడ్వయిజర్ల వరకు ఈ నియామకాల్లో ఉండనున్నట్లు తెలిపాయి.




# ఎట్టకేలకు మోడీ సర్కార్ మేల్కొంది



● డిసెంబర్ 10 నాటికి అంతా సెట్ అయ్యే ఛాన్స్! ● కేవలం రెండు సంస్థల గుత్తాధిపత్యంలో దేశీయ విమానయాన రంగం ● ఇలా ఉన్నంత వరకు విమాన ఛార్జీలపై నియంత్రణ ఉండాల్సిందే ● కాంగ్రెస్ నేత చిదంబరం

న్యూఢిల్లీ : ఇండిగో విమాన సేవలకు గత కొద్ది రోజులుగా తీవ్ర అంతరాయం కలిగిన నేపథ్యంలో, మోదీ సర్కార్ విమాన ఛార్జీలపై పరిమితులు విధించింది. దీనిపై కాంగ్రెస్ నేత పి.చిదంబరం ఆదివారం తనదైన శైలిలో విమర్శలు గుప్పించారు. మోదీ సర్కార్ ఆలస్యంగా మేల్కొందని అన్నారు. విమానయాన రంగం కేవలం రెండు సంస్థల గుత్తాధిపత్యంలో లో కొనసాగినంత కాలం ఈ ధరల నియంత్రణ అమలులో ఉండాలని ఆయన డిమాండ్ చేశారు.గత కొద్ది రోజులుగా ఇండిగో విమాన సర్వీసులకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దీనితో వందలాది విమానాలు రద్దు అయ్యాయి. వేలాది మంది ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఈ సంక్షోభం ఇప్పటికీ కొనసాగుతోంది. బహుశా డిసెంబర్ 10 నాటికి అంతా సెట్ కావచ్చని ఇండిగో చెబుతోంది. ఈ నేపథ్యంలోనే మాజీ కేంద్ర ఆర్థిక మంత్రి చిదంబరం ఎక్స్ వేదికగా ఓ పోస్టు పెట్టారు."విమానయాన మంత్రిత్వ శాఖ ఎట్టకేలకు మేల్కొని ఎకానమీ క్లాస్ ఫ్లైట్ టికెట్ల ఛార్జీలపై పరిమితులు విధించింది. అందుకు నేను చాలా సంతోషిస్తున్నాను. అయితే దేశీయ విమానయాన రంగంలో కేవలం రెండు ప్రధాన సంస్థలు మాత్రమే గుత్తాధిపత్యం కొనసాగుతున్న కాలం, ఎకానమీ క్లాస్ ఛార్జీలపై పరిమితులు తప్పనిసరిగా అమలులో ఉండాలి. ఎందుకంటే బలమైన పోటీ లేనప్పుడు, అత్యధిక ప్రజల ప్రయోజనాలను పరిరక్షించడానికి ఉన్న ఏకైక మార్గం ధరల నియంత్రణే." అని మాజీ కేంద్ర ఆర్థిక మంత్రి పి.చిదంబరం, చెప్పారు.

**ప్రభుత్వం ఫెయిల్ అయ్యింది!**

గత కొద్ది రోజులుగా ఇండిగో విమాన సర్వీసులు స్తంభించి పోవడం అనేది ఆ సంస్థ యాజమాన్యం, విమానయాన మంత్రిత్వ శాఖ, డీజీసీఏతో సహా మోదీ ప్రభుత్వపు వైఫల్యాన్ని ఎత్తి చూపుతోందని చిదంబరం వ్యాఖ్యానించారు. 'కొత్త పైలట్ డ్యూటీ టైమ్ రూల్స్ జనవరి 2024లో నోటిఫై అయ్యాయి. కానీ విమానయాన సంస్థలు ఆ నిబంధనలకు అనుగుణంగా తమ కార్యకలాపాలను మార్చుకునేలా ప్రభుత్వం మార్గనిర్దేశం చేయడంలో పూర్తిగా విఫలమైంది. దీనికి విమానయాన మంత్రిత్వ శాఖ, డీజీసీఏ పూర్తిగా బాధ్యత వహించాలి' అని చిదంబరం ఆరోపించారు. "సంక్షోభం మొదలై తీవ్రరూపం దాల్చినప్పుడు, ప్రభుత్వం దిశా నిర్దేశం చేయలేకపోయింది. పూర్తిగా నిస్సహాయంగా ఉండిపోయింది. చివరికి చేతులెత్తేసింది" అని చిదంబరం విమర్శించారు.

**డిసెంబర్ 10 నాటికి అంతా సెట్ అయ్యే ఛాన్స్!**

మరోవైపు ఇండిగో నెట్వర్కు స్థిరీకరించే దిశగా ప్రయత్నాలు ముమ్మరం చేసినట్లు ఇండిగో ఆదివారం తెలిపింది. బహుశా డిసెంబర్ 10 నాటికి అంతా సెట్ అయ్యే అవకాశం ఉందని తెలిపింది. ఆదివారం 1,650 విమానాలను నడుపుతున్నట్లు పేర్కొంది. ఆన్-టైమ్ పనితీరు కూడా 75 శాతం మేర మెరుగుపడిందని తెలిపింది.

**ప్రయాణికులకు తీవ్ర మానసిక క్షోభ :** ఇండిగో సంక్షోభం వల్ల ప్రయాణికులు ఎంతో మానసిక క్షోభకు గురయ్యారని పౌరవిమానయానశాఖ సహాయ మంత్రి మురళీధర్ మొహోల్ అన్నారు. దీనికంతటికీ బాధ్యులు ఎవరో గుర్తించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. బాధ్యులను ఎవరినీ వదిలిపెట్టే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. మరోవైపు రవాణా, పర్యాటకం, సాంస్కృతిక వ్యవహారాల పార్లమెంటరీ స్థాయి సంఘం, సమన్లు జారీ చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# సీఎం పదవిస్తేనే మళ్లీ రాజకీయాల్లోకి



## క్రికెటర్ సిద్ధూ భార్య పంజాబ్ కాంగ్రెస్ మహిళా నేత నవజ్యోత్ కౌర్ వ్యాఖ్యలు

న్యూఢిల్లీ: పంజాబ్ కాంగ్రెస్ మహిళా నేత నవజ్యోత్ కౌర్ తాజాగా సంచలన ప్రకటన చేశారు. ఇది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. 2027లో పంజాబ్ ఎన్నికలు జరుగనున్న తరుణంలో ఆమె చేసిన వ్యాఖ్యలు కలకలం రేపుతున్నాయి. ఆమె వ్యాఖ్యల దరిమిలా రాజకీయ సమీకరణల్లో మార్పులు చోటుచేసుకోబోతున్నాయనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. తన భర్త నవజ్యోత్ సిద్ధూను పంజాబ్ ముఖ్యమంత్రి అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ ప్రకటిస్తే, ఆయన క్రియాశీల రాజకీయాల్లోకి రావడానికి సిద్ధంగా ఉన్నారని నవజ్యోత్ కౌర్ వ్యాఖ్యానించారు. సిద్ధూకు తగిన అవకాశం లభిస్తే రాష్ట్రానికి సేవ చేసేందుకు తిరిగి రాజకీయాల్లోకి అడుగుపెడతారని ఆమె స్పష్టం చేశారు. అయితే పంజాబ్ కాంగ్రెస్లో అంతర్గత కలహాలు తీవ్రంగా ఉన్నాయని, ఐదుగురు నేతలు ముఖ్యమంత్రి పదవి కోసం ప్రయత్నిస్తున్నారని, వారు సిద్ధూ పురోగతిని అడ్డుకోవడానికి ప్రయత్నించే అవకాశం ఉందని నవజ్యోత్ కౌర్ ఆరోపించారు. హైకమాండ్ దీనిని అర్థం చేసుకోవాలని ఆమె కోరారు.సిద్ధూ దృష్టి పంజాబ్ అభివృద్ధిపైనే ఉందని, ఏ పార్టీకి ఇవ్వడానికి మా దగ్గర డబ్బు లేదని, అయితే తాము మంచి ఫలితాలు ఇస్తామని, పంజాబ్ను బంగారు రాష్ట్రంగా మారుస్తామన్నారు. రూ. 500 కోట్ల సూట్కేస్ ఇచ్చేవాడు ముఖ్యమంత్రి అవుతాడనేది మా విధానం కాదని అన్నారు. పంజాబ్ రాజకీయాల్లో డబ్బు పాత్రపై ఆమె పరోక్షంగా విమర్శలు చేశారు. అభివృద్ధి ఆధారిత రాజకీయాలకు సిద్ధూ కట్టుబడి ఉంటారని ఆమె అన్నారు. క్రియాశీల రాజకీయాల నుండి వైదొలిగినప్పటికీ, నవజ్యోత్ సిద్ధూ కాంగ్రెస్ పార్టీతోనూ, పార్టీ కీలక నేత ప్రియాంక గాంధీ వాద్రాతో ఇప్పటికీ సన్నిహిత సంబంధాలను కొనసాగిస్తున్నారని నవజ్యోత్ కౌర్ తెలిపారు. కాగా గత కొంతకాలంగా సిద్ధూ పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనడం లేదు. 2024 లోక్సభ ఎన్నికల సమయంలో కూడా ప్రచారం చేయలేదు. రాజకీయాల నుండి దూరమైన తర్వాత, సిద్ధూ ఐపీఎల్ క్రికెట్ వ్యాఖ్యాతగా వ్యవహరించారు. అలాగే తన అనుభవాలు ప్రేరణాత్మక చర్చలు, జీవనశైలి తదితర విషయాలను తెలియజేస్తూ ఆయన 'నవ్జోత్ సిద్ధూ అఫీషియల్' అనే యూట్యూబ్ ఛానెల్ను ప్రారంభించారు.క్రియాశీల రాజకీయాల నుండి వైదొలిగినప్పటికీ, నవజ్యోత్ సిద్ధూ కాంగ్రెస్ పార్టీతోనూ, పార్టీ కీలక నేత ప్రియాంక గాంధీ వాద్రాతో ఇప్పటికీ సన్నిహిత సంబంధాలను కొనసాగిస్తున్నారని నవజ్యోత్ కౌర్ తెలిపారు. కాగా గత కొంతకాలంగా సిద్ధూ పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనడం లేదు. నవజ్యోత్ కౌర్ చేసిన తాజా ప్రకటన దరిమిలా నవజ్యోత్ సిద్ధూ క్రియాశీల రాజకీయాలకు తిరిగి రావచ్చనే ఊహాగానాలకు బలం చేకూర్చాయి. ముఖ్యమంత్రి అభ్యర్థిగా ఆయనను ప్రకటించడం ద్వారా పంజాబ్లో పార్టీ పరిస్థితిని మెరుగుపర్చాలని ఆమె కాంగ్రెస్ హైకమాండ్కు సంకేతాలు పంపారు. పంజాబ్లో కాంగ్రెస్ పార్టీ తీసుకునే తదుపరి నిర్ణయంపై సిద్ధూ రాజకీయ భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది.

**సిద్ధూ రాజకీయ ప్రయాణం ఇలా..**

నవజ్యోత్ సింగ్ సిద్ధూ ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో ఉన్నారు. ఆయన పంజాబ్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీకి అధ్యక్షుడిగా సేవలందించారు. 2004లో బీజేపీ తరపున అమృత్సర్ నుండి లోక్సభ సభ్యుడిగా ఎన్నికయ్యారు. 2016లో బీజేపీకి రాజీనామా చేసి, 2017లో కాంగ్రెస్ పార్టీలో చేరారు. 2021, జూలై నెలలో పంజాబ్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా నియమితులయ్యారు.2022 మార్చి వరకూ ఆయన ఈ పదవిలో కొనసాగారు.

# గోవా బెల్లీ డ్యాన్స్లో చెలరేగిన మంటలు



గోవా : గోవాలోని ఓ నైట్క్లబ్లో చోటుచేసుకున్న అగ్నిప్రమాదం తీవ్ర విషాదాన్ని మిగిల్చిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో 25 మంది ప్రాణాలు కోల్పోగా అనేకమంది గాయపడ్డారు. 'బాలీవుడ్ బ్యాంగర్ నైట్'లో భాగంగా షోలే సినిమాలోని 'మెహబూబా ఓ మెహబూబా' పాటకు ఓ డ్యాన్సర్ బెల్లీ నృత్యం చేస్తోంది. సంగీత కళాకారులు బ్యాండ్ వాయిస్తుండగా ప్రేక్షకులు ఉత్సాహంగా కేరింతలు కొడుతున్నారు.

ఆ సమయంలోనే అకస్మాత్తుగా సీలింగ్ నుంచి మంటలు మొదలయ్యాయి. దీన్ని సిబ్బంది గమనించినప్పటికీ మొదట అప్రమత్తం అయినట్లు కనిపించలేదు. క్షణాల్లోనే మంటలు పెరగడం, దట్టమైన పొగ అలముకోవడం కనిపించింది. దీంతో మ్యూజిక్ను నిలిపేయడంతోపాటు 'అగ్ని చెలరేగింది' అంటూ అక్కడున్న వారంతా బయటకు వెళ్లిపోయే ప్రయత్నం చేశారు. ఇందుకు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్గా మారింది.

**ప్రమాదానికి కారణమేంటీ..?**

ప్రాథమిక దర్యాప్తు ప్రకారం.. మొదటి అంతస్తులో మంటలు మొదలైనట్లు తెలుస్తోంది. ఆ సమయంలో డ్యాన్స్ ఫ్లోర్లో 100 మంది ఉన్నారని.. చిన్న తలుపులు, ఇరుకు మార్గం ఉండడంతో కస్టమర్లు బయటకు రాలేకపోయారని తెలిసింది. కొంతమంది గ్రౌండ్ఫ్లోర్లో ఉన్న కిచెన్లోకి వెళ్లి అక్కడ చిక్కుకుపోయినట్లు ప్రత్యక్షసాక్షులు వెల్లడించారు. ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ కూడా ఈ విషయాన్ని ధ్రువీకరించారు. అయితే, సిలిండర్ పేలడం వల్లే అగ్ని ప్రమాదం సంభవించిందని రాష్ట్ర పోలీసులు తొలుత పేర్కొన్నప్పటికీ.. డ్యాన్సింగ్ రూమ్లో మంటలు చెలరేగినట్లు ప్రత్యక్షసాక్షులు చెబుతున్నారు.ఉత్తర గోవాలోని అర్పోరాలో ఉన్న 'బర్చ్ బై రోమియో లేన్' నైట్ క్లబ్లో జరిగిన ఈ అగ్నిప్రమాదం పర్యటక నగరాన్ని ఉలిక్కిపడేలా చేసింది. ప్రమాదంలో మరణించిన 25 మందిలో నలుగురు పర్యటకులు, 14 మంది క్లబ్ సిబ్బంది ఉన్నారు. మరో ఏడుగురిని గుర్తించాల్సి ఉంది. మృతుల్లో ఝార?ండ్, అస్సాం, తదితర రాష్ట్రాలకు చెందినవారు ఉన్నట్లు తెలుస్తోంది. గోవా మెడికల్ కాలేజీ ఆసుపత్రిలో మృతదేహాలకు పోస్టుమార్టం నిర్వహించారు.కొంతమంది గ్రౌండ్ఫ్లోర్లో ఉన్న కిచెన్లోకి వెళ్లి అక్కడ చిక్కుకుపోయినట్లు ప్రత్యక్షసాక్షులు వెల్లడించారు. ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ కూడా ఈ విషయాన్ని ధ్రువీకరించారు. అయితే, సిలిండర్ పేలడం వల్లే అగ్ని ప్రమాదం సంభవించిందని రాష్ట్ర పోలీసులు తొలుత పేర్కొన్నప్పటికీ.. అయితే, స్వస్థలాలకు తరలించేందుకు నైట్క్లబ్ యజమాని ఏర్పాట్లు చేయాలని ఝార?ండ్ వాసులు డిమాండ్

# మస్క్ రూ.12,570 కోట్లు ఫైన్



● డిజిటల్ సర్వీసెస్ యాక్ట్ (డీఎస్ఏ) కింద ఈయు జరిమానా

● టెస్లా అధినేత ఎలాన్ మస్క్కు అనూహ్య ఎదురుదెబ్బ

వాషింగ్టన్ : దిగ్గజ పారిశ్రామికవేత్త, టెస్లా అధినేత ఎలాన్ మస్క్కు భారీ షాక్ తగిలింది. ఆయనకు చెందిన సోషల్ మీడియా సంస్థ ఎక్స్కు యూరోపియన్ యూనియన్ (ఈయూ) భారీ జరిమానా విధించింది. ఈయూ ఆన్ లైన్ కంటెంట్ నియమాలను ఉల్లంఘించినందుకు ఎక్స్కు 120 మిలియన్ యూరోలు (భారత కరెన్సీలో సుమారు రూ.12,570 కోట్లు) ఫైన్ వేసింది. డిజిటల్ సర్వీసెస్ యాక్ట్ (డీఎస్ఏ) కింద ఎక్స్కు ఈ ఫైన్ను ఈయూ విధించింది. ఈ చట్టం కింద పడిన తొలి జరిమానా ఇదే కావడం గమనార్హం.

**ఈయూ ఏమందంటే?**

చట్టవిరుద్ధమైన, హానికరమైన కంటెంట్పై ఆన్ లైన్ ప్లాట్ఫారమ్లు తగు చర్యలు తీసుకోవాల్సిన డిజిటల్ సర్వీసెస్ యాక్ట్ సూచిస్తోంది. అయితే డీఎస్ఏ నియమాలను ఎక్స్ ఉల్లంఘించినట్లు తేలడంతో, రెండేళ్ల దర్యాప్తు అనంతరం యూరోపియన్ కమిషన్ శుక్రవారం మస్క్కు చెందిన సంస్థకు జరిమానాను విధించింది. ఇదే విషయంపై ఈయూ టెక్ చీఫ్ హెన్నా విర్కునెన్ స్పందించారు. ఉల్లంఘనల స్వభావం, ప్రభావితమైన ఈయూ వినియోగదారుల సంఖ్య ఆధారంగా జరిమానాను విధించామని తెలిపారు."మేము అత్యధిక జరిమానాలు విధించడానికి లేము. మా డిజిటల్ చట్టం అమలును నిర్ధారించుకోవడానికి ఉన్నాము. మా డీఎస్ఏ నియమాలను పాటిస్తే జరిమానా పడదు. డిజిటల్ సర్వీసెస్ యాక్ట్ను సోషల్ మీడియా ప్లాట్ ఫారమ్స్ పాటించాల్సిందే. అది చాలా సులభమైన విషయం. డీఎస్ఏకి సెన్సార్ షిప్తో ఎటువంటి సంబంధం లేదు. " అని ఈయూ టెక్ చీఫ్ హెన్నా విర్కునెన్ స్పష్టం చేశారు.చట్టవిరుద్ధమైన కంటెంట్, తప్పుడు సమాచారాన్ని నియంత్రించడానికి ఉద్దేశించిన కీలక చట్టాన్ని ఈయూ కొన్నాళ్ల క్రితం తీసుకొచ్చింది. అదే డిజిటల్ సర్వీసెస్ యాక్ట్ (డీఎస్ఏ). దాన్నే బ్లాక్ సోషల్ మీడియా చట్టం అని కూడా అంటారు. యూరోపియన్ వినియోగదారుల గోప్యత, వారి సైట్లలో హానికరమైన, చట్టవిరుద్ధమైన కంటెంట్ను నిలువరించడానికి సోషల్ మీడియా ప్లాట్ ఫామ్లు బాధ్యత వహించాలని ఆ యాక్ట్లో ఉంది. దీన్ని ఉల్లంఘించినందుకే ఎలాన్ మస్క్కు చెందిన ఎక్స్కు ఈయూ తాజాగా 120 మిలియన్ యూరోల జరిమానా విధించింది. అయితే ఈ నిర్ణయంపై అమెరికా ఎలా స్పందిస్తుందో వేచి చూడాలి. ఎందుకంటే గతంలో డిజిటల్ సర్వీసెస్ యాక్ట్ను ట్రంప్ పరిపాలనా యంత్రాంగం తీవ్రంగా వ్యతిరేకించింది. అంతేకాకుండా ఒక అడుగు ముందుకేసి విమర్శలు సైతం గుప్పించింది.27 దేశాల కూటమికి చెందిన డిజిటల్ సర్వీసెస్ యాక్ట్ కింద రెండు సంవత్సరాల క్రితం అంటే 2023లో ఎక్స్పై దర్యాప్తు చేపట్టింది. డీఎస్ఏ చట్టంను అనుసరించి ఎక్స్ మూడు వేర్వేరు ఉల్లంఘనలకు పాల్పడినందున జరిమానా విధించినట్లు యూరోపియన్ కమిషన్ వెల్లడించింది. ఎక్స్ నీలి రంగు చెక్ మార్కులు, వాటి మోసపూరిత డిజైన్ కారణంగా నిబంధనలను ఉల్లంఘించిందని పేర్కొంది. ఇది వినియోగదారులను మోసగించేందుకు, గందరగోళానికి గురి చేసిందని స్పష్టం చేసింది. ఎక్స్ ప్రకటన డేటా బేస్ అవసరాలను కూడా తీర్చలేకపోయిందని, పరిశోధకుల పబ్లిక్ డేటాను యాక్సెస్ చేసేందుకు వీలు కల్పించిందని ఆరోపించింది. డిజిటల్ సర్వీసెస్ యాక్ట్ వినియోగదారులను రక్షిస్తుందని స్పష్టం చేసింది.

**ఆస్ట్రేలియా సైతం మస్క్కు షాక్**

ఎలాన్ మస్క్కు చెందిన సోషల్ మీడియా ప్లాట్ ఫారమ్ ఎక్స్కు కొన్నాళ్ల క్రితం ఆస్ట్రేలియన్ రెగ్యులేటర్ భారీ ఫైన్ విధించింది. సామాజిక మాధ్యమాల్లో చిన్నారుల లైంగిక వేధింపుల నిరోధానికి ఎక్స్ సహకరించడం లేదని ఆస్ట్రేలియన్ రెగ్యులేటర్ ఆగ్రహం వ్యక్తం చేసింది. సదరు సామాజిక మాధ్యమానికి 6,10,500 ఆస్ట్రేలియా డాలర్లు (భారతీయ కరెన్సీలో దాదాపు రూ.3.21 కోట్లు) జరిమానా విధించింది.

# వారిది వ్యూహాత్మక వివేకం

## రక్షణ దళాలపై రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ ప్రశంసలు



లేహ్: పహల్గామ్ ఉగ్ర దాడికి ప్రతిస్పందనగా గత మే నెలలో భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'లో భారత సాయుధ దళాల క్రమశిక్షణ, సంయమనంతో కూడిన ప్రవర్తనను రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్ మెచ్చుకున్నారు. ఆదివారం లేహ్(లడఖ్)లో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ 'ఆపరేషన్ సింధూర్' సమయంలో దళాలకు.. దాడులను మరింత తీవ్రతరం చేయగలిగే శక్తి ఉన్నప్పటికీ, వారు ఉద్రిక్తతలను పెంచకుండా, ఉగ్రవాద ముప్పును సమర్థవంతంగా తటస్థీకరిస్తూ, సంయమనాన్ని ఎంచుకున్నారన్నారు. ఈ విధంగా వారు శౌర్యం, వ్యూహాత్మక వివేకం రెండింటినీ ప్రదర్శించారని సింగ్ స్పష్టం చేశారు.ఆపరేషన్ సిందూర్లో సాయుధ దళాలు, పౌర పరిపాలన, సరిహద్దు ప్రాంతాలలో.. ముఖ్యంగా లడఖ్లోని పౌరుల మధ్య అద్భుతమైన సమన్వయాన్ని రాజ్నాథ్ సింగ్ కొనియాడారు. ఇది భారతదేశ ఐక్యతను గుర్తు చేస్తుందన్నారు. ఇటువంటి సమయంలో స్థానిక సమాజాల మద్దతు కీలకమని, ఈ సమన్వయమే మనకు ప్రత్యేక గుర్తింపును ఇస్తుందన్నారు. ప్రభుత్వం, సాయుధ దళాలు, పౌరుల మధ్య ఐక్యతను బలోపేతం చేయడం ద్వారా సైన్యం ఈ బంధాన్ని కొనసాగించాలని ఆయన ఉద్ఘాటించారు.ఆపరేషన్ సిందూర్ విజయానికి సరిహద్దు ప్రాంతాలలో మెరుగైన కనెక్టివిటీ, మౌలిక సదుపాయాలు కూడా ఒక కారణమని రక్షణ మంత్రి తెలిపారు. కనెక్టివిటీ రోడ్లు, కమ్యూనికేషన్ వ్యవస్థలు, రియల్-టైమ్ నిఘా, ఉపగ్రహ మద్దతు, జాతీయ భద్రతకు వెన్నెముకగా ఉండే లాజిస్టిక్స్ నెట్వర్కు ఆపరేషన్ సింధూర్ను సక్సెస్ చేశాయన్నారు.

# కొనసాగుతున్న ట్రావెల్ కష్టాలు




## ప్రత్యామ్నాయంగా సోమవారం ప్రత్యేక రైళ్లు

న్యూఢిల్లీ: ఇండిగో సంక్షోభం ఆరో రోజైన ఆదివారంనాడు కూడా కొనసాగుతుండటం, 650 విమానాలు రద్దుకావడంతో దేశవ్యాప్తంగా వేలాది మంది ప్రయాణికులు పలు విమానాశ్రయాల్లో చిక్కుకుపోయారు. బాధిత ప్రయాణికులకు ఆదు కునేందుకు ఇండియన్ రైల్వే రంగంలోకి దిగింది. అత్యవసర చర్యలు చేపట్టింది. అత్యధికంగా డిమాండ్ ఉన్న రూట్లలో ప్రత్యేక రైళ్లను నడపనుంది. ప్రత్యేక రైళ్లు సాధ్యంకాని రూట్లలో ప్రస్తుతం ఉన్న రైళ్లకు అదనపు కోచ్లను చేర్చనుంది. ఇందులో భాగంగా సోమవారంనాడు పలు రూట్లలో ప్రత్యేక రైళ్ల సేవలను అందిస్తున్నట్టు ఈశాన్య సరిహద్దు రైల్వే ప్రకటించింది. డిబ్రూగఢ్-న్యూఢిల్లీ ప్రత్యేక రైలు వివిధ రూట్లలో పలు క్లాసులకు అదనపు బోగీలను చేరుస్తున్నట్టు ఎన్ఎఫ్ఆర్ సీపీఆర్ఓ కపింజల్ కిషోర్ శర్మ తెలిపారు. ఇండిగో విమానాల రద్దు దృష్ట్యా ఈ చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు. సోమవారంనాడు రెండు ప్రత్యేక రైళ్లు నడుపుతున్నామని, ఒక రైలు డిబ్రూగఢ్ నుంచి న్యూఢిల్లీ వరకూ, మరో రైలు గౌహతి నుంచి హౌరా వరకూ వెళ్తుందని చెప్పారు. దీనికి అదనంగా ప్రయాణికుల రద్దీని తగ్గించేందుకు 18 వేర్వేరు రైళ్లను నడుపుతున్నామని చెప్పారు. వివిధ సెక్టార్లలో ఈ రైళ్లు నడుస్తాయని అన్నారు. ఈ ప్రత్యేక రైళ్ల గురించి మరింత సమాచారం కోసం సమీపంలోని రైల్వే స్టేషన్లను కానీ ఇండియన్ రైల్వే హెల్ప్లైన్ నంబర్ 139కు కానీ ఫోన్ చేయవచ్చు. ఏ ట్రైన్కు అదనపు బోగీలను చేర్చారనే సమాచారం కూడా తెలుసుకోవచ్చు.

89 ప్రత్యేక రైళ్లు : కాగా, రాబోయే మూడు రోజుల్లో అన్ని జోన్లలో 89 ప్రత్యేక రైళ్లు నడుపుతున్నట్టు భారతీయ రైల్వే ఒక ప్రకటనలో తెలిపింది. న్యూఢిల్లీ, ముంబై, చెన్నై, బెంగళూరు, పాట్నా, హౌరా తదితర ప్రధాన నగరాల్లోని రైళ్ల రద్దీ పరిస్థితిని విశ్లేషించిన రైల్వే మంత్రిత్వ శాఖ ఈ సత్వర చర్యలు తీసుకుంది. సెంట్రల్ రైల్వే 14, నార్తర్న్ రైల్వే 10 ప్రత్యేక కూడా కొనసాగుతుండటం, 650 విమానాలు రద్దుకావడంతో దేశవ్యాప్తంగా వేలాది మంది ప్రయాణికులు పలు విమానాశ్రయాల్లో చిక్కుకుపోయారు. బాధిత ప్రయాణికులకు ఆదు కునేందుకు ఇండియన్ రైల్వే రంగంలోకి దిగింది. అత్యవసర చర్యలు చేపట్టింది. అత్యధికంగా డిమాండ్ ఉన్న రూట్లలో ప్రత్యేక రైళ్లను నడపనుంది. ప్రత్యేక రైళ్లు సాధ్యంకాని రూట్లలో ప్రస్తుతం ఉన్న రైళ్లకు అదనపు కోచ్లను చేర్చనుంది. ఇందులో భాగంగా సోమవారంనాడు పలు రూట్లలో ప్రత్యేక రైళ్ల సేవలను అందిస్తున్నట్టు ఈశాన్య సరిహద్దు రైల్వే ప్రకటించింది.

డిబ్రూగఢ్-న్యూఢిల్లీ ప్రత్యేక రైలు వివిధ రూట్లలో పలు క్లాసులకు అదనపు బోగీలను చేరుస్తున్నట్టు ఎన్ఎఫ్ఆర్ సీపీఆర్ఓ కపింజల్ కిషోర్ శర్మ తెలిపారు. ఇండిగో విమానాల రద్దు దృష్ట్యా ఈ చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు. సోమవారంనాడు రెండు ప్రత్యేక రైళ్లు నడుపుతున్నామని, ఒక రైలు డిబ్రూగఢ్ నుంచి న్యూఢిల్లీ వరకూ, మరో రైలు గౌహతి నుంచి హౌరా వరకూ వెళ్తుందని చెప్పారు. రైళ్లను నడిపేందుకు ప్లాన్ చేసింది. పరిస్థితులను సమీక్షించి అవసరమైతే మరిన్ని రైళ్లను కూడా నడపనుంది. ఇతర జోన్లు కూడా తమ షెడ్యూల్తో పాటు ప్రత్యేక రైళ్లకు సంబంధించి నోటిఫికేషన్లు జారీచేశాయి.

## నేడు పార్లమెంట్లో వందేమాతరంపై

# సుదీర్ఘ చర్చ

●పార్లమెంట్లో - 10 గంటలకు కేటాయింపు

●చర్చ ప్రారంభించనున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ

● చర్చలో ప్రసంగానికి తెలంగాణ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డికి చాన్స్



న్యూఢిల్లీ: పార్లమెంటు శీతాకాల సమావేశాల వేళ సోమవారం (డిసెంబరు 8న) లోక్సభలో జాతీయ గేయం వందేమాతరంపై ప్రత్యేక చర్చ జరగనుంది. వందేమాతరం 150వ వార్షికోత్సవాలను పురస్కరించుకొని ఈ చర్చను మధ్యాహ్నం 12 గంటలకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రారంభించనున్నారు. ఈ అంశంపై సభను ఉద్దేశించి ఆయన సుదీర్ఘ ప్రసంగం చేయనున్నారు. ఈ ప్రత్యేక చర్చను ముగించే ప్రసంగాన్ని రక్షణమంత్రి రాజ్నాథ్ సింగ్ చేస్తారు. వందేమాతరంపై లోక్సభలో చర్చ కోసం మొత్తం 10 గంటల సమయాన్ని కేటాయించారు. ఇందులో 3 గంటల సమయాన్ని అధికార ఎన్డీఏ కూటమికి కేటాయించడం గమనార్హం. లోక్సభలో ప్రత్యేక చర్చ సందర్భంగా వందేమాతరంతో ముడిపడిన కీలకమైన చారిత్రక విశేషాలు ప్రస్తావనకు వచ్చే అవకాశం ఉంది. వందేమాతరంపై లోక్సభలో జరిగే ప్రత్యేక చర్చలో కాంగ్రెస్ తరపున 8 మంది ఎంపీలు ప్రసంగించనున్నారు. ఈ జాబితాలో గౌరవ్ గొగోయ్ (విపక్ష ఉపనేత), ప్రియాంకాగాంధీ, దీపేందర్ హుడా, బిమల్ అకోయిజం, ప్రణితి షిండే, ప్రశాంత్ పడోల్, చామల కిరణ్ కుమార్ రెడ్డి, జ్యోత్స్న మహంత్ ఉన్నారు.

**రాజ్యసభలోనూ వందేమాతరంపై చర్చ :** వందేమాతరంపై మంగళవారం రోజు (డిసెంబరు 9న) రాజ్యసభలోనూ ప్రత్యేక చర్చ జరగనుంది. ఈ చర్చను కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రారంభించే అవకాశాలు ఉన్నాయి. ఆయన తర్వాత కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి, రాజ్యసభ అధికార పక్షం నేత జేపీ నడ్డా ప్రసంగిస్తారు. డిసెంబరు 1న మొదలైన పార్లమెంటు శీతాకాల సమావేశాలు డిసెంబరు 19 వరకు కొనసాగుతాయి. వందేమాతరం 150 వసంతాలను పూర్తి చేసుకున్న సందర్భంగా, ఆ జాతీయ గేయం స్మారకోత్సవాలను ప్రధానమంత్రి నరేంద్రమోదీ నవంబరు 7న దిల్లీలో ప్రారంభించారు. బంకిమ్ చంద్ర ఛటర్జీ రచించిన వందేమాతర గేయం తొలిసారిగా 1875 సంవత్సరం నవంబరు 7న 'బంగ దర్శన్' అనే సాహిత్య పత్రికలో ప్రచురితమైంది. అనంతరం ఆ గేయాన్ని తన నవల 'ఆనంద్ మఠ్'లో బంకిమ్ చంద్ర ఛటర్జీ చేర్చారు. ఈ నవల 1882లో ప్రచురితమైంది. వందేమాతరం గేయాన్ని సంగీతపరంగా స్వరపర్చిన వ్యక్తి జాదూనాథ్ భట్టాచార్య. 1896లో కోల్కతాలో జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ సమావేశం వేదికగా తొలిసారిగా వందేమాతర గేయాన్ని రవీంద్రనాథ్ ఠాగూర్ ఆలపించారు. దీంతో ఆ గేయానికి ప్రజల్లో క్రేజ్ పెరిగింది. తదుపరిగా భారత స్వాతంత్ర్య ఉద్యమంలో వందేమాతరం కీలక భాగంగా మారింది. దేశ ప్రజల్లో దేశభక్తిని రగిల్చే మహత్తర అస్త్రంగా అవతరించింది.

**మంగళ, బుధవారాల్లో చర్చించే కీలక అంశాలు ఇవే!**

మంగళ, బుధవారాల్లో లోక్సభలో పలు కీలక అంశాలపై చర్చ జరగనుంది. ఈ జాబితాలో ఎన్నికల సంస్కరణలు, ఓటర్ల జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ వంటి టాపిక్స్ ఉన్నాయి. ఎన్నికల సంస్కరణలపై బుధ, గురువారాల్లో రాజ్యసభలో చర్చ జరగనుంది. బిహార్లో సరిగ్గా అసెంబ్లీ ఎన్నికలకు ముందు నిర్వహించిన ఎస్ఐఆర్పై విపక్ష ఇండియా కూటమిలోని పార్టీలు ప్రధానంగా మాట్లాడే అవకాశాలు ఉన్నాయి. ఆ ప్రక్రియలో తాము గుర్తించిన లోపాలను లోక్సభలో ప్రస్తావించే ఛాన్స్ ఉంది.

**బిల్లులపై ఓటింగ్లో ఎంపీలకు స్వేచ్ఛ ఉండాలి :** కాంగ్రెస్ "బిల్లులు, తీర్మానాలపై పార్లమెంటులో ఓటింగ్ జరిగే సమయంలో స్వేచ్ఛగా, ఇష్టానుసారంగా ఓట్లు వేసుకునే అవకాశం ఎంపీలకు ఉండాలి. కాంగ్రెస్ పార్టీ ఇదే కోరుకుంటోంది. ఈ పార్లమెంటు సమావేశాల్లో నేను ప్రతిపాదించిన ప్రైవేటు మెంబర్ బిల్లులో ఇదే అంశం ఉంది. ప్రస్తుతం పార్టీలు ఎంపీలకు విప్ జారీ చేసి, తమకే ఓట్లు వేయించుకుంటున్నాయి. ఒకవేళ ఎవరైనా ఎంపీ మరోపార్టీకి ఓటు వేస్తే పార్టీ ఫిరాయింపునకు పాల్పడినట్లు పరిగణిస్తున్నారు. ఇలా జరగకుండా, ఎంపీలపై చర్యలు తీసుకోకుండా పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టంలో సవరణలు చేయాలి" అని కాంగ్రెస్ లోక్సభ ఎంపీ మనీశ్ తివారీ పేర్కొన్నారు.

# మరోసారి బద్ధలైన కిలౌయా అగ్నిపర్వతం



లాస్ ఏంజెల్స్: హవాయిలోని కిలౌయా అగ్నిపర్వతం మరోసారి విస్ఫోటనం చెందింది. అగ్నిపర్వతం నుంచి భారీ ఎత్తున లావా ఎగిసిపడుతోంది. 100 అడుగుల ఎత్తు వరకు లావా చిమ్ముతోంది. ప్రపంచంలో అత్యంత క్రియాశీల అగ్నిపర్వతాలలో ఒకటైన కిలౌయా విస్ఫోటనం.. ఏడాది క్రితం (2024 డిసెంబర్ 23న ప్రారంభమైంది. ఇప్పటి వరకు కిలోవేయ అగ్నిపర్వతం 38 సార్లు బద్ధలైంది. ఉత్తర వాయువ్య భాగం నుంచి ప్రస్తుతం సుమారు 50-100 అడుగులు(15-30 మీటర్లు) ఎత్తులో నిరంతర లావా ఎగసిపడతోందని యూఎస్ జియోలాజికల్ సర్వీసెస్ హవాయియన్ వల్కానో అబ్జర్వేటరీ ఒక ప్రకటనలో వెల్లడించింది. అగ్నిపర్వత వాయువు, బూడిద వల్ల స్థానిక విమానాశ్రయాలు ప్రభావితమయ్యే అవకాశం లేదని అధికారులు పేర్కొన్నారు.

# క్రిస్మస్ సందడి షురూ!

లండన్: ప్రపంచమంతా క్రిస్మస్ సంబరాలకు సిద్ధమవుతోంది. షాపింగ్ సెంటర్లు, వీధులు, ఇళ్లు క్రిస్మస్ లైట్లు, అలంకరణలు పండుగ థీమ్లతో మెరిసిపోతున్నాయి. ఇదే సమయంలో బ్రిటన్ దేశాధినేత, కామన్వెల్త్ దేశాల అధిపతి కింగ్ చార్లెస్ అతని సతీమణి క్వీన్ కెమిల్లాలు తమ 2025 అధికారిక క్రిస్మస్ కార్డును విడుదల చేసి, పండుగ సీజన్ ప్రారంభాన్ని ప్రకటించారు.ఈ కార్డులో క్రిస్మస్ నేపథ్యానికి బదులుగా, ఈ జంట ఇటీవల ఇటలీ సందర్శన సందర్భంగా తీసిన ఫొటో ఉంది. ఇది ఫొటోగ్రాఫర్ క్రిస్ జాక్సన్ తీసిన ఈ చిత్రం. రోమ్లోని విల్లా వోల్కోన్స్కీలో కింగ్ చార్లెస్ (77), క్వీన్ కెమిల్లా (78)లు ప్రశాంత వదనంతో ఈ ఫొటోలో కనిపిస్తున్నారు. గత ఏప్రిల్లో వారి 20వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా ఈ ఫొటో తీశారు. ఈ ఫొటోలో క్వీన్ కెమిల్లా.. అన్నా వాలెంటైన్ రూపొందించిన తెలుపు,లేత గోధుమ రంగు కోటు ధరించి కనిపిస్తుండగా, కింగ్ చార్లెస్ నీలిరంగు చారల సూట్లో హుందాగా కనిపిస్తున్నారు. కార్డు లోపల ఈ జంట తమ హృదయపూర్వక సందేశాన్ని 'మీకు హ్యాపీ క్రిస్మస్.. నూతన సంవత్సర శుభాకాంక్షలు' అని తెలియజేస్తూ సంతకాలు చేశారు.2005లో వివాహం చేసుకున్న ఈ రాజ దంపతులు, తమ 20 ఏళ్ల బంధాన్ని ఇటలీలో జరుపుకున్నారు.




# "డ్రగ్స్ వద్దు బ్రో సైకిల్ తొక్కు బ్రో"

- డ్రగ్స్ జీవితాన్నాని నాశనం చేస్తాయి
- ఈగల్ ఐజి ఆకే రవి కృష్ణ
- అవగాహన కార్యక్రమం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : జీవితం చాలా అమూల్యమైనదని, మాదకద్రవ్యాలు (డ్రగ్స్) తీసుకుంటే అమూల్యమైన జీవితం నాశనం అవుతుందని ఈగల్ ఐజి ఆకే రవి కృష్ణ హెచ్చరించారు. ఆదివారం అడవి తక్కెలపాడు లోని టిడ్కో గృహ సముదాయం సమీపంలో "ఫిట్ ఇండియా" కార్యక్రమ స్ఫూర్తితో మాదక ద్రవ్య సమాజ నిర్మాణమే "సంకల్పం (గుంటూరు జిల్లా పోలీస్)" గా మాదక ద్రవ్యాల వినియోగం వలన కలిగే దుష్ప్రభావాల గురించి ప్రజల్లో అవగాహన కల్పించడానికి "డ్రగ్స్ వద్దు బ్రో – సైకిల్ తొక్కు బ్రో (ఈగల్)" అనే సైకిల్ ర్యాలీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈగల్ ఐజి ఆకే రవి కృష్ణ, జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్, నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు పాల్గొన్నారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు, అరికట్టడానికి అమల్లో ఉన్న కఠిన చట్టాలను తెలియజేస్తూ రూపొందించిన ప్లే కార్డులు, స్లోగన్లు, పాటలు ప్రదర్శిస్తూ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. నల్లపాడు పోలీస్ స్టేషన్ సమీపంలోని టిడ్కో గృహాల వద్ద నుండి ప్రారంభమై స్వర్ణ భారతి నగర్, గుజ్జనగుండ్ల సర్కిల్, స్వామి థియేటర్ సెంటర్, పట్టాభిపురం ఫ్లై ఓవర్ మీదుగా జిల్లా పోలీస్ పరేడ్ మైదానం వరకు కొనసాగింది. టిడ్కో గృహ సముదాయాలు, స్వర్ణ భారతి నగర్, టిజెపిఎస్ కాలేజ్ సెంటర్లలో ప్రజలకు, యువత, విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ సమావేశాలు నిర్వహించి, ప్రచార పోస్టర్లను ఆవిష్కరించి, పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఈగల్ ఐజి ఆకే రవి కృష్ణ మాట్లాడుతూ అవగాహన లేకుండా సరదా కోసం, స్నేహం కోసం మాదకద్రవ్యాలకు అలవాటు పడి ఉజ్వల భవిష్యత్తు ఉన్న విద్యార్థులు, యువత జైలు పాలవుతున్నారని వారి కుటుంబాలు ఆవేదనకు గురవుతున్నారని చెప్పారు. మాదకద్రవ్యాల వినియోగాన్ని అరికట్టడానికి ఏర్పాటుచేసిన ఎన్ డి పి ఎస్ చట్టం చాలా కఠినమైనదని, ఒక్కసారి డ్రగ్స్ వినియోగిస్తూ పట్టుబడితే 10 నుంచి 20 సంవత్సరాల వరకు జైలు శిక్ష విధిస్తారన్నారు. ఉద్యోగ అవకాశాలు కోల్పోతారని, విదేశాలకు వెళ్లలేరని, వారి జీవితాంతం దేశంలో ఎక్కడ ఉన్న పోలీసులు నిఘా పెట్టి కొద్దిపాటి అనుమానం ఉన్న తిరిగి జైలుకు పంపుతారని వివరించారు. అవగాహన లేక డ్రగ్స్ కు అలవాటు పడి జైలు పాలైన పలువురి విద్యార్థులు, యువత విషాదగాథలను తెలియజేశారు. రాష్ట్రంలో మాదకద్రవ్యాలను అరికట్టడం అవగాహన కల్పిస్తున్న ఈగల్ విభాగంలో ప్రతి ఒక్కరు సభ్యులే అన్నారు. ముఖ్యంగా ప్రతి అమ్మ మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా అవగాహన కల్పించడంలో ఈగల్ కు బ్రాండ్ అంబాసిడర్ అన్నారు. విద్యార్థులు, యువత తాత్కాలిక ఆనందం కోసం డ్రగ్స్ వినియోగానికి ఆకర్షణ కాకుండా తల్లులు కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. నిరంతరం నిఘా పెట్టి పర్యవేక్షించాలని, వారి ప్రవర్తన పై కొద్దిపాటి అనుమానం ఉన్న ఈగల్ విభాగం టోల్ ఫ్రీ నెంబర్ 1972 కి సమాచారం అందిస్తే ప్రాథమిక దశలోనే వారు డ్రగ్స్ అలవాటు పడకుండా రక్షించుకునే అవకాశం ఉంటుందని సూచించారు. . మాదకద్రవ్యాలు దేశభద్రత సంబంధించిన అంశమని, దేశాన్ని ప్రేమించే వారు డ్రగ్స్ ను వినియోగించరని తెలిపారు. ప్రస్తుతం దేశానికి పొరుగున ఉన్న కొన్ని దేశాలు నార్కోటిక్ టెర్రరిజం ద్వారా దేశంలో అలజడులు సృష్టించి అంతర్గతంగా బలహీన పరిచేందుకు ప్రయత్నాలు చేస్తున్నారన్నారన్నారు. డ్రగ్స్ కొనుగోలు వల్ల చెల్లించే ఆదాయంలో ఎక్కువ భాగం టెర్రరిస్ట్ గ్రూపులు అసాంఘిక కార్యక్రమాల నిర్వహణకు అందుతుందన్నారు. రాష్ట్రంలోని దాదాపు 70 లక్షల మంది యువతను డ్రగ్స్ నుంచి కాపాడేందుకు ప్రభుత్వం పెద్ద ఎత్తున నిర్వహిస్తున్న అవగాహన ఉద్యమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలన్నారు. జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ మాదకద్రవ్యాలకు ఎక్కువగా ఆకర్షితులు అవటానికి అవకాశం ఉన్న విద్యార్థులు, యువత లక్ష్యంగా డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే అనార్థాలు పై విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు. సరదాగా డ్రగ్స్ ను వినియోగిస్తే వారికి తెలియకుండానే అది వ్యసనంగా మారే ప్రమాదం ఉందన్నారు. అందువలన డ్రగ్స్ కు అలవాటు పడకుండా ముందస్తుగానే ప్రజలకు ముఖ్యంగా విద్యార్థులు, యువతకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఈగల్ విభాగం రాష్ట్ర వ్యాప్తంగా మాదక ద్రవ్యాలను అరికట్టడానికి పకడ్బందీగా ఎన్ఫోర్స్మెంట్ కార్యక్రమాలు అమలు చేయడంతో పాటు, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు డ్రగ్స్ వద్దు బ్రో సైకిల్ తొక్కు బ్రో వంటి కార్యక్రమాలను నిర్వహించటం అభినందనీయమన్నారు. గౌరవ ప్రధానమంత్రి ఫిట్ ఇండియా ఉద్యమంలో బాగంగా ప్రజలు ఫిట్ గా ఉండాలంటే సైకిల్ త్రొక్కాలని పిలుపునిచ్చారన్నారు. మంచి శారీరక దారుఢ్యం వలన మనసు ప్రశాంతంగా ఉండి డ్రగ్స్ వంటి వ్యసనాలకు దూరంగా ఉండే అవకాశం ఉందన్నారు. అందువలన యువత సైకిల్ తొక్కే వ్యాయామాన్ని నిరంతరం కొనసాగించాలన్నారు. జిల్లా పోలీస్ శాఖ మాదక ద్రవ్యాలపై అవగాహన కోసం నిర్వహిస్తున్న సంకల్పం కార్యక్రమంకు జిల్లా యంత్రాంగం తరపున అవసరమైన పూర్తి సహకారం అందిస్తామన్నారు. జిల్లా ఎస్పీ వకూల్ జిందాలు మాట్లాడుతూ మాదకద్రవ్యాలు వినియోగం, విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆకతాయి తనంగా, కిక్ కోసం తీసుకునే ఈ గంజాయి, మాదక ద్రవ్యాలు మరణానికి తీసుకెళ్తాయని, స్నేహితులు, సహచరులు అడిగారని, ఒత్తిడి నుండి బయటకు రావాలని ఈ డ్రగ్స్ కి అలవాటు పడితే క్రమంగా అది మిమ్మల్ని బానిసలుగా మార్చి, మీ జీవితాలను చిత్తు చేస్తాయని కావున జాగ్రత్త వహించాలన్నారు. ఎవరైనా గంజాయి వినియోగం, విక్రయం మరియు సరఫరా వంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే వెంటనే 1972 టోల్ ఫ్రీ నెంబర్ కి గాని, డయల్ 112 నంబర్ కి గాని, స్థానిక పోలీస్ వారి దృష్టికి గానీ తీసుకురావాలని, వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని సూచించారు. గుంటూరు నగర వీధుల్లో ఒక ప్రవాహంలా సాగిన ఈ "డ్రగ్స్ వద్దు బ్రో – సైకిల్ తొక్కు బ్రో" సైకిల్ ర్యాలీ కార్యక్రమం ప్రజలందరికీ మాదక ద్రవ్యాల దుష్ప్రభావాల గురించి ఒక మేల్కొల్పులా సాగింది. పెద్ద ఎత్తున విద్యార్థులు, ప్రజలు, సైక్లిస్టులు, పోలీసులు సుమారు 500 మంది ఈ ర్యాలీలో పాల్గొనగా ప్రజల నుండి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో ఈగల్ ఎస్పి కేఎం మహేశ్వరరావు, అడిషనల్ ఎస్పి కె నగేష్ బాబు. జిల్లా పంచాయతీ అధికారి సాయికుమార్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ నజీమ బేగం స్థానిక గురుకుల పాఠశాల, మాస్టర్ మైండ్స్ కళాశాల, విద్యార్థులు, స్థానిక ప్రజలు, పోలీస్ అధికారులు, సిబ్బంది సుమారు 500 మంది పాల్గొన్నారు.




# జనవరిలో జగన్ బస్ యాత్ర

- గవర్నర్‌తో భేటీ
- జగన్ కీలక నిర్ణయాలతో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై పోరు తీవ్రం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రంలో కొత్తగా ఏర్పడనున్న 10 మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రాజకీయ వ్యూహాలను మరింత కచ్చితంగా రూపొందిస్తూ, కూటమి ప్రభుత్వం పై పోరుబాటను తీవ్రతరం చేయాలని నిర్ణయించారు. ఈ వ్యూహాత్మక నిర్ణయాల భాగంగా జగన్, జనవరి నుంచి రాష్ట్రవ్యాప్తంగా బస్సు యాత్రకు సిద్ధమవుతున్నారు. జగన్ పార్టీ ముఖ్య నేతలతో సమావేశమై, పర్యటన షెడ్యూల్, వ్యూహాలు, నిరసన కార్యక్రమాలపై చర్చలు జరిపి, తుది నిర్ణయాలను తీసుకోనున్నారు. ఈ సమావేశాల్లో, కొత్త మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై నిరసనలు, ప్రజా ఉద్యమం, కోటి సంతకాల సేకరణ వంటి అంశాలను సమీక్షించడం, తదుపరి వ్యూహాలను ఖరారు చేయడం ప్రధాన అంశంగా ఉంటాయి.

కోటి సంతకాలతో ప్రజాభిప్రాయం గవర్నర్కు : జనవరి 17న, జగన్ గవర్నర్ అబ్దుల్ నజీర్ను సమావేశం కానున్నారు. ఈ సమావేశంలో, రాష్ట్రవ్యాప్తంగా సేకరించిన కోటి సంతకాల ప్రతులను ప్రత్యక్షంగా సమర్పిస్తూ, ప్రజాభిప్రాయాన్ని వివరించనున్నారు. 26 జిల్లాల నుంచి సంతకాలను ప్రత్యేక వాహనాల్లో విజయవాడకు తరలించడం జరుగుతుంది. పార్టీ వర్గాల ప్రకారం, ఈ సంతకాల ఉద్యమం ప్రజలలో ఏర్పడిన నిరసనను ప్రతిబింబిస్తుంది. జగన్ ఈ చర్య ద్వారా ప్రైవేటీకరణను అడ్డుకోవడానికి ప్రజా సహకారం ఎంత కీలకమో స్పష్టంగా చూపుతున్నారు.

**బస్సు యాత్ర:** రాజకీయ శక్తి ప్రదర్శన : జనవరి చివరి వారం నుంచి ప్రారంభం కానున్న బస్సు యాత్రలో జగన్ పార్టీ కేడర్తో కలిసి రాష్ట్రవ్యాప్తంగా పర్యటన చేస్తారు. ఈ యాత్రలో వారు ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా వినిపించి, ప్రభుత్వంపై నిరసనను ప్రతిబింబిస్తారు. బస్సు యాత్రకు ముందే పార్టీ నేతలతో సమావేశాలు జరిపి, పర్యటన షెడ్యూల్, నిరసనల వ్యూహాలు, ఇతర రాజకీయ కార్యక్రమాలను తుది రూపం ఇవ్వనున్నారు. రాజకీయ విశ్లేషకులు చెబుతున్నట్టు, ఈ బస్సు యాత్ర కేవలం ప్రజల సమస్యలపై కాక, పార్టీ శక్తిని ప్రదర్శించడానికి, రాజకీయ వాతావరణాన్ని ప్రభావితం చేయడానికి కూడా ఉపయోగపడుతుంది.

**రాజకీయ నేపథ్యం :** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కట్టుబాటుతో, రాష్ట్రంలో కొత్త మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నిరసనలు కొనసాగుతున్నాయి. గత కొన్ని నెలలుగా పౌరులు, విద్యార్థులు, రాజకీయ నేతలు ఈ వ్యతిరేక ఉద్యమంలో భాగంగా తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. రాజకీయ వర్గాల విశ్లేషణ ప్రకారం, జగన్ ప్రత్యక్షంగా పాల్గొని, వ్యూహాలను ఏర్పాటు చేయడం పార్టీ కేంద్రీకృత రాజకీయ శక్తిని మరింత సారవంతం చేస్తుందని భావిస్తున్నారు.

**విశ్లేషణ :** మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఈ సందర్భంలో కేవలం సమస్యను మాత్రమే ప్రస్తావించరు, అలాగే దానిని నిలిపివేయడానికి వ్యూహాత్మక చర్యలను కూడా చేపడతారు. గవర్నర్ సమావేశం, కోటి సంతకాల సమర్పణ, బస్సు యాత్ర – ఇవన్నీ రాజకీయ, సామాజిక రంగంలో పెద్ద సందేశాన్ని పంపే అంశాలుగా మారనున్నాయి.

# తిరుమల పరకామణి దిగ్బంధం

- "తప్పు చేశాను పరిహారం చెల్లించాను"
- రవి కుమార్ వీడియో సంచలనం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : తిరుమల తిరుపతి దేవస్థానాల పరకామణి చోరీ కేసులో నిందితుడిగా నిలిచిన రవి కుమార్ విడుదల చేసిన వీడియో రాష్ట్రవ్యాప్తంగా కొత్త చర్చకు దారి తీసింది. కేసు బయటకు వచ్చి రెండేళ్లు పూర్తవుతున్న వేళ, తాను చేసిన తప్పును బహిరంగంగా అంగీకరించడమే కాకుండా, దేవుడి భయంతో స్వచ్ఛందంగా పరిహారం చెల్లించానని అతని వీడియోలో స్పష్టంగా కనిపిస్తోంది. జీయర్ మఠంలో గుమాస్తాగా పనిచేసిన రవి కుమార్, ఆ తర్వాత రియల్ ఎస్టేట్ వ్యాపారంలో సంపాదించిన ఆస్తులను పెద్ద మొత్తంలో దేవస్థానానికి అప్పగించిన విషయాన్ని వీడియోలో వెల్లడించాడు. "నా జీవితం లో చేసిన పెద్ద తప్పు అదే. దాన్ని దాచి పెట్టాలన్న ఉద్దేశం నాకు ఎప్పుడూ లేదు. దేవుని ముందు పాపభీతి తోనే నేను ఆస్తులు సమర్పించాను. ఎవరి ఒత్తిడీ లేదు, రాజకీయ ప్రేరేపణ లేదు" అని అతను చెప్పిన మాటలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. 2023 ఏప్రిల్‌లో పరకామణి గదిలో చోటుచేసుకున్న చోరీ కేసు వార్తలు వెలుగులోకి రాగానే, విచారణ అధికారులు అతనివద్ద నుంచి సేకరించిన వివరాలు కేసును మరింత తీవ్రతరంగా మార్చాయి. హుండీ నిధులకు నష్టం జరిగినందుకు ఇది సాధారణ కేసు కాదని భావించి, అతని వద్ద నుంచి దేవస్థానం ఆస్తులు బదిలీ చేయించుకుంది. అయితే తాజాగా హైకోర్టు ఈ మొత్తం పరిహార ప్రక్రియను ప్రశ్నిస్తూ, సంయుక్త విచారణను ఆదేశించిన తర్వాత కేసు మళ్లీ చర్చనీయాంశమైంది. హైకోర్టు ఆదేశాలతో విచారణ మళ్లీ వేగం పుంజుకోవడంతో, "స్వచ్ఛందంగా" ఇచ్చిన ఆస్తుల్లో వాస్తవానికి ఎలాంటి ఒత్తిడి లేదన్న రవి కుమార్ వాదన ఇప్పుడు మరో కీలక మలుపు తీసుకువచ్చింది.

కోర్టు ఆస్తుల బదిలీ వ్యవహారాన్ని సీరియస్ ఇష్యూ గా తీసుకుని సీల్డ్ కవర్‌లో నివేదికలు కోరడం కేసును మరింత సున్నిత స్థితికి తీసుకువెళ్లింది. ఈ నేపథ్యంతోనే రవి కుమార్ తన వీడియోను ప్రజల ముందు ఉంచినట్లు తెలుస్తోంది. తాను చేసిన తప్పుకు ఇప్పటికే తీవ్ర మూల్యం చెల్లించానని, తన కుటుంబం ఈ వ్యవహారంతో పెద్ద ఇబ్బందులు పడుతోందని, ఇకపై సోషల్ మీడియా ద్వారా తనను లక్ష్యంగా చేసుకోవద్దని విజ్ఞప్తి చేశాడు. తిరుమల పరకామణి కేసు ప్రస్తుతం న్యాయపరంగా కీలక దశలో ఉంది.

విచారణ సంస్థలు సమర్పించబోయే నివేదికలు, అలాగే రవి కుమార్ వీడియోలో చెప్పిన వివరణలు కేసు తదుపరి మలుపులను నిర్ణయించే అవకాశముంది.

# ఫార్మా, ఐటీకి.. హబ్‌గా ఏపీ

- వాజ్‌పేయీ స్మృతివనం
- కూటమి పాలనకు నిదర్శనంగా వాజ్‌పేయీ
- అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఫార్మా, ఐటీకి.. హబ్‌గా ఏపీ మారబోతోందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ వ్యాఖ్యానించారు. దివంగత మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయీ శతజయంతి కార్యక్రమాల కోఆర్డినేషన్‌కు ఒక వార్ రూమ్‌ను ప్రారంభించామని పేర్కొన్నారు. ఆదివారం విజయవాడలో మాధవ్ పర్యటించారు. ఈ సందర్భంగా పలు కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడారు పీవీఎన్ మాధవ్. వాజ్‌పేయీ శతజయంతి కార్యక్రమాలకు మొదటి రోజున మధ్యప్రదేశ్ సీఎం మోహన్ సింగ్, శివరాజ్ సింగ్ చౌహాన్‌లను ఆహ్వానించామని తెలిపారు. వాజ్‌పేయీ స్మృతివనం నిర్మిస్తామని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారని తెలిపారు. కూటమి పాలనకు వాజ్‌పేయీ ఒక నిదర్శనంగా ఉంటారని చెప్పుకొచ్చారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అభివృద్ధికి వాజ్‌పేయీ ఆద్యుడని వ్యాఖ్యానించారు. వాజ్‌పేయీ శతజయంతి సందర్భగా ఆయన విగ్రహాలను ఏపీ వ్యాప్తంగా ఏర్పాటు చేస్తామని వెల్లడించారు.

ఏపీ పురోగతి చెందడానికి, దేశంలోనే ప్రథమ స్థానానికి రావడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పని చేస్తున్నాయని వివరించారు. రాయలసీమను ఒక పవర్ హౌస్‌గా అభివృద్ధి చేయనున్నారని చెప్పుకొచ్చారు. టెలికాం అత్యంత చౌకగా ఉండటానికి కారణం వాజ్‌పేయీ అని తెలిపారు. ఈ నెల 11వ తేదీన ధర్మవరంలో ఈ కార్యక్రమం ప్రారంభం అవుతుందని పీవీఎన్ మాధవ్ పేర్కొన్నారు.

# ఏపీ లారీ యజమానుల హెచ్చరిక

- రేపటి నుంచి గూడ్స్ రవాణా బంద్
- ఫిట్‌నెస్ ఛార్జీల పెంపు నిర్ణయంపై తీవ్ర అసంతృప్తి
- నిత్యవసర వస్తువుల ధరలు పెరిగే చాన్స్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్యప్రధాన ప్రతినిధి : 13 ఏళ్లు దాటిన సరుకు రవాణా వాహనాలపై ఫిట్‌నెస్, టెస్టింగ్ ఛార్జీలను భారీగా పెంచుతూ కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులకు వ్యతిరేకంగా లారీ యజమానుల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతోంది. ఈ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్న ఏపీ లారీ ఓనర్ల సంఘం డిసెంబర్ 9 నుండి గూడ్స్ రవాణా నిలిపివేతకు పిలుపు ఇచ్చారు. లారీ యజమానుల మాటలోఈ పెంపు వలన వాహన యజమానులపై భారీ భారం పడుతుందన్నారు. ముఖ్యంగా 13 ఏళ్లు దాటిన పాత లారీలను నడుపుతున్న చిన్న, మధ్య తరహా యజమానులపై ఈ ఫీజులు భారం అధికంగా పడుతుందన్నారు. కేంద్రం జారీ చేసిన నోటిఫికేషన్‌ను నిలిపివేయడానికి రాష్ట్ర ప్రభుత్వానికి అధికారముందని పేర్కొంటూ, సీఎం నారా చంద్రబాబు నాయుడు వెంటనే నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు.

**డిమాండ్ నెరవేరకపోతే :** డిసెంబర్ 9 మంగళవారం అర్ధరాత్రి నుండి రాష్ట్రంలోని షిప్‌యార్డులు, రైల్వే షెడ్లలో గూడ్స్ రవాణా పూర్తిగా నిలిచిపోతుందని లారీ యజమానుల సంఘం హెచ్చరించింది. రాష్ట్రవ్యాప్తంగా 10వేలకుపైగా గూడ్స్ లారీలు ఆగిపోతాయని, ఇది ప్రభుత్వాల నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా తమ ఆందోళన అని స్పష్టం చేశారు.

**ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం :** సరుకు రవాణా నిలిచిపోయిన ప్రతిసారీ ఎదురయ్యే సమస్యలు దేశానికి తెలిసిందే. నిత్యావసరాలైన ఆహార ధాన్యాలు, కూరగాయలు, పాలు వంటి వస్తువుల సరఫరా ఆగిపోతే మార్కెట్‌లో వెంటనే కొరత ఏర్పడుతుంది. సరఫరా తగ్గటంతో డిమాండ్ పెరిగి ధరలు మళ్లీ ఎగసిపడతాయి. రవాణా రంగం దేశ ఆర్థిక ఇంజిన్. అది ఆగితే అనేక రంగాలు నిలిచిపోవడం అనివార్యం.

**లారీ యజమానుల ఆవేదన :** 13 ఏళ్లు దాటిన వాహనాలపై ఫీజులను భారీగా పెంచడం అన్యాయం అని ఓనర్లు చెబుతున్నారు. పాత వాహనాలను నడుపుతూ కష్టపడుతున్న యజమానులు పెరిగిన ఖర్చును భరించలేరని, రెండు ప్రభుత్వాలు (కేంద్ర–రాష్ట్ర) కలిసి తమపై భారాన్ని మోపకుండా నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నారు. డిసెంబర్ 9 నుండి రాష్ట్రంలో గూడ్స్ రవాణా పూర్తిగా స్తంభించే అవకాశాలు కనపడుతున్నాయి. గోదాముల నుంచి మార్కెట్లకు వెళ్లాల్సిన ఆహార ధాన్యాలు, పాలు, కూరగాయలు, ఇతర అవసరాలకు సంబంధించిన సరుకులు నిలిచిపోతే మార్కెట్లో కొరత ఏర్పడుతుంది. సరఫరా తగ్గడంతో ధరలు పెరిగే అవకాశం కూడా ఎక్కువ. సరుకు రవాణా వ్యవస్థ దేశ ఆర్థిక వ్యవస్థలో కీలక స్థానాన్ని కలిగి ఉంది. లారీలు రోజంతా తిరగకపోతే అనేక రంగాల పనితీరు ఆగిపోతుంది. ఉద్యోగులు, వ్యాపారులు, రైతులు, వినియోగదారులు – ప్రతి ఒక్కరి జీవన విధానంపైనే ఈ ప్రభావం పడుతుంది. ఇదే కారణంతో లారీ యజమానుల సంఘం తమ ఆవేదనను ప్రభుత్వం గమనించాలని కోరుతూ పలుమార్లు విజ్ఞప్తి చేసింది. కానీ ఏవిధమైన స్పందన రాకపోవడంతోనే బంద్ తప్పని పరిస్థితి ఏర్పడిందని వారు స్పష్టం చేస్తున్నారు. సమస్య పరిష్కారం కాకపోతే రాష్ట్రంలో దాదాపు పది వేల గూడ్స్ లారీలు నిలిచిపోయే అవకాశముండడంతో ఆర్థిక కార్యకలాపాలపై తీవ్ర ప్రభావం పడనుంది. రాబోయే రోజుల్లో ప్రభుత్వం ఎలా స్పందిస్తుంది, లారీ యజమానులు తమ నిర్ణయాన్ని మార్చుకుంటారా లేదా అన్నది ఆసక్తికరంగా మారింది.

# కూరగాయల డోర్ డెలివరీ

- వినియోగదారులకు నేరుగా కూరగాయల సరఫరా
- మాచింట్ సొల్యూషన్స్ ప్రతినిధులు డోర్ డెలివరీ
- ప్రత్యేకంగా రూపొందించిన వెబ్ సైట్
- పైలెట్ ప్రాజెక్టుగా ఎంవీపీ కాలనీలోని రైతుబజారు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రైతులు మాత్రమే కాకుండా వినియోగదారులకు కూడా లాభం కలిగించే విధంగా కొత్త డోర్ డెలివరీ సేవలను ప్రారంభించింది. మొదటగా విశాఖపట్నం, ఎంవీపీ కాలనీ రైతుబజార్ను పైలెట్ ప్రాజెక్టా ఎంచుకొని, పండ్లు, కూరగాయలను నేరుగా ఇంటికి డెలివరీ చేసే సౌకర్యాన్ని ప్రారంభించబడింది. ఈ సేవ ద్వారా రైతులు తమ పంటలను మధ్యవర్తుల లెక్క లేకుండా నేరుగా వినియోగదారులకు అమ్ముతున్నారు. ధరల్లో పారదర్శకత ఉంటుంది, మరియు తాము పొందే లాభం పెరుగుతుంది. వినియోగదారులు %షుషు.ుఅస్త్రఅతీఎ–ష్ట్రబఝుఓ్ఖుతీఖుజా.ఎశీఎ% వెబ్సైట్ ద్వారా సమీప రైతుబజార్లలో అందుబాటులో ఉన్న పండ్లు, కూరగాయల వివరాలు, ధరలు చూసి ఆర్డర్ చేయవచ్చు. ఆర్డర్ చేసిన సరుకులు మాచింట్ సొల్యూషన్స్ ప్రతినిధులు డోర్ డెలివరీ చేస్తారు, అలాగే ఆన్లైన్ చెల్లింపులు కూడా అందుబాటులో ఉన్నాయి. ప్రస్తుతానికి, ఐదు కిలోమీటర్ల పరిధిలోని వినియోగదారులకు మాత్రమే డెలివరీ అందుతోంది. రాష్ట్ర ప్రభుత్వం ఈ పైలెట్ ప్రాజెక్ట్ విజయవంతమైతే, ఈ సేవను మరిన్ని రైతుబజార్లకు విస్తరించే ప్రణాళికలో ఉంది. త్వరలో వెబ్సైట్తో పాటు మొబైల్ యాప్ను కూడా ప్రారంభించే యోచన ఉంది, ఇది వినియోగదారులకు మరింత సౌకర్యాన్ని అందించనుంది. ఈ కొత్త వేదిక ద్వారా రైతులు పంటలను సులభంగా అమ్మగలిగేలా అవుతుంది, వినియోగదారులు తాజా పంటలను నేరుగా రైతు ధరల్లో పొందగలుగుతారు. టెక్నాలజీ ఉపయోగం ద్వారా మార్కెట్ మరింత సమర్థవంతంగా మారడం, రైతుల ఆదాయం పెరగడం, మరియు వినియోగదారులకు సరుకుల ఉత్కృష్టత, నాణ్యత మరింత చేరవేయడం సాధ్యమవుతుంది. అదనంగా, రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం పంచాయతీ, మహిళా స్వయం సహాయ గుంపులు, చిన్న మరియు మధ్య తరహా రైతుల సహకారంతో ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు కూడా నిర్వహిస్తోంది. రైతులు తమ ఉత్పత్తులను ఆన్లైన్లో మరింత ఆకర్షణీయంగా ప్రదర్శించడం, నిల్వ మరియు ప్యాకేజింగ్ పద్ధతులను మెరుగుపరచడం ద్వారా ఎక్కువ లాభాన్ని పొందగలరు. భవిష్యత్తులో, డోర్ డెలివరీ సేవలో మసాలాలు, పాల ఉత్పత్తులు, ఎగ్లు వంటి ఇతర వ్యవసాయ ఉత్పత్తులను కూడా చేర్చడానికి ప్రణాళికలు ఉన్నాయి. రాష్ట్ర ఆర్థిక, వ్యవసాయ శాఖల అధికారులు ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయడానికి నిరంతర సమీక్షలు, వినియోగదారుల ఫీడ్బ్యాక్ను విశ్లేషిస్తూ, సేవను మెరుగుపరుస్తూ ముందుకు వెళుతున్నారు.

# హిందూ ధర్మంపై విజయసాయి రెడ్డి ట్వీట్

- రాజకీయ రంగంలో కొత్త చర్చ
- బిజేపీలో చేరే అవకాశం ?



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : పార్లమెంట్ మాజీ సభ్యులు విజయసాయి రెడ్డి హిందూ ధర్మ పరిరక్షణకు సంబంధించి చేసిన ట్వీట్ రాజకీయ చర్చకు దారి తీసింది. గత ఇరవై సంవత్సరాలలో హిందువులపై అనుకోని విధంగా ధార్మిక మార్పులు (మతమార్పిడులు) జరిగాయని, వాటిని ప్రభుత్వంగా పరిశీలించాల్సిందని ఆయన విజ్ఞప్తి చేశారు. హిందూ సమాజంలోని అన్ని సామాజిక గ్రూపులు ఏకంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ ప్రకటనతో విజయసాయి రెడ్డి హిందూ మతం పట్ల సానుకూలంగా ఉండటమే కాకుండా, భవిష్యత్తులో తన రాజకీయ ప్రవేశానికి మార్గాన్ని సుగమం చేసుకుంటున్నారనే అభిప్రాయాలు వినపడుతున్నాయి. వైసీపీ నుంచి వేరైన తర్వాత విజయసాయి రెడ్డి చేసే ఈ ట్వీట్ రాజకీయంగా ఒక ముందస్తు వ్యూహంగా, భవిష్యత్తులో పార్టీ మార్పు లేదా కొత్త పొలిటికల్ మోటివ్ కోసం తన అనుకూల వర్గాలను సిద్ధం చేసే లక్ష్యంగా ఉందని రాజకీయ వర్గాలు చెబుతున్నాయి. అయితే, ఈ వ్యాఖ్యలు మైనారిటీ సమాజాల్లో అసంతృప్తికి దారితీస్తాయని కొన్ని వర్గాల నుంచి విమర్శలు వినపడుతున్నాయి. విజయసాయి రెడ్డి ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో దీర్ఘకాలం క్రియాశీలక పాత్ర వహించారు. ముఖ్యంగా వైసీపీలో నెంబరు టూ గా చాలా కాలం చక్కం తిప్పారు. ఒక ముఖ్య నేతగా గుర్తింపొందారు. తన రాజకీయ జీవితంలో సాయిరెడ్డి సొంత సామాజిక, ఆర్థిక నేపథ్యంతో ప్రజల సమస్యలను సమర్థవంతంగా ముందుకు తీసుకువెళ్ళడంలో ఖ్యాతి పొందారు. 2024 ఎన్నికల తర్వాత ఆయన వైసీపీ నుంచి విడిపోయారు. విజయసాయి రెడ్డి ధార్మిక, సామాజిక అంశాలను తన రాజకీయ ప్రస్తావనలో ఉపయోగించడంలో నైపుణ్యం కలిగిన నాయకుడు. ఆయన చేసిన ట్వీట్లు, ప్రసంగాలు, హిందూ సంప్రదాయాలపై స్టేట్‌మెంట్లు ఆయన హిందూ ఓటర్లను ఆకర్షించడానికి, రాజకీయ గుర్తింపును పొందడానికి ఉపయోగపడుతున్నాయని పరిశీలకులు భావిస్తున్నారు.

# నాలుగో తరగతి ఉద్యోగుల ఖాళీలను వెంటనే భర్తీ చేయాలి

- న్యాయమైన డిమాండ్లపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టిపెట్టాలి
- నాలుగో తరగతి ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేయాలి : ఏపీ ఎన్జీజీవో రాష్ట్ర అధ్యక్షులు ఎ.విద్యాసాగర్




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాల్లోని నాలుగో తరగతి ఉద్యో గుల ఖాళీలను ప్రభుత్వం వెంటనే భర్తీ చేయాలని.. వారిపై పనిభారం తగ్గించాలని ఏపీ ఎన్జీజీవో అధ్య క్షులు ఎ. విద్యాసాగర్ విజ్ఞప్తి చేశారు. ఆదివారం ఆల్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నాలుగో తరగతి ఉద్యోగుల కేంద్ర సంఘం ఎన్నికలు జరిగాయి. ఈ సంఘ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం నగరంలోని గాంధీనగర్ ఏపీ ఎన్జీవో హోమ్ లో జరిగింది. కార్యక్రమానికి ఏపీ ఎన్జీజీవో రాష్ట్ర అధ్యక్షులు విద్యాసాగర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగో తరగతి ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఎన్జీజీవో అసోసియేషన్ ఎప్పుడూ ముందుంటూ చిత్తశుద్ధితో కృషిచేస్తోందన్నారు. వారికి న్యాయంగా దక్కాల్సిన పదోన్నతులు, వేతన సవరణలపైనా దృష్టిసారిస్తున్నట్లు తెలిపారు. నాలుగో తరగతి ఉద్యోగుల సంఘానికి ఏపీ జేఏసీ పక్షాన, ఏపీ ఎన్జీవోస్ పక్షాన పూర్తి తోడ్పాటు ఉంటుందని, సమస్యల పరిష్కారానికి చేయూతనిస్తుదని ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్లకు సంబంధించి న సమస్యలు పరిష్కరించడంలోనూ, ఉమ్మడి ఐక్య కార్యాచరణ ఉద్యమాలను విజయవంతం చేయడంలో ఏపీ ఏసీవో ముందుంటోందన్నారు. ఆల్ ఆంధ్రప్రదే శ్ ప్రభుత్వ నాలుగో తరగతి ఉద్యోగుల కేంద్ర సంఘం కూడా ఉద్యోగులకు సంబంధించిన అన్ని అంశాల్లో ఏపీ జేఏసీ ఆధ్వర్యంలో ముందుంటారని, ఉండాలని కోరుకుంటూ నూతన కార్యవర్గానికి మరోసారి శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు విద్యాసాగర్ తెలిపారు. ఆల్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నాలుగో తరగతి ఉద్యోగుల కేంద్ర సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.ఎస్. సాయిరాం, అధ్యక్షుడు ఎన్.చంద్రశేఖర్ మాట్లాడు తూ 25 సంవత్సరాల క్రితం చూస్తే ఎన్జీవోస్ తరువాత రాష్ట్రంలో అత్యధికంగా ఉన్న కేడర్ నాలుగో తరగతి ఉద్యోగులు. ఏ ఆఫీసులో చూసినా 30 శాతం నుంచి 40 శాతం మంది నాలుగో తరగతి ఉద్యోగులు ఉండే పరిస్థితి.. ఇప్పుడు ముగ్గురు ఇద్దరికి, ఇద్దరు ఒకరికి పడిపోయిన పరిస్థితులు ఎదురయ్యాయి. ఈ నేపథ్యంలో నాలుగవ తరగతి ఉద్యోగుల ఖాళీలు ఎన్ని ఉన్నాయో వాటిని భర్తీచేయాలని. పదోన్నతులకు సంబంధించిన రోస్టర్ పాయింట్ల సమస్యలను పరిష్కరించాలని కోరారు. అవసరమైతే కొంత సడలింపు ఇచ్చేలా ముఖ్యమంత్రి ని విజ్ఞప్తి చేయాలని పేర్కొన్నారు. ఆల్ ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ నాల్గవ తరగతి ఉద్యోగుల కేంద్ర సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడుగా వి.ఎస్. సాయిరాం(ఎన్‌టిఆర్)అధ్యక్షుడుగా ఎన్.చంద్రశేఖర్ (విశాఖ)సహాధ్యకుడుగా వి.శ్రీనివాసరావు (విజయనగరం)ఉపాధ్యక్షులు గాసి హెచ్.వీర వెంకయ్య(ఏలూరు)జి.శ్రీనివాసరావు (అనకపల్లి) జి.నాగేశ్వరరావు (నెల్లూరు)కె.బాబూరావు (మన్యం)కార్యనిర్వాహక కార్యదర్శి గా పి.బాలరాజు (కృష్ణా)ప్రచార కార్యదర్శిగా జి.గౌరి నాయుడు (పార్వతీపురం)సంయుక్త కార్యదర్శులుగా కె.శ్రీనివాసరావు (గుంటూరు)ఎం.బాలస్వామి (కర్నూలు)లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి డి ఎస్ ఎన్ రెడ్డి ప్రకటించారు సహాయ ఎన్నికల అధికారిగా డి.రమేష్ వ్యవహరించారు .కార్యక్రమంలో ఎపి ఎన్జిజిఓ రాష్ట్ర ప్రచార కార్యదర్శి జానకి ఎన్టిఆర్ జిల్లా సహధ్యక్షులువివి ప్రసాద్ కోశాధికారి బి.సతీష్ కుమార్ ఉపాధ్యక్షుడు జి. రామకృష్ణ వివిధ జిల్లాల నాల్గోవతరగతి ఉద్యో గుల సంఘం కార్యవర్గ సభ్యులు ఉద్యోగులు పాల్గొన్నారు.




# హమ్మయ్య... ఎట్టకేలకు ట్రంప్

# శాంతి దూతయ్యాడు

## ఏళ్ల కొలది నిరీక్షణకు మొత్తానికి మరోలా దక్కిన ఫలితం

## ఫిఫా నుంచి శాంతి బహుమతి అందుకున్న అమెరికా అధ్యక్షుడు

**అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్( ఎట్టకేలకు శాంతి బహుమతి గెలుచుకున్నారు. అయితే ఓస్లోలోని నోబెల్ కమిటీ ఆ అవార్డును ఇవ్వలేదు. కానీ అంతర్జాతీయ ఫుట్బాల్ సమాఖ్య ఫిఫా ట్రంప్కు గౌరవ పీస్ ప్రైజ్ను అందజేసింది. నోబెల్ శాంతి బహుమతి కోసం ట్రంప్ ట్రై చేసినా ఆయనకు ఆ అవార్డు దక్కలేదు. కానీ కన్సోలేషన్ రీతిలో ట్రంప్కు ఫిఫా తన తొలి పీస్ ప్రైజ్ను అందజేసింది. ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న కొన్ని సంక్షోభాలను పరిష్కరించడంలో ట్రంప్ సక్సెస్ అయ్యారని, దాని కోసమే ఆయనకు అవార్డు అందజేస్తున్నట్లు ఫిఫా తెలిపింది.**

నోబెల్ ప్రపంచ శాంతి పురస్కారం కోసం వేయి కళ్లతో ఎదురు చూసిన అమెరికా ప్రెసిడెంట్ గా రెండోసారి పీఠం అధిరోహించిన నాలుగు నెలల తేడాలోనే డొనాల్డ్ ట్రంప్ కి అపర శాంతి దూత బిరుదు దక్కిందచుకున్న వైనం తెలిసిందే. . నిజానికి ట్రంప్ కి ఈ బిరుదు కొద్దిగా ముందే రావాల్సి ఉంది. ఆయన అమెరికా ప్రెసిడెంట్ గా మరోసారి ఎన్నిక కాక ముందు నుంచే ఒక మాట పదే పదే చెబుతూ వచ్చారు.. తాను ప్రపంచ శాంతి కాముకుడినని, ప్రపంచ దేశాల శాంతిని అభిలషించే నాయకుడినని ఆయన పలు సందర్భాల్లో చెప్పుకొన్నారు. దాదాపు ఏడు దేశాల మధ్య యుద్ధాలను ఆపానని దీనిలో అణ్వాయుధ దేశాలైన భారత్-పాకిస్థాన్లు కూడా ఉ న్నాయని చెప్పుకొచ్చారు. అంతేకాదు.. శాంతి పురస్కారాన్ని తనకు ఇవ్వకపోతే.. అంటూ ఒకటి రెండు సందర్భాల్లో హెచ్చరికలు కూడా జారీ చేశారు. అంతేనా.. శాంతి బహుమతికి తనకంటే అర్హత పొందిన వారు ఎవరూ లేరని కూడా వ్యాఖ్యానించారు. అయినప్పటికీ.. నోబెల్ పురస్కార ప్యానెల్ మాత్రం ట్రంప్నుకనీసం పరిగణనలోకి తీసుకోలేదు. దీంతో నీరుగారిపోయిన ఆయన .. ఒకటి రెండు రోజులు పాటు మీడియాకు కూడా దూరంగా ఉన్నారు. తనను ఎవరూ గుర్తించడం లేదని వగర్చారు. తన ప్రయత్నాలు సఫలం అయినా.. కొన్ని దుష్టశక్తులు అడ్డు పడ్డాయంటూ.. అమెరికాలోని కొందరు నాయకులపై ఆయన అక్కసు వెళ్లగ క్కారు. అదేసమయంలో ఒబామాకు శాంతి బహుమతి ఇచ్చి.. తప్పు చేశారని కూడా నోరు జారారు. ఇలా.. %-%శాంతి%-% పురస్కారం కోసం.. ట్రంప్ చేయని ప్రయత్నం.. అనని మాటలు అంటూ ఏమీ లేవు. ఇక, తాజాగా ఆయన ఎట్టకేలకు శాంతి పురస్కారాన్ని దక్కించుకున్నారు. నోబెల్ కాకపోయినా.. ప్రపంచ శాంతి పురస్కారంగా ఈ ఏడాదే పురుడు పోసుకున్న %-%ఫిఫా%-% ప్రపంచ శాంతి పురస్కారాన్ని ట్రంప్ అందుకున్నారు. అయితే.. ఎందుకు ఎంపిక చేశారు? ఎవరు ఎంపిక చేశారు? అని మాత్రం అడగకూడదు!. ఎందుకంటే.. దీనికి ప్రత్యేకంగా ఎలాంటి నిర్దేశాలు లేవు. అనుకున్నారు.. ఇచ్చేశారు అంతే!. తొలి 'ఫిఫా శాంతి బహుమతి'ని ట్రంప్కు ఇస్తున్నట్టు ఫిఫా అధ్యక్షుడు గియాని ఇన్ఫాంటినో వెల్లడించడం.. ఆ వెంటనే ఆయనకు పురస్కారం అందచేయడం రెండూ జరిగిపోయాయి.

### ఎన్నో యుద్ధాలు ముగించా: ట్రంప్

మరో 10 మిలియన్ల మంది చావు అంచుల్లో ఉన్నారు. ప్రాణనష్టాన్ని నివారించేందుకు చర్యలు చేపట్టా. ఇది ఎంతో గర్వకారణం. అంతేకాకుండా భారత్-పాకిస్థాన్ అణు యుద్ధాన్ని సైతం నేనే ఆపా. నా దౌత్యంతో ఎన్నో దేశాల మధ్య యద్ధాలు ముగించా. ఇంకొన్ని దేశాల్లో యుద్ధం ప్రారంభం కాకముందే ముగిశాయి. కొన్ని ఆలస్యం అవుతాయి. కానీ మేం వాటిని కూడా ముగిస్తాం' అని డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. అయితే ఈ ఏడాది నోబెల్ శాంతి బహుమతి కోసం ట్రంప్ ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. కానీ అది వెనెజువెలా ప్రతిపక్ష నాయకురాలు మరియా కొరినా మచాదోకు శాంతి నోబెల్ బహుమతి ప్రకటించింది. దీంతో ఆయన నిరాశకు లోనైయ్యారు. అమితు తా.ఆగా ఫిఫ శాంతి బహుమతి ప్రకటించి అందిఅంచడంపై తన ఆనందాన్ని వ్యక్తం చేసారు ట్రంప్, తన జీవితంలో దక్కిన అతిపెద్ద గౌరవాల్లో ఇది ఒకటి అని పేర్కొన్నారు. 'ఈ అవార్డు దక్కడం నా జీవితంలో అతిపెద్ద గౌరవం. అవార్డులతో సంబంధం లేకుండా నా దౌత్యంతో లక్షలాది మంది ప్రాణాలను కాపాడా. కాంగో శాంతి ఒప్పందమే అందుకు ఉదాహరణ. అని చెప్పుకొచ్చారు కూడా.



### ఏంటీ ఫిఫా

ఫిఫా.. అంటే ఫెడరేషన్ ఆఫ్ ఇంటర్నేషనల్ ఫుట్ బాల్ అసోసియేషన్. ఇది ఫుట్బాల్ క్రీడకు సంబంధించిన ప్రధాన ప్రపంచ స్థాయి సంస్థ. వచ్చే ఏడాది జనవరి నుంచి ప్రపంచ ఫుట్ బాల్ టోర్నీని నిర్వహించనున్నారు. దీనికి సంబంధించి..ముందస్తుగా నిర్ణయించే -డ్రా-(ఏయే దేశాల్లో టోర్నీ నిర్వహించాలనే విషయంపై) కార్యక్రమాన్ని అమెరికాలో తాజాగా నిర్వహించారు. ఈ వేదికపైనే ఫిఫా తొలిసారి -ఫిఫా ప్రపంచ శాంతి పురస్కారం- టైటిల్తో ఒక పురస్కారాన్ని ఆవిష్కరించింది. దీనిని తొలిసారే.. అమెరికా అధ్యక్షుడు ట్రంప్కు ప్రకటించడం గమనార్హం. కానీ, అర్హతలు ఏంటి? ఎందుకు ఇచ్చారు? అనే విషయాలపై రచ్చ జరుగుతోంది. దీనికి ఫిఫా చెప్పిన సమాధానం.. ట్రంప్ చేసిన ప్రపంచసేవేనని!






### ఫిఫా ఈ ఏడాది నుంచే తొలిసారి శాంతి బహుమతి

ఫిఫా ఈ ఏడాది నుంచే తొలిసారి శాంతి బహుమతిని ఇవ్వనున్నట్లు నవంబర్ 5న ప్రకటించింది. ఇది ఫుట్బాల్ ప్రపంచాన్ని ఏకం చేస్తుందని తెలిపింది. ఫిఫాకు ఇదొక గుర్తింపుగా పేర్కొంది. ఇక ప్రపంచ వ్యాప్తంగా శాంతి స్థాపన కోసం తీవ్రంగా శ్రమించే వారికి, తన చర్యలతో ప్రపంచాన్ని ఏకం చేసే వారికి ఈ బహుమతిని అందజేయనున్నట్లు ఫిఫా ప్రకటించింది. మరోవైపు ట్రంప్నకు ఫిఫా శాంతి బహుమతి ప్రకటించడంపై విమర్శలు వస్తున్నాయి. దీనిపై హ్యూమన్ రైట్ వాట్ సంస్థ స్పందిస్తూ ఫిఫాపై బహిరంగాంగానే విమర్శలు చేసింది.

### ఫిఫా అధ్యక్షుడిపై విమర్శలు:

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కు ఫిఫా శాంతి బహుమతిని ఇవ్వాలనే నిర్ణయంపై ఫిఫా ప్రసిడెంట్ గియనో ఇన్ ఫ్యాంటినో తీవ్ర విమర్శలు ఎదుర్కొంటున్నాడు. ఫిఫా వంటి సంస్థలు రాజకీయాలకు అతీతంగా వ్యవహరించాలని.. ఏకక్షంగా సింపతీ, ఒత్తిడి ఆధారంగా బహుమతులు ఇవ్వడమేంటని ప్రశ్నిస్తున్నారు. మానవహక్కుల కార్యకర్తలు,అద్వకోట్లు ఇతర ప్రముఖులు ఈ నిర్ణయంపై విమర్శలు గుప్పిస్తున్నారు. ఒకవైపు కరీబియన్ పై ఎయిర్ స్ట్రైక్ చేసిన గంటల విరామంలోనే ఈ నిర్ణయం తీసుకోవడంపై విమర్శిస్తున్నారు. ఒకవైపు శాంతి అంటూనే వివిధ దేశాలపై ఎయిర్ స్ట్రైక్స్ కు దిగటం ఏంటనీ.. అలాంటి వ్యక్తికి పీస్ ప్రైజేంటని ఆందోళన వ్యక్తం చేశారు.

ఫిఫా తొలిసారి ప్రవేశపెట్టి కొత్త అవార్డు వెంటనే విమర్శలకు గురైంది. గాజాలో ఇజ్రాయెల్ యుద్ధంపై ఫిఫా ఆంక్షలు విధించడానికి ఇటీవలే నిరాకరించింది. ఐక్యరాజ్యసమితి మాజీ అధికారి, ప్రముఖ విమర్శకుడు క్రెయిగ్ మోఖిబర్ ఈ బహుమతిని ఖండించారు. నిజంగా సిగ్గుచేటు పరిణామం అని మండిపడ్డారు. ఇన్ఫాంటినో ట్రంప్తో ఆకాశానికి ఎత్తుతున్నారని. పాలస్తీనాలో మారణహోమానికి పాల్పడటాన్ని ఫిఫా మద్ధతిస్తుందా..? అని ప్రశ్నించారు. ఫుట్బాల్ జర్నలిస్ట్ జాచ్ లోవీ కూడా ట్రంప్ కు ఫిఫా శాంతి బహుమతి ఇవ్వడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఈ బహుమతిపై ప్రతిపక్ష డెమోక్రటిక్ పార్టీ స్పందించింది. ట్రంప్ నోబెల్ శాంతి బహుమతిని గెలుచుకోలేకపోయాడు కాబట్టి %ఖీ×ఖీూ% అతనికి బహుమతిని ఇచ్చింది విమర్శించింది.

అమెరికా ప్రెసిడెంట్ అయ్యాక అనేక వివాదస్పద నిర్ణయాలు తీసుకుంటూ సొంత దేశంలోనే అతి తక్కువ సమయంలోనే కొంత అసంతృప్తిని మూటకట్టుకున్న ట్రంప్ కి అంతర్జాతీయంగా రెండు అణ్వాయుధాలు కలిగిన దేశాల మధ్య యుద్ధం తారస్థాయికి చేరకుండా ఆపిన ఘనత దక్కడంతో ఆయన గ్రాఫ్ అమాంతం పెరిగినట్లు అయింది. ఇక నోబెల్ బహుమతి విషయంలో ట్రంప్ పేరుని పరిశీలిస్తారా అంటే వేచి చూడాల్సి ఉంది.

## నోబెల్ శాంతి బహుమతి రాకపోవడానికి



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కు నోబెల్ శాంతి బహుమతి రాకపోవడానికి చాలా కారణాలే ఉన్నాయి. " గాజా సంక్షోభం విషయంలో ట్రంప్ శాంతిని నెలకొల్పినా.. ట్రంప్ తీసుకున్న అనేక పాలసీలు.. ఆల్ ఫ్రెడ్ నోబెల్ సిద్ధాంతాలకు విరుద్ధంగా ఉన్నాయి. సరిహద్దు దేశాలతో సత్సంబంధాలు, సోదరభావం కలిగిఉండాలల్సిన చోట ఆ పరిస్థి తి లేకుండా పోయింది. పైగా అంతర్జాతీయ సంస్థలు, అంతర్జాతీయ ఒప్పందాల నుంచి అమెరికాను దూరం చేశారని ఇప్పటికే నిపుణులు చెబుతున్నారు. అనేక దేశాలపై టారిఫ్ లు విధించారు. అమెరికాలోని అనేక రాష్ట్రాల్లో నేషనల్ గార్డ్స్ ను మోహరించడం, యూనివర్సిటీల హక్కులను హరించడం, అలాగే ఇరాన్ పై ట్రంప్ దాడి, ఇజ్రాయెల్ కు ఆయుధాలు సరఫరా చేయడం.. లాంటి అనేక ఘటనలు ట్రంప్ కు నోబెల్ పీస్ ప్రైజ్ రాకపోవడానికి గల కారణాలుగా చెప్పవచ్చని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

దీనికి తోడు ట్రంప్ వింత వాదనలూ కూడా చాలా ఉన్నాయి. వాటిలో నోబెల్ శాంతి బహుమతిని ఒబామాకు ఇచ్చారని.. తనకి ఎందుకు ఇచ్చారో ఆయనకే తెలియదని ఎద్దేవా చేస్తూ సామాజిక మాద్యమంలో ప్రచారం కొంత ఇబ్బంది పెట్టింది. నోబెల్ ప్రైజ్ గురించి ఒబామా 15 సెకండ్లు మాత్రమే ఆలోచించాడని.. కానీ తాను ఏళ్లుగా నోబెల్ ప్రైజ్ కోసం వేచి చూస్తున్నానని తప్పక దొరుకుందని ఆశలు వ్యం చేస్తునే ఉన్నా4రు. . 2020 లో ఇథియోపియా ప్రధాని అబీ అహ్మద్ అలీ స్థానంలో తనకు నోబెల్ శాంతి బహుమతి ఇవ్వాల్సి ఉందని గుర్తు చేసుకున్న ట్రంప్ను ఈ ఏడాది లో జపాన్, పాకిస్థాన్, ఇజ్రాయెల్ దేశాలు ట్రంప్ ను నామినేట్ చేసినా ఫలితం అందకుండా పోయిందన్నది ట్రంప్కు చేదు నిజం.



# ఆసీస్ రెండోవిజయం



యాషెస్ సిరీస్ 2025-26లో ఆస్ట్రేలియా జోరు కొనసాగుతోంది. బ్రిస్బేన్ వేదికగా జరిగిన రెండో టెస్టులో ఇంగ్లండ్ను 8 వికెట్ల తేడాతో ఆసీస్ చిత్తు చేసింది. 65 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని కంగారులు రెండు వికెట్లు కోల్పోయి చేధించారు. ట్రావిస్ హెడ్ రెండో ఇన్నింగ్స్లో నిరాశపరిచినప్పటికి.. జెక్ వెదర్డ్ 17, స్టీవ్ స్మిత్ 23 పరుగులతో నాటౌట్గా నిలిచి మ్యాచ్ను ముగించారు. అదరగొట్టిన రూట్..

ఈ పింక్బాల్ టెస్టు తొలి ఇన్నింగ్స్లో ఇంగ్లండ్ 334 పరుగుల భారీ స్కోర్ చేసింది. వెటరన్ బ్యాటర్ (206 బంతుల్లో 138) అద్భుతమైన సెంచరీతో చెలరేగగా.. జాక్ క్రాలీ 76 పరుగులు చేశాడు. ఆఖరిలో జోఫ్రా ఆర్చర్( 38 పరుగులు) మెరుపులు మెరిపించాడు. ఆసీస్ బౌలర్లలో మిచెల్ స్టార్క్ మరోసారి 6 వికెట్లతో సత్తాచాటాడు.

అనంతరం ఇంగ్లీష్ జట్టుకు ఆసీస్ ధీటైన సమాధానమిచ్చింది. స్మిత్ సేన తమ తొలి ఇన్నింగ్స్లో 511 పరుగుల భారీ స్కోర్ నమోదు చేసింది. స్టార్ మిచెల్ స్టార్క్ 77 పరుగులతో టాప్ స్కోరర్గా నిలవగా.. జెక్ వెదర్డ్ (72), మార్నస్ లబుషేన్ (65) పరుగులు, స్టీవ్ స్మిత్ (61), (అలెక్స్ క్యారీ 63) హాఫ్ సెంచరీలతో మెరిశారు. దీంతో ఆస్ట్రేలియాకు తొలి ఇన్నింగ్స్లో 177 పరుగుల భారీ ఆధిక్యం లభించింది.

ఇంగ్లండ్ ఫెయిల్..

ఇక రెండో ఇన్నింగ్స్లో ఇంగ్లండ్ బ్యాటర్లు తేలిపోయారు. 177 పరుగుల లోటుతో రెండో ఇన్నింగ్స్ను ప్రారంభించిన ఇంగ్లండ్ జట్టు కేవలం 241 పరుగులకే ఆలౌటైంది. జాక్ క్రాలీ(44), స్టోక్స్(50) రాణించినప్పటికి.. మిడిల్ ఆర్డర్ కుప్పకూలడంతో పర్యాటక జట్టు నామమాత్రపు స్కోరుకే పరిమితమైంది.

ఈ క్రమంలో ఆసీస్ ముందు కేవలం 65 పరుగుల లక్ష్యాన్ని ఉంచింది. సెకెండ్ ఇన్నింగ్స్లో ఆసీస్ పేసర్ మైఖల్ నీసర్ ఐదు వికెట్లు పడగొట్టగా.. స్టార్క్, బోలాండ్ తలా రెండు వికెట్లు సాధించారు. ఇక ఈ విజయంతో ఐదు మ్యాచ్ల సిరీస్లో 2-0 ఆధిక్యంలోకి ఆసీస్ దూసుకెళ్లింది. ఇక ఇరు జట్ల మధ్య మూడో టెస్టు డిసెంబర్ 17 నుంచి ఆడిలైడ్ వేదికగా ప్రారంభం కానుంది.

# రేవంత్ రెడ్డి లాంచ్



ఇండియన్ సూపర్క్రాస్ రేసింగ్ ఐ.ఎస్.ఆర్.ఎల్. సీజన్-2 రెండో రౌండ్ పోటీలు హైదరాబాద్లోని జీఎంసీ బాలయోగి అథ్లెటిక్ స్టేడియంలో శనివారం రాత్రి ఘనంగా ప్రారంభమయ్యాయి. బాలీవుడ్ మెగాస్టార్, ఐ.ఎస్.ఆర్.ఎల్. బ్రాండ్ అంబాసడర్ సల్మాన్ ఖాన్ ఈ వేడుకకు హాజరై వేదికను కదిలించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జెండా ఊపి ఈ వేడుకను అధికారికంగా ప్రారంభించారు.ఈ ఈవెంట్లో బైకర్ల విన్యాసాలు చూసేందుకు 18,000 మందికి పైగా ప్రేక్షకులు హాజరయ్యారు. దీంతో బాలయోగి స్టేడియం కిక్కిరిసిపోయింది. బైకర్ల వేగం, నైపుణ్యానికి రేసింగ్ అభిమానులు ముగ్ధులయ్యారు. ఈ పోటీల్లో 450 ఇంటర్నేషనల్ క్లాస్ విభాగంలో ఫ్రాన్స్కు చెందిన ఆంథోనీ బోర్డన్ (బిబి రేసింగ్) విజేతగా నిలిచారు. హోండా సిఆర్ఎఫ్ 450 బైక్పై విజయం సాధించారు. 250 ఇంటర్నేషనల్ క్లాస్ విభాగంలో ఫ్రాన్స్కు చెందిన కాల్విన్ ఫోన్వియెల్ (ఇండీవీలర్స్ మోటార్ స్పోర్ట్స్) యమహా వైజెడ్ 250పై గెలిచారు. 250 ఇండియా-ఆసియా మిక్స్ కేటగిరీ విభాగంలో ఇండోనేషియాకు చెందిన నకామి మకరిమ్ బిగిరొక్ మోటార్స్పోర్ట్స్ స్కు వాసకి కెవెక్స్ 250పై విజయం సాధించారు.టీమ్ గుజరాత్ ట్రైల్బ్లేజర్స్ రౌండ్-2లో ఓవరాల్ విక్టరీ సాధించింది. ఈ పోటీల్లో ఆస్ట్రేలియా, ఫ్రాన్స్, యూఎస్ఏ, జర్మనీ, థాయ్లాండ్, దక్షిణాఫ్రికా వంటి దేశాల నుంచి 36 మంది అంతర్జాతీయ రైడర్లు, 21 దేశాల ప్రతినిధులు పోటీపడ్డారు. భారత రైడర్లలో రుగ్వేద్ బార్గుజే, ఇక్షన్ షణ్భాగ్ ఆకట్టుకున్నారు. ఈ పోటీల సందర్భంగా తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. యువతకు ప్రపంచ స్థాయి క్రీడా అవకాశాలు కల్పించడమే తెలంగాణ లక్ష్యమని అన్నారు. ఐ.ఎస్.ఆర్.ఎల్. వంటి అంతర్జాతీయ ప్రమాణాల మోటార్స్పోర్ట్స్ లీగ్లు రాష్ట్రానికి ఉద్యోగాలు, టూరిజం, గ్లోబల్ గుర్తింపు తీసుకొస్తాయని తెలిపారు.ఇదే సందర్భంగా సల్మాన్ ఖాన్ మాట్లాడుతూ.. హైదరాబాద్లోని ఎనర్జీ అద్భుతం. భారత, విదేశీ రైడర్లు కలిసి పోటీపడటం చాలా థ్రిల్లింగ్ అనిపిస్తుంది. ఐ.ఎస్.ఆర్.ఎల్. యువతకు అద్భుత వేదిక అని అన్నారు. ఎండీ మరియు ఐ.ఎస్.ఆర్.ఎల్. కో ఫౌండర్ వీర్ పటేల్ మాట్లాడుతూ.. కిక్కిరిసిన స్టేడియం, నిరంతర హర్షధ్వానాలు భారత యువతలో మోటార్స్పోర్ట్స్ పై ఉన్న ఆసక్తిని సూచిస్తున్నాయని అన్నారు. ఐ.ఎస్.ఆర్.ఎల్. గ్రాండ్ ఫినాలే డిసెంబర్ 21, 2025న కేరళలోని కోజికోడ్ ఇఎంఎస్ కార్పొరేషన్ స్టేడియంలో జరుగనుంది.

# ఎంఎల్ఎస్ కప్లో మెస్సీ మ్యాజిక్






శనివారం జరిగిన మ్యాచ్లో ఫుట్బాల్ స్టార్ లియోనెల్ మెస్సీ ఇంటర్ మయామి జట్టును తొలిసారిగా ఎంఎల్ఎస్ కప్లో మెస్సీ మ్యాజిక్కప్ టైటిల్కు నడిపించాడు మరియు ఫ్లోరిడాలో వాంకోవర్ వైట్క్యాప్స్ను జట్టు 3-1 తేడాతో విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించాడు. 38 ఏళ్ల ఈ ఆటగాడు రెండు అసిస్టు అందించాడు మరియు మూడవ గోల్ కోసం ఎత్తుగడను రూపొందించడంలో కూడా పాత్ర పోషించాడు. మెస్సీ చేసిన ఈ సాహసయాత్ర ఫోర్ట్ లాడర్డేల్లోని చేజ్ స్టేడియంలో స్వదేశీ ప్రేక్షకులలో విస్తృత సంబరాలను రేకెత్తించింది.జట్టు విజయం తర్వాత మెస్సీ తన ఆనందాన్ని వ్యక్తం చేశాడు."నేను ఎదురుచూస్తున్న క్షణం ఇది, మరియు ఒక జట్టుగా మేము ఎదురుచూస్తున్న క్షణం ఇది" అని ఎంఎల్ఎస్ కప్లో మెస్సీ మ్యాజిక్ కప్ అత్యంత విలువైన ఆటగాడిగా ఎంపికైన మెస్సీ మ్యాచ్ తర్వాత అన్నారు.ఎడియర్ ఒకాంపో చేసిన తొలి గోల్తో మయామి ఆధిక్యంలోకి దూసుకెళ్లింది, కానీ రెండవ అర్ధభాగంలో అలీ అహ్మద్ వాంకోవర్ తరపున గోల్ చేయడంతో స్కోర్లు సమంగా మారాయి. ఆ తర్వాత మెస్సీ అర్జెంటీనా అంతర్జాతీయ సహచరుడు రోడ్రిగో డి పాల్కు అసిస్ట్ అందించి జట్టుకు 2-1 ఆధిక్యాన్ని అందించాడు. ఆ తర్వాత అతను టాడియో అల్లెండేకు గాయం గోల్ చేయడం ద్వారా గోల్ అందించాడు, ఇది జట్టు విజయాన్ని ఖాయం చేసింది. టోర్నమెంట్ చరిత్రలో జట్టు తొలి టైటిల్ను గెలుచుకున్నప్పుడు, జట్టు సహ యజమాని, మాజీ ఇంగ్లాండ్ మరియు మాంచెస్టర్ యునైటెడ్ స్టార్ డేవిడ్ బెక్హామ్కు ఇది ఒక చారిత్రాత్మక సందర్భం."నిద్రలేని రాత్రులు చాలా ఉన్నాయి, కానీ నేను ఎల్లప్పుడూ నమ్మాను. జట్టును ఇక్కడికి తీసుకురావడంలో నేను ఎల్లప్పుడూ నమ్మాను మరియు సరైన భాగస్వాములను కనుగొన్నప్పుడు, ఏదైనా సాధ్యమేనని నాకు తెలుసు. మేము ఎల్లప్పుడూ విజయాన్ని మరియు ఉత్తమ ఆటగాళ్లను తీసుకువస్తామని మా అభిమానులకు హామీ ఇచ్చాము మరియు ఈ రోజు మేము దానిని సాధించాము, "అని బెక్హామ్ వెల్లడించాడు.జర్మన్ లెజెండ్ థామస్ ముల్లర్ నేతృత్వంలోని వాంకోవర్, 60వ నిమిషంలో స్కోరును సమం చేసిన తర్వాత బలమైన జట్టుగా కనిపించింది. 62వ నిమిషంలో ఇమ్మాన్యుయేల్ సబ్బీ రెండు పోస్టను కొట్టడంతో వారు దాదాపు ఆధిక్యంలోకి వెళ్లారు. అయితే. మిడ్ఫీల్డర్ ఆండ్రెస్ క్యూబాస్ చేసిన తప్పు తర్వాత కెనడియన్లు తిరిగి ఆధిక్యాన్ని పొందిన మయామి.వైట్క్యాప్స్ కోచ్ జెస్పర్ సోరెన్సెన్ జట్టు కొన్ని తప్పులు చేసిందని మరియు ప్రత్యర్థులు దానిని సద్వినియోగం చేసుకున్నారని అంగీకరించారు."మేము కొన్ని తప్పులు చేసాము మరియు వారు వాటిని సద్వినియోగం చేసుకున్నారు. బంతి మెస్సీకి పడిపోయింది, మరియు అతను రోడ్రిగోకు పాస్ ఇచ్చాడు. ఆట కొన్ని క్షణాల్లో నిర్ణయించబడుతుంది మరియు మీరు మయామికి ఆడుతున్నప్పుడు, ఆ క్షణాలను సద్వినియోగం చేసుకోవడానికి వారికి ఆటగాళ్ళు ఉన్నారు" అని అతను చెప్పాడు. "మేము ఒక తప్పు చేసాము - బంతి మెస్సీకి పడిపోయింది మరియు అతను రోడ్రిగోకు పాస్ ఇచ్చాడు. ఆట కొన్ని క్షణాల్లో నిర్ణయించబడుతుంది మరియు మీరు మయామికి ఆడుతున్నప్పుడు, ఈ క్షణాలను సద్వినియోగం చేసుకోవడానికి వారికి ఆటగాళ్ళు ఉన్నారు."2020లో విస్తరణ క్లబ్గా లీగ్లోకి ప్రవేశించిన క్లబ్ - 2023లో ప్రపంచ కప్ విజేత మెస్సీని మయామికి విజయవంతంగా ఆకర్షించినప్పటి నుండి ఈ విజయం ఇంటర్ మయామి సాధించిన అత్యున్నత విజయాన్ని సూచిస్తుంది.శనివారం జరిగిన విజయం మయామి మేజర్ లీగ్ సాకర్లో అగ్రస్థానానికి ఎదగడంలో ఇద్దరు కీలక వ్యక్తుల శకానికి ముగింపు పలికింది, మెస్సీ మాజీ బార్సిలోనా జట్టు సభ్యులు మరియు స్పానిష్ అంతర్జాతీయ ఆటగాళ్ళు జోర్డి ఆల్బా మరియు సెర్గియో బుస్కెట్స్ పదవీ విరమణ చేస్తున్నారు."అది ప్రధాన లక్ష్యాలలో ఒకటి - పదవీ విరమణలో కొత్త జీవితంలోకి అడుగుపెడుతున్న ఇద్దరు మంచి స్నేహితులకు వీడ్కోలు చెప్పడం," అని ఎనిమిది సార్లు బ్యాలన్ డి'ఓర్ విజేత మెస్సీ ఆల్బా మరియు బుస్కెట్స్ విజయవంతమైన వీడ్కోలు గురించి చెప్పాడు."ఇది వారికి మరియు మొత్తం జట్టుకు చాలా ప్రత్యేకమైనది. ఫుట్బాల్ చరిత్రలో ఇద్దరు అత్యుత్తమ ఆటగాళ్లకు మేము ఉత్తమ మార్గంలో వీడ్కోలు పలుకుతున్నాము."

# మంధాన పెళ్లి రద్దు



భారత స్టార్ మహిళా క్రికెటర్ స్మృతి మంధాన తన వ్యక్తిగత జీవితానికి సంబంధించి సంచలన ప్రకటన చేసింది. మ్యూజిక్ డైరెక్టర్ పలాష్ ముచ్చల్తో జరగాల్సిన తన పెళ్లి రద్దు అయినట్లు మంధాన సోషల్ మీడియాలో ప్రకటించింది. "గత కొద్ది రోజులగా నా వ్యక్తిగతం జీవితంపై చాలా ఊహాగానాలు వస్తున్నాయి. వాటిపై స్పందించాల్సిన అవసరముంది. నా పెళ్లి రద్దైందని క్లారిటీ ఇస్తున్నా. ఈ విషయాన్ని ఇంతటితో వదిలేయండి. దయచేసి ఇరు కుటుంబాల ప్రైవసీని గౌరవించాలని కోరుకుంటున్నాను. ప్రస్తుతం దృష్టి అంతా క్రికెట్పైనే ఉంటుంది. భారత్ తరపున ఎన్నో ట్రోఫీలు గెలవడమే నా లక్ష్యమని" ఇన్స్టా స్టోరీలో రాసుకొచ్చింది.

**ముచ్చల్ ఏమన్నాండంటే?**

ఇక స్మృతి మంధానాతో తన బంధం ముగిసిందని పలాష్ ముచ్చల్ సైతం ధ్రువీకరించాడు. తాము విడిపోవడానికి సంబంధించిన నిరాధారమైన వార్తలను ప్రచారం చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబోతున్నట్లు ముచ్చల్ తెలిపాడు.

"నా వ్యక్తిగత సంబంధం నుండి బయటకు వచ్చాను. నా జీవితంలో ముందుకు సాగాలని నిర్ణయించుకున్నాను. నిరాధారమైన వార్తలను ప్రజలు అంత సులభంగా నమ్మడం చూసి చాలా బాధగా ఉంది. ఇది నా జీవితంలో అత్యంత కష్ట కాలం. కానీ ఈ కఠిన పరిస్థితుల నుంచి బయటకు వస్తానన్న నమ్మకం ఉంది.ఆధారాల్లేని వదంతులను ప్రచారం చేసేముందు.. ఏది నిజం, ఏది అబద్ధమని ఒక్కసారి ఆలోచించుకోవాలి. నా పరువు ప్రతిష్టలకు భంగం కలిగించేలా నిరాధారమైన వార్తలను ప్రచారం చేసిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటాము. ఈ క్లిష్ట సమయంలో నాకు అండగా నిలిచిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు అని ముచ్చల్ ఇన్స్టాలో రాసుకొచ్చాడు.కాగా ముచ్చల్- స్మృతి మంధానల పెళ్లి నవంబర్ 23న జరగాల్సి ఉంది. అయితే ముహూర్తానికి కొన్ని గంటల ముందు మంధాన తండ్రి గుండెపోటుకు గురయ్యాడు. అతడిని హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు. దీంతో తన పెళ్లిని మంధాన వాయిదా వేసుకుంటున్నట్లు ఆమె మేనేజర్ మీడియాతో తెలిపాడు. ఆ తర్వాత ముచ్చల్ కూడా అనారోగ్యంతో అస్పత్రిలో చేరాడు.అయితే మంధాన తన పెళ్లి వేడుకలకు సంబంధించిన ఫోటోలను సోషల్ మీడియాలో డిలీట్ చేసింది. దీంతో మంధాన పెళ్లి క్యాన్సిల్ చేసుకుందని సోషల్ మీడియాలో ప్రచారం జరిగింది. అంతేకాకుండా ఇటీవల ఓ ఇంటర్వ్యూలో స్మృతి చేతికి నిశ్చితార్థం రింగ్ లేకపోవడం ఈ వార్తలకు మరింత బలాన్ని చేకూర్చుంది. ఈ నేపథ్యంలోనే మంధాన, ముచ్చల్ ఇద్దరూ తాము విడిపోయినట్లు అధికారికంగా ప్రకటించారు.

# 2026 వరల్డ్ కప్ షెడ్యూల్ విడుదల




2026 ప్రపంచ కప్లో కీర్తికి మార్గం ఇప్పుడు నిర్దేశించబడింది, శనివారం ఫిఫా మొదటి 48 జట్ల టోర్నమెంట్ కోసం పూర్తి మ్యాచ్ షెడ్యూల్ను ధృవీకరిస్తుంది, డోనాల్డ్ ట్రంప్ ఆధిపత్యంలో వాషింగ్టన్లో స్టార్-స్టడ్డ్ డ్రా వేడుక తర్వాత.ఫిఫా అధ్యక్షుడు జియాని ఇన్ఫాంటినో ఆతిథ్యం ఇచ్చిన శనివారం జరిగిన కార్యక్రమంలో, ప్రస్తుత ఛాంపియన్స్ అయిన లియోనెల్ మెస్సీ అర్జెంటీనా జూన్ 16న కాన్సాస్ సిటీలో గ్రూప్ లో అల్జీరియాతో ట్రోఫీని కాపాడుకోవడం ప్రారంభిస్తుందని వెల్లడించింది. ఆ తర్వాత వారు డల్లాస్లో ఆస్ట్రియా మరియు జోర్డాన్తో తలపడతారు.యూరోపియన్ ఛాంపియన్స్ స్పెయిన్ తమ మొదటి రెండు గ్రూప్ మ్యాచ్లను, అరంగేట్ర జట్టు కేప్ వెర్డే మరియు సౌదీ అరేబియాతో కవర్డ్ మరియు ఎయిర్ కండిషన్డ్ అట్లాంటా స్టేడియంలో ఆడుతుంది. ఆ తర్వాత వారు గ్వాడలజారాలో ఉరుగ్వేతో తలపడటానికి మెక్సికోకు వెళతారు. ఇంగ్లాండ్ జూన్ 17న డల్లాస్ స్టేడియంలో క్రొయేషియాతో తలపడుతుంది, ఆ తర్వాత మిగిలిన గ్రూప్ మ్యాచ్ల కోసం ఈశాన్య యునైటెడ్ స్టేట్స్కు వెళుతుంది. 1966 విజేతలు జూన్ 23న బోస్టన్లోని ఘనాతో తలపడతారు మరియు జూన్ 27న న్యూయార్క్ నగరానికి వెలుపల ఉన్న మెట్లైఫ్ స్టేడియంలో పనామాతో తలపడతారు. వారు తమ గ్రూప్లో అగ్రస్థానంలో ఉంటే జూలై 1న చివరి-32 టై కోసం అట్లాంటాకు వెళ్లాలి.2018లో విజేతలు మరియు 2022లో రన్నరప్గా నిలిచిన ఫ్రాన్స్, ఈశాన్య లో మూడు గ్రూప్ మ్యాచ్లను ఆడుతుంది, మెట్ లైఫ్ స్టేడియంలో సెనెగల్ను మరియు బోస్టన్లోని నార్వేను ఎదుర్కొంటుంది, ఇంటర్ కాంటినెంటల్ ప్లే-ఆఫ్ విజేతతో ఫిలడెల్ఫియాలో జరిగే మ్యాచ్కు ఇరువైపులా ఉంటుంది.ఇంతలో, 1994లో అమెరికాలో జరిగిన చివరి ప్రపంచ కప్ను గెలుచుకున్న బ్రెజిల్, జూన్ 13న మెట్ లైఫ్ స్టేడియంలో తమ మొదటి గ్రూప్ సి మ్యాచ్లో మొరాకోతో తలపడుతుంది. ఆ తర్వాత కార్లో అన్సెలోట్టి జట్టు జూన్ 19న ఫిలడెల్ఫియాలో హైతీతో తలపడుతుంది, ఆ తర్వాత జూన్ 24న మయామిలో స్కాట్లాండ్తో తలపడుతుంది - ఈ దేశాలు ప్రపంచ కప్లో తలపడటం ఇది ఐదవసారి.మొదటిసారిగా, నాలుగు అత్యున్నత ర్యాంక్ పొందిన దేశాలు - స్పెయిన్, అర్జెంటీనా, ఫ్రాన్స్ మరియు ఇంగ్లాండ్ - సెమీ-ఫైనల్స్కు ముందు తలపడలేవు, అన్నీ తమ గ్రూపుల్లో అగ్రస్థానంలో ఉంటే - డ్రా జరిగింది.'దూరంగా వెళ్ళలేము'అయితే, ఆ దశకు వెళ్లే మార్గం - గ్రూప్ దశ తర్వాత ఇప్పుడు అదనపు నాకౌట్ రౌండ్తో - ప్రమాదకరంగా కనిపిస్తోంది. టాప్ సీడ్లన్నీ తమ గ్రూపులను గెలిస్తే, ఇంగ్లాండ్ చివరి 16లో మెక్సికో నగరంలో సహ-ఆతిథ్య మెక్సికోతో, ఆపై అర్జెంటీనాతో సెమీకి ముందు బ్రెజిల్తో ఆడవచ్చు.ఫ్రాన్స్ మరియు జర్మనీ చివరి-16 స్థానాల్లో ఘర్షణకు దిగడం మరియు క్వార్టర్-ఫైనల్లో మెస్సీ అర్జెంటీనా మరియు క్రిస్టియానో రొనాల్డో పోర్చుగల్ మధ్య సంభావ్య సమావేశం వంటివి ఇతర సంభావ్య మ్యాచ్లలో ఉన్నాయి. "మీరు గ్రూప్ను గెలిస్తే, మీరు రెండవ స్థానంలో ఉంటే లేదా ఏదైనా ఉంటే, మీరు ఎవరిని ఎదుర్కోబోతున్నారో మీ మార్గాన్ని నిర్మించుకోవడంలో మీరు మోసపోలేరు" అని టుచెల్ శుక్రవారం అన్నారు. "మీరు గ్రూప్పై దృష్టి పెట్టండి, మీరు చేసేది ఇదే."ఈ టోర్నమెంట్ జూన్ 11 నుండి జూలై 19 వరకు మెక్సికో మరియు కెనడా అంతటా జరుగుతుంది, 2022లో పాల్గొన్న 32 దేశాల నుండి 16 జట్లు గ్లోబల్ షోపీస్లో చేర్చబడ్డాయి. మెట్లైఫ్ స్టేడియంలో జరిగే ఫైనల్తో సహా అత్యధిక మ్యాచ్లను నిర్వహిస్తుండగా, 16 వేదికలలో మూడు మెక్సికోలో మరియు రెండు కెనడాలో ఉంటాయి.ప్రారంభ మ్యాచ్లో మెక్సికో దక్షిణాఫ్రికాతో మెక్సికో నగరంలోని ఎస్టాడియో అజ్టెకాలో 2010 ప్రారంభ మ్యాచ్ను పునరావృతం చేస్తుంది. ట్రంప్ అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఆతిథ్య దేశాలు అల్లకల్లోల సంబంధాలను ఎదుర్కొన్నాయి, కానీ అతను శుక్రవారం దానిని పక్కన పెట్టాడు."మేము ఆ రెండు దేశాలతో దగ్గరగా పనిచేశాము మరియు సమన్వయం, స్నేహం మరియు సంబంధం అత్యద్భుతంగా ఉంది" అని ఇన్ఫాంటినో నుండి మొదటి ఫిఫా శాంతి బహుమతిని అందుకున్న తర్వాత వేదికపై ట్రంప్ అన్నారు.'104 సూపర్ బౌల్స్ లాగా'గ్రూప్ లో జర్మనీ ప్రత్యర్థులు ఐవరీ కోస్ట్, ఈక్వెడార్ మరియు కరేబియన్ మిన్నోస్ కురాకో - వారు హూస్టన్లో తమ మొదటి ఆటలో రెండవ ఆట ఆడతారు - పోర్చుగల్ ఉజ్బెకిస్తాన్, కొలంబియా మరియు ప్లే-ఆఫ్ విజేతను ఎదుర్కొంటుంది. యునైటెడ్ స్టేట్స్ పరాగ్వే, ఆస్ట్రేలియా మరియు గ్రూప్ లో యూరోపియన్ ప్లే-ఆఫ్ విజేతతో నిర్వహించదగిన డ్రాను పొందింది." మా మొదటి ఆట ప్రపంచ కప్ ఫైనల్. మరియు రెండవది ప్రపంచ కప్ ఫైనల్ కావాలి. అదే మేము నిర్మించాలనుకుంటున్న మనస్తత్వం, మనస్తత్వం" అని కోచ్ మౌరిసియో పోచెట్టినో అన్నారు. ప్రతి గ్రూప్లోని మొదటి రెండు జట్లు చివరి 32కి చేరుకుంటాయి, వీటిలో ఎనిమిది ఉత్తమ మూడవ స్థానంలో ఉన్న జట్లు చేరుతాయి."ట్రంప్ అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఆతిథ్య దేశాలు అల్లకల్లోల సంబంధాలను ఎదుర్కొన్నాయి, కానీ అతను శుక్రవారం దానిని పక్కన పెట్టాడు."మేము ఆ రెండు దేశాలతో దగ్గరగా పనిచేశాము మరియు సమన్వయం, స్నేహం మరియు సంబంధం అత్యద్భుతంగా ఉంది" అని ఇన్ఫాంటినో నుండి మొదటి ఫిఫాఇది ఇప్పటివరకు గొప్ప ప్రపంచ కప్ అవుతుంది" అని ఇన్ఫాంటినో పేర్కొన్నారు. "ఇది ఒక నెలలో దాని పరిమాణం."

# కోహ్లీ అప్పన్న దర్శనం



దక్షిణాఫ్రికాతో జరిగిన ద్వైపాక్షిక సిరీస్లోని మూడవ వన్డే మ్యాచ్లో అర్ధ సెంచరీ సాధించిన తర్వాత స్టార్ ఇండియన్ క్రికెటర్ విరాట్ కోహ్లీ సింహాచలంలో సింహాద్రి అప్పన్నను దర్శించుకున్నారు. తరువాత, అతను కప్పస్తంభాన్ని ఆలింగనం చేసుకుని, గర్భగుడిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. వేద పండితులు అతనికి వేద ఆశీర్వచనం మరియు తీర్థ ప్రసాదాలు అందించారు. విరాట్ కోహ్లీని చూడటానికి పెద్ద సంఖ్యలో భక్తులు పోటీ పడ్డారు. అతను భక్తులను చిరునవ్వులతో పలకరించాడు. కోహ్లీతో పాటు, మరో భారత క్రికెటర్ వాషింగ్టన్ సుందర్ కూడా దర్శనం కోసం ఆలయాన్ని సందర్శించారు.ఈ సంవత్సరం కోహ్లీ ఆశ్రమాలు మరియు ఆధ్యాత్మిక నాయకులను సందర్శించడంతో అతని ఆధ్యాత్మిక వైపు ప్రస్ఫుటంగా ఉంది. స్టార్ ఇండియన్ బ్యాటర్ 2023 మార్చిలో ఉజ్జయినిలోని మహాకాళేశ్వర్ ఆలయాన్ని సందర్శించారు మరియు అప్పటి నుండి, అతను పవిత్ర స్థలాలకు వెళుతున్నాడు. మాజీ భారత కెప్టెన్ తన భార్య అనుష్క శర్మతో కలిసి బృందావనంలోని తన ఆశ్రమంలో ప్రేమానంద్ మహారాజ్ను అనేకసార్లు సందర్శించారు. తాజాగా, ఈ జంట 2025 జనవరిలో తమ ఇద్దరు పిల్లలతో కలిసి అక్కడికి వెళ్లారు. అలాగే, అతను తరచుగా ఉత్తరాఖండ్లోని కుమావున్ హిల్స్లోని కైంచి ధామ్ ఆలయాన్ని సందర్శిస్తాడు, దీనిని నీమ్ కరోలి బాబా ఆశ్రమం అని కూడా పిలుస్తారు.కోహ్లీ ఇటీవలి కాలంలో అద్భుతమైన ఫామ్లో ఉన్నాడు మరియు దక్షిణాఫ్రికాతో జరిగిన సిరీస్లో అత్యధిక పరుగులు సాధించిన ఆటగాడిగా నిలిచాడు, 117.05 స్ట్రైక్ రేట్ మరియు 151 అసాధారణ సగటుతో 302 పరుగులు సాధించాడు. కోహ్లీ 135 పరుగులతో సిరీస్ను ప్రారంభించాడు, తన వీరోచిత ప్రదర్శనకు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును పొందాడు.

# ఆ పాత్రే తప్ప సావిత్రి కనపడే వారు కాదు



మహానటి సావిత్రి 90వ జయంతి సందర్భంగా వారి కుమార్తె విజయ చాముండేశ్వరి ఆధ్వర్యంలో సంగమం ఫౌండేషన్ ఛైర్మన్ సంజయ్‌కిషోర్ హైదరాబాద్‌లో సావిత్రి మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. సావిత్రి గారి ఫొటోలతో అందంగా తీర్చిదిద్దిన వేదికపై జరిగిన జయంతి ఉత్సవాన్ని భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ఈ సందర్భంగా వెంకయ్య నాయుడు మాట్లాడుతూ– మహానటికి మరణం లేదని, నవరస అద్భుత నటనా కౌశలంతో ప్రేక్షకులను మైమరపించేవారని అన్నారు. తన నట జీవితంలో ప్రతి చిత్రంలో కూడా కేవలం పాత్ర మాత్రమే కనిపించేదని, సావిత్రి కనిపించేది కాదన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన శాసనసభ్యులు మండలి బుద్ధప్ర సాద్ మాట్లాడుతూ– సినీ రంగానికి సావిత్రి అభినయ నట శాస్త్ర గ్రంథమని, సినీ రం గంలో ఎంతమంది కథానాయికలున్నా మహానటి మాత్రం సావిత్రిగారే అని కొనియాడారు. నటులు, నిర్మాత మురళీమోహన్, తనికెళ్ల భరణి, నన్నపనేని రాజకుమారి, రోజారమణి, శివపార్వతి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ꞉మహానటి꞉ చిత్ర నిర్మాతలు ప్రియాంక దత్, స్వప్న దత్, రచయిత సంజయ్‌కిషోర్, ప్రచురణ కర్త బొల్లినేని బాలసుబ్రహ్మణ్యంలను ఘనంగా సత్కరించారు. సావిత్రి గారి 90వ జయంతి సందర్భంగా 90 మంది బాల గాయనీమణులు సావిత్రి గారి పాటల పల్లవులను ఆలపించారు. అనంతరం సావిత్రి గారిపై రూపొందించిన అవార్డ్‌రహీతల డాక్యుమెంటరీలను ప్రదర్శించారు. ఇటీవల నిర్వహించిన సావిత్రి పాటల పోటీ విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. సంజయ్ కిషోర్ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

## పూజా కార్యక్రమాలతో సూర్య 47 షూటింగ్ ప్రారంభం

కోలీవుడ్ స్టార్ సూర్య ప్రస్తుతం మల్టీప్రాజెక్ట్‌లో బిజీగా వున్నారు. తన 47వ చిత్రం కోసం ఆవేశం ఫేమ్ మలయాళ ఫిల్మ్ మేకర్ జితు మాధవన్ తో కలిసి పనిచేయబోతున్నాడు. ఈ ప్రాజెక్ట్ ఈ సంవత్సరం అత్యంత ఎదురుచూస్తున్న అనౌన్స్‌మెంట్స్‌లో ఒకటిగా నిలిచింది, అభిమానులు, ప్రేక్షకుల్లో ఉత్సాహాన్నేకెత్తించింది. ఈ చిత్రంలో నజ్రియా నజీమ్ కథానాయికగా నటించగా, విజయవంతమైన చిత్రాలతో అలరిస్తున్న యంగ్ ట్యాలెంటెడ్ నస్లెన్ ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నారు. జఘరమ్ స్టూడియోస్ ఈ ప్రాజెక్టుకు మద్దతు ఇస్తోంది. సూర్య47 చెన్నైలో సాంప్రదాయ పూజా



కార్యక్రమంతో అధికారికంగా లాంచ్ అయింది. ఈ కార్యక్రమంలో చిత్ర తారాగణం, సిబ్బంది, పరిశ్రమ నుండి అనేక మంది శ్రేయోభిలాషులు పాల్గొన్నారు. ఈ వేడుకకు చిత్ర నిర్మాత శ్రీమతి తిక, నటుడు కార్తీ, రాజశేఖర్ పాండియన్ (2డి ఎంటర్‌టైన్‌మెంట్), నిర్మా ఎస్.ఆర్. ప్రకాష్, ఎస్.ఆర్. ప్రభు (డ్రీమ్ వారియర్ పిక్చర్స్) వంటి విశిష్ట అతిథులు హాజరయ్యారు, వీరందరూ సినిమా విజయానికి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. పూజ తర్వాత, చిత్రీకరణను ప్రారంభించారు, అధికారికంగా మొదటి షూటింగ్ షెడ్యూల్‌ను ప్రారంభమైయింది. దర్శ కుడు జితు మాధవన్ మాట్లాడుతూ.. కొత్త పరిశ్రమ, కొత్త ప్రారంభం, అది కూడా సూర్య లాంటి స్టార్‌తో.. ఇది మరింత ఉత్సాహాన్ని ఇస్తోంది. మేము కొత్తగా ఏదైనా చేయడానికి ప్రయత్నిస్తున్నాము. మేము అందించాలను కుంటున్న ఫ్రెష్‌నెస్‌ని ప్రేక్షకులు అంగీకరించి ఆనందిస్తి ఆశిస్తున్నాను.

## కామాఖ్య ఇంటెన్స్ థ్రిల్ల్ ఫస్ట్ లుక్



సమైరా, సముద్రఖని, అభిరామి ప్రధాన పాత్రల్లో అభినయకృష్ణ దర్శకత్వంలో రూపొందనున్న థ్రిల్లర్ కామాఖ్య. మై ఫిల్మ్ ప్రొషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్‌పై వడ్డేలి శ్రీ వాణీనాథ్, యశ్వంత్ రాజ్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. తెలంగాణ మంత్రి కామాఖ్య ఫస్ట్ లుక్ లాంచ్ చేసి టీంకు అభినందనలు తెలియజేశారు. ఇంటెన్స్, థ్రిల్లర్‌గా ప్రజెంట్ చేసిన ఫస్ట్ లుక్ అదిరిపోయింది. ఫస్ట్‌లుక్‌కి సోషల్ మీడియాలో మంచి రెస్పాన్స్ వస్తోంది. డైరెక్టర్ అభినయ కృష్ణఈ సినిమా కోసం మిస్టీరియస్ థ్రిల్లర్ ఎలిమెంట్స్ యూనిక్ కథని సిద్ధం చేశారు. ఈ చిత్రంలో ఆనంద్, శరణ్య ప్రదీప్, వైష్ణవ్, ధనరాజ్, రాఘవ, ఐశ్వర్య కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి గాయని సంగీతం అందిస్తున్నారు. రమేష్ కుశేందర్ రెడ్డీవోపీగా వర్క్ చేస్తున్నారు. భూపతి యాదగిరి ఆర్ట్ డైరెక్టర్.

## అన్నగారు వస్తారు రిలీజ్

స్టార్ హీరో కార్తి నటిస్తున్న మోస్ట్ అవేటెడ్ మూవీ అన్నగారు వస్తారు ఈ నెల 12న వరల్డ్ వైడ్ గా గ్ర థియేట్ర్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ చిత్రాన్ని ప్రెస్టీజియస్ ప్రషన్ హౌస్ స్టూడియో గ్రీన్ బ్యానర్‌లో కె.ఇ. జ్ఞానవేల్ రాజా నిర్మిస్తున్నారు. యాక్షన్ కామెడీ కథతో దర్శకుడు నలన్ కుమారస్వామి రూపొందిస్తున్నారు. కృతిశెట్టి హీరోయిన్‌గా నటిస్తోంది. పవర్ ఫుల్ డైరెక్టర్ హరీశ్ శంకర్ సోషల్ మీడియా ద్వారా అన్నగారు వస్తారు సినిమా ట్రేను రిలీజ్ చేశారు. ట్ర కంప్లీట్ ఎంగేజింగ్‌గా ఉందని, థియేటర్స్‌లో సినిమా చూడాలనే క్యూరియాసిటీ క్రియేట్ చేసిందని హరీశ్ శంకర్ అప్రిషియేట్ చేస్తూ..అన్నగారు వస్తారు సినిమా టీమ్ కు తన బెస్ట్ విశెస్ అందించారు.



అన్నగారు వస్తారు ట్రైలర్ఎలా ఉందో చూస్తే – మంచి సెన్సాఫ్ హ్యా ఉన్న సరదా అయిన పోలీస్ ఆఫీసర్ కార్తి. ఆయనకు బాల్యం నుంచే సినిమాతో అనుబంధం ఏర్పడుతుంది. పోలీస్ డిపార్ట్ మెంట్ పట్ల ప్రజల్లో మర్యాద పెరగాలని సఫారీతో యూనిఫామ్ కుట్టుకుంటాడు. హీరోయిన్‌ను కలిసినప్పుడు జాలీ టు మీట్ యూ అని రొమాంటిక్‌గా పలకరిస్తాడు. మరోవైపు చేతివాటం చూపిస్తుంటాడు.

## అన్నగారు వస్తారు నుంచి అలాపిక్కే ఉమ్మక్ లిరికల్

స్టార్ హీరో కార్తి నటిస్తున్న మోస్ట్ అవేటెడ్ మూవీ అన్నగారు వస్తారు ఈ నెల 12న వరల్డ్ వైడ్‌గా థియేటర్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈ చిత్రాన్ని ప్రస్టీజియస్ ప్రషన్ హౌస్ స్టూడియో గ్రీన్ బ&లో కె.ఇ. జ్ఞానవేల్‌రాజా నిర్మిస్తున్నారు. యాక్షన్ కామెడీ కథతో దర్శకుడు నలన్ కుమారస్వామి రూపొందిస్తున్నారు. కృతిశెట్టి హీరోయిన్‌గా నటిస్తోంది.అన్నగారు వస్తారు చిత్రం నుంచి అలాపిక్కే ఉమ్మక్ లిరికల్ సాంగ్ రిలీజ్ చేశారు. ఈ సాంగ్‌ను సంతోష్ నారాయణన్ ట్రెండీ ట్యూన్‌తో కంపోజ్ చేయగా, రాకేందు మౌళి క్యాచీ లిరిక్స్ అందించి పాడారు. ఈ పాట ఎలా ఉందో చూస్తే వలయ అహ్ కలయ, గోలయ, జై బాలయ్య, కలతే వలరా, గురువా నా మాటే వినరా.. అంటూ కార్తి ఎనర్జిటిక్ స్టెప్స్ తో ఆకట్టుకుంటోంది పాట. రీసెంట్ గా పవర్ ఫుల్ డైరెక్టర్ హరీశ్ శంకర్ రిలీజ్ చేసిన అన్నగారు వస్తారు సినిమాట్రేకు హ్యూజ్ రెస్పాన్స్ వస్తోంది. ఇదే రెస్పాన్స్ థియేటర్స్‌లోనూ వస్తుందనే భారీ అంచనాలు ఈ సినిమా మీద ఏర్పడుతున్నాయి.



## పాల్వంచలో అట్టహాసంగా గుమ్మడి నర్సయ్య బయోపిక్

పేదల పక్షపాతి, సైకిల్ పై అసెంబ్లీకి వెళ్లిన ఇల్లందు సీపీఐ మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య జీవిత కథను తెరపైకి తీసుకొస్తున్నారు దర్శకుడు పరమేశ్వర్ హివ్రాలే. గుమ్మడి నర్సయ అనే టైటిల్‌తో రాబోతున్న ఈ సినిమాలో కన్నడ హీరో శివ రాజ్ కుమార్ ప్రధాన పాత్ర పోషిస్తున్నారు. ప్రవల్లిక ఆర్ట్స్ క్రియేషన్స్ బ& మీద నిర్మాత ఎన్. సురేష్ రెడ్డి నిర్మిస్తున్నారు. ఈ నేపథ్యంలో నేడు (డిసెంబర్6) పాల్వంచలో గుమ్మడి నర్సయ్య బయోపిక్ షూటింగ్ ప్రారంభోత్సవ వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో చిత్రయూనిట్‌తో పాటు సినిమాటోగ్రఫి మినిస్టర్ కోమటిరెడ్డెంకట్ రెడ్డి, కవిత సహా పలువురు రాజకీయ ప్రముఖులు పాల్గొన్నారు. మొదటి సన్నివేశానికి



గీతా శివరాజ్ కుమార్ క్లాప్ కొట్టగా.. మంత్రికోమటిరెడ్డెంకట్ రెడ్డెమెరా స్విచ్ ఆన్ చేశారు. తెలంగాణ ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క భార నందిని మల్ల్‌క్రిప్ట్ అం దించారు. ఈ సందర్భంగా వేదికపై దర్శ కుడు పరమేశ్వర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం తరఫున వచ్చిన సినిమాటోగ్రఫి మినిస్టర్ కోమటిరెడ్డెంకట్ రెడ్డి గారికి, కవితక్క గారికి హృదయపూర్వక పాదాభివందనాలు. మనం బతకడం కోసం రాజకీయాలకు రావొద్దు. మనం నమ్ముకున్న ప్రజలను బతికించడం కోసం రాజకీయాలకు రావాలి. రాజకీయం అంటే ఉద్యోగమో, వ్యాపారమో కాదు.. ఇదొక సామాజిక బాధ్యత అని మళ్ళీ మళు ర్తైయడం కోసం మాత్రమే ఈ సినిమా చేశాను. 20 సంవత్సరాలు ఎమ్మెల్యేగా ఉండి ప్రజాసేవ తప్ప పైసా కూడా సంపాదించుకోని గుమ్మడి నర్సయ గారి గొప్పతనాన్నీరు తెరపైనే చూడాలి. ఒక గొప్ప కథలో ఒక గొప్ప హీరో దొరకడం నా అబఅనవటఅవసష్టం. డాక్టర్ శివరాజ్ కుమార్ గారు ఈ సినిమా చేయ డానికి ఒప్పుకొని ముందుకు రావడం, నిర్మాత ఎన్. సురేష్ రెడ్డిగారు ఈ సినిమా నిర్మించడం చాల గొప్ప విషయం. నాకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు అన్నారు.

## నెవ్వర్ బిఫోర్ రకుల్ లుక్

టాలీవుడ్ నుంచి బాలీవుడ్ వరకు తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్న రకుల్ ప్రీత్ సింగ్, గ్లామర్ విషయంలో ఎప్పుడూ తగ్గేదే లేదని నిరూపిస్తోంది. ఫిట్?నెస్?కు కేరాఫ్ అడ్రస్?గా నిలిచే ఈ బ్యూటీ, తన లేటెస్ట్ ఫొటోషూట్?తో సోషల్ మీడియాలో ఒక్కసారిగా ఉష్ణోగ్రతలు పెంచేసింది. ప్రముఖ మ్యాగజైన్ కవర్ పేజీ కోసం ఆమె ఇచ్చిన పోజులు కుర్రాళ్ళ మనసులను దోచేస్తున్నాయి. ఈ ఖఫొటోషూట్?లో రకుల్ నీలి రంగు స్విమ్ సూట్ తరహా డ్రెస్ లో దర్శనమిచ్చి అందరినీ ఆశ్చర్యపరిచింది. ఆ డ్రెస్?లో ఆమె గ్లామర్ ను హైలెట్ చేస్తూనే తన చూపులతో కూడా ఎట్రాక్ట్ చేసింది. ఆమె గ్లామర్ హొయలు చూసేవారికి కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయి. స్విమ్మింగ్ పూల్ పక్కన నిలబడి, తీక్షణమైన చూపులతో ఆమె విసిరే గ్లామర్ బాణాలకు నెటిజన్లు ఫిదా అవుతున్నారు. ఈ లుక్?ను మరింత ఎలివేట్ చేయడానికి రకుల్ బంగారు ఆభరణాలను ఎంచుకుంది. మెడలో లేయర్స్?గా ఉన్న గోల్డ్ చైన్స్, చేతికి బ్రాస్లెట్స్, వేళ్లకు రింగులు ధరించి రాయల్ లుక్?ను సొంతం చేసుకుంది. మోడ్రన్ అవుట్?ఫిట్?కి ట్రెడిషనల్ టచ్ ఇస్తూ ఆమె చేసిన ఈ ప్రయోగం ఫ్యాషన్ ప్రియులను విశేషంగా ఆకట్టుకుంటోంది. కెరీర్ పరంగా చూస్తే రకుల్ ప్రస్తుతం ఫుల్ స్వింగ్?లో ఉంది.



# సినిమా

## మన శంకరవర ప్రసాద్ గారు శశిరేఖ సాంగ్ రిలీజ్

మెగాస్టార్ చిరంజీవి మాస్ అండ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ ꞉మన శంకర వర ప్రసాద్ గారు 2026 సంక్రాంతి రిలీజ్ కి రెడీ అవుతోంది. హిట్ మేకర్ అనిల్ రావిపూడి దర్శకత్వంలో షైన్ స్క్రీన్స్, గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ&స్ లో నిర్మా సాహు గారపాటి, సుష్మిత కొణిదెల



ఈ చిత్రాన్ని నిర్మిస్తు న్నారు, శ్రీమతి అర్చన సమర్పిస్తున్నారు. ప్రమోషన్స్ ఇప్పటికే హై గేర్‌లో వున్నాయి. టీం అదిరిపోయే అప్డేట్స్ విడుదల చేస్తోంది. ఫస్ట్ సింగిల్ మీసాల పిల్ల చార్ట్‌బస్టర్ సంచలనంగా మారిం ది. భీమ్స్ సిసిరోలియో సంగీతం సమకూర్చిన సెకండ్ సింగిల్ ప్రో మోతో ఆసక్తిని రేకె త్తించిన తర్వాత నిర్మా శశిరేఖ సాంగ్‌ని విడు దల చేశారు. భీమ్స్ సిసిరోలియో అద్భుతమైన, మెలోడీ ట్రాక్‌ని కంపోజ్ చేశారు. మెగాస్టార్ అద్భుతమైన డ్యాన్స్ మూమెంట్స్ ప్రేక్షకులని కట్టేశాయి. అనంత శ్రీరామ్ సాహిత్యం మెగాస్టార్, నయనతార ప్రేమ ప్రయాణం అందంగా ప్రజెంట్ చేసింది. భీమ్స్, మధు ప్రియ బ్యూటీఫుల్ వోకల్స్‌తో ట్రాక్ నెక్స్‌ట్ లెవల్ కి వెళ్ళింది. భాను మాస్టర్ కొరియోగ్రఫీ మరో మెయిన్ హైలైట్‌గా నిలుస్తుంది. చిరంజీవి, నయనతార జోడి, వారి అందమైన డ్యాన్స్ మూమెంట్స్, ఆకట్టుకునే కెమిస్ట్రీ అదిరిపోయింది. ముఖ్యంగా చిరంజీవి ట్రెడిషినల్, మోడ్రన్ అవుట్ ఫిట్స్‌లో అద్భుతమైన డ్యాన్స్ మూమెంట్స్ చూడటానికి కన్నుల పండగలా వుంది. ఎగ్జాటిక్ లొకేషన్స్‌లో చిత్రీకరించిన విజువల్స్ పాటను మరింత అందంగా తీర్చిదిద్దాయి. చిరంజీవి,నయనతార ఇద్దరూ సొగసైన సాంప్రదాయ దుస్తుక్రీన్‌ని మెస్మరైజ్ చేశారు. భీమ్స్ సిసి రోలియో ఈ ట్రాక్‌ను మల్టీలేయర్ మ్యూజిక్ కంపోజిషన్ తో భీమ్స్ వైరల్ సాంగ్‌లా కంపోజ్ చేశారు. ఫుట్‌టాపింగ్ బీట్‌లతో ఈ సాంగ్ ఇన్స్‌టంట్ బ్లాక్‌బస్టర్‌గా మారింది. సోషల్ మీడియా వెంటనే వైరల్‌గా మారింది.

## నందమూరి తారక రామారావు నూతన విగ్రహా ఆవిష్కరణ

ఆంధ్రప్రదేశ్ కర్నూలు జిల్లాలోని పత్తికొండ నియోజకవర్గం రాతన గ్రామంలో స్వర్గీయ నందమూరి తారకరామారావుగారి నూతన విగ్రహావిష్కరణ జరిగింది. ఎన్టగారి కుమారుడు నందమూరి మోహన్‌కృష్ణ మనవరాలు నందమూరి మోహన రూపా, పత్తికొండ ఎమ్మెల్యే రాంబాబు చేతుల మీదగా ఈ విగ్రహావిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగు



ఫిలిం ఛాంబర్ సెక్రటరీలు తుమ్మల ప్రసన్నకుమార్, వైవిఎస్ చౌదరి, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్ట కుమారుడు నందమూరి మోహన్ కృష్ణ మాట్లాడుతూ... ఎంతో ముఖ్యమైన రోజు ఎందుకంటే పత్తికొండ నియోజక వర్గంలో మా నాన్నగారు, స్వర్గీయ నందమూరి తారక రామారావుగారి విగ్రహం ప్రతిష్టించడం జరిగింది. ఈ కార్యక్రమానికి నన్ను ఆహ్వానం దించి తన చేతుల మీదగా నాన్నగారి విగ్రహం ఆవిష్కరించిన పత్తికొండ శాసనసభ్యులు శ్యామ్ బాబుగారికి ధన్యవాదాలు. ఈ కార్యక్రమం ఇంత ఘనంగా జరిగినందుకు నాకు చాలా సంతోషంగా ఉంది. ఈ రాయలసీ మకు మా నాన్నగారు ఎంతో చేశారు. సాగునీరు ద్వారా ఇక్కడ భూమిని సాగు చేసేందుకు ఆయన ఎంతో చేశారు. రాయలసీమలో ఆయనకు అభిమానులు ఎక్కువ. బఅనవటఅవసతజ్ఞతా భావంతో ఆయన రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఈ ప్రాంతానికి నాన్నగారు ఎంతో మేలు చేశారు. రాయలసీమను రతనాల సీమగా మార్చారు. నాకు ఈ అవకాశం ఇచ్చినందుకుగాను శ్యాంగారికి, తెలుగుదేశం కార్యకర్తలకు, నందమూరి అభిమానులకు ధన్యవాదాలు అనుకుంటున్నాను అన్నారు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044·